ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారము, మార్చి 13, 2002

11శా. స. VII స. వాల్యూం -- III నంబరు -- 3

శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 22

## WEDNESDAY, THE 13th MARCH, 2002

**11 L.A. VII S. VOL-- III No. - 3**

22 - PHALGUN , 1923 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( ఏడవ సమావేశము ః పదిహేనవరోజు )

**బుధవారము, మార్చి 13, 2002**

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

## విషయ సూచిక


1. సభాకార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు
   (అనుబంధము-1)
3. సభాకార్యక్రమము
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. ప్రభుత్వ బిల్లు
   2002, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (సవరణ) బిల్లు
7. 2002 - 2003వ సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . V (5) – రెవెన్యూ మరియు జిల్లా పరిపాలన
అభ్యర్థన నెం . VI (6) – స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్
అభ్యర్థన నెం . XXXIV (36) – ప్రకృతివైపరీత్యాల కారణంగా సహాయం
అభ్యర్థన నెం . LIII (53) – ప్రణాళిక, సర్వేలు, గణాంకములు
అభ్యర్థన నెం . VII (7) – మద్యనిషేధం, అబ్కారీ పరిపాలన
అభ్యర్థన నెం . XXXVII (37) – మతసంబంధ దేవాలయముల నిర్వహణ
అభ్యర్థన నెం . VIII (8) – వాణిజ్య పన్నుల నిర్వహణ

( ప్రతిపాదించబడినవి )

8. ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయము

(1) పేదకుటుంబాల వారికి బహుళ ప్రయోజనకర కుటుంబ ఆరోగ్య కార్డులను సరఫరా చేయుట గురించి
(2) చిత్తూరుజిల్లా, కుప్పంలో డెమోప్రాజెక్ట్, 2కె.ఆర్. ప్రాజెక్ట్, ఎస్.జి.ఎస్.పై. ప్రత్యేక ప్రాజెక్టులలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మరియు పై మూడు ప్రాజెక్టులకై బి.హెచ్.సి. ఆగ్రో (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు చేసిన చెల్లింపుల గురించి

9. 2002–2003వ సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన
(ఐదవ రోజు)

అభ్యర్థన నెం . LI (51) – శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానములు, పర్యావరణం
అభ్యర్థన నెం . XLVIII (48) – చిన్నతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం . XLVI (46 ) – పెద్దతరహా నీటిపారుదల, మురుగునీటి పారుదల వరద నియంత్రణ
అభ్యర్థన నెం . XLVII (47) – మధ్యతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం . XLIV (49) – విద్యుచ్ఛక్తి అభివృద్ధి

---------------------------

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

బుధవారం, 13వ తేది, మార్చి, 2002

(సభ ఉదయం 8 గం .30 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు)

## సభా కార్యక్రమము

మేడమ్ స్పీకర్ :- క్వశ్చన్ నంబర్.......

SRI ASADUDDIN OWAISI (Charminar): Madam Speaker, we have given notice for adjournment motion.

DR. Y.S. RAJASEKHAR REDDY(Pulivendula): Madam, we have given notice for adjournment motion.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్):- అమ్మా రేపటి నుండి ఇంటర్మీడియేట్ ఎగ్జామినేషన్స్ స్టార్ట్ కాబోతున్నాయి. 20,30 కి.మీల దూరంలో ఎగ్జామినేషన్స్ సెంటర్స్ పెట్టారు. అందులో చాల మంది ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులు ఉన్నారు. విద్యార్థుల జీవితాలతో ముడిపడి ఉన్న సమస్య ఇది.

MADAM SPEAKER: I have received three notices for adjournment motion. The notice for adjournment motion given by Dr. Y.S. Rajasekhar Reddy and others regarding killing of Sri Musta Subbarayadu and Sri Yanamala Ramappa injuring several other innocent people in bomb attack and also with deadly weapons in China Venkata Ramaiahgaripalle, a hamlet of Pulikallu, Peddatippa Samudram Mandal, Chittoor district in the presence of police on 9th March, 2002 has been disallowed.

The notice for adjournment motion given by Sri N. Narasimhaiah and others regarding allotment of Intermediate examination centres beyond 30 kms. Against the regulations causing inconvenience to the students to reach the centres in time has been disallowed.

The notice for adjournment motion given by Sri Asaduddin Owaisi and others regarding steps being taken by Andhra Pradesh Government to maintain peace and order in view of threat of Vishwa Hindu Parishad to go ahead with launching of construction of Ram temple at disputed site at Ayodhya from 15th March has also been disallowed.

SRI ASADUDDIN OWAISI: It is a very important issue. There is lot of tension in the minds of people of Andhra Pradesh. Let the Government respond to it.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి(బాల్కొండ ):- అధ్యక్షా, మర్డర్ జరుగుతుంటే పోలీసులు పారిపోయారు. They have killed in front of the police people and the police ran away. Let the Government react to it.

మేడమ్ స్పీ కర్ :- మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి. ఐ విల్ అలౌ.

SRI ASADUDDIN OWAISI: You want us to come in another form. There is short of time and we do not want the things to go out of hands. Let the Government respond and tell what steps they have taken. There is lot of tension in the minds of the people, especially in the minds of Muslim minorities. What happened on 6th December, 1992? I think that is going to be repeated once again. There is a feeling of insecurity amongst the minority community and the repetition of 1992 may happen once again.

SRI K.R. SURESH REDDY: Let the Government react to it.

డా . వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి :- స్టేట్‌మెంట్ ఇవ్వమనండమ్మా !

SRI ASADUDDIN OWAISI: Already, we have lost our mosque. It is an important matter.

DR. Y.S. RAJASEKHARA REDDY: You ask the Government to make a statement.

మేడమ్ స్పీకర్ :- మినిస్టర్స్ ఇవ్వవలసిన స్టేట్‌మెంట్స్ చాల ఉన్నాయి. We have regular agenda. డిమాండ్స్ ఉన్నాయి.

SRI ASADUDDIN OWAISI: We all had confidence. But what happened on 6th December, 1992? What is going to happen on 15th March?

( శ్రీ సయ్యద్ సజ్జాద్, శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీలు ప్లే కార్డులు పట్టుకొని వెల్ దగ్గరకు వచ్చారు )

SRI K. VIDHYADHARA RAO: What do you want?

SRI D. NAGENDER (Asifnagar): We want security.

(ఈ దశలో శ్రీ సయ్యద్ సజ్జాద్, శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీలు పోడియం దగ్గరకు వచ్చి కూర్చొన్నారు )

SRI ASADUDDIN OWAISI: The V.H.P., has issued a statement that they will make the whole India like Ayodhya. There is a feeling of insecurity in the minds of Muslim minorities.

శ్రీ డి. నాగేందర్ :- మళ్లీ ఏదైన చిన్న తప్పు జరిగినా చాల పొరపాట్లు జరిగే అవకాశం ఉంది మేడమ్.

SRI ASADUDDIN OWAISI: The people are feeling more insecure.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :- ప్రతి శుక్రవారం ఓల్డ్ సిటీలో మీ వల్లే ప్రజలంతా ఇన్‌సెక్యూర్ ఫీల్ అవుతున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :-మేడమ్, వారిని (శ్రీ సయ్యద్ సజ్జాద్‌లనుద్దేశించి ) కూర్చోమనండి. నేను చెపుతాను.

MADAM SPEAKER: (addressing Sri Asaduddin Owaisi) You ask your Members to resume their seats. The Minister for Home wants to respond to your request. హౌజ్ ఆర్డర్‌లో లేకపోతే ఎట్లా?

SRI ASADUDDIN OWAISI: It is our right, madam.

MADAM SPEAKER: You ask your Members to resume their seats.

**(ఈ దశలో శ్రీ సయ్యద్ సజ్జాద్ వరియు శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీలు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లారు )**

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఇంటర్మీడియేట్ ఎగ్జామ్స్ రేపటి నుండి ప్రారంభమవుతున్నాయి. 30 కి.మీ దూరంలో ఎగ్జామ్ సెంటర్స్ పెట్టారు. ఉదాహరణకు మోత్కూర్‌లో ఒక సెంటర్ పెట్టారు. మా ఊరి దగ్గర నుండి అక్కడకు వెళ్లాలంటే చాల కష్టం . ఉదయం 8 గంటలకే ఎగ్జామ్స్ . బస్సులు కూడ ఉండవు. 15 కి.మీ. దూరింలోనే సెంటర్స్ ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ, 30 కి.మీ. దూరంలో పెడుతున్నారు. 210 స్టూడెంట్స్ ఉంటే, అందులో 150 మంది వరకు ఎస్.సి., ఎస్.టి., బడుగు, బలహీన వర్గాల విద్యార్థులున్నారు. ......

మేడమ్ స్పీకర్ :- ఇట్లా అయితే ఎట్లాండీ?

శ్రీ నోముల నర్సింహయ్య :- బస్సు ప్రొవైడ్ చేయమంటే చేయరు. మోత్కూరు అంటే చాల ఇంటీరియర్ ప్లేస్. డబ్బులు ఉన్న వారికి నిబంధనలకు వ్యతిరేకంగా బస్సులు ఇస్తారు. పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ప్రొవైడ్ చేయరు. వారు పరీక్షలు వ్రాయాలా వద్దా? మినిస్టర్‌గారికి చెప్పినా ఆ కమీషనర్ వినిపించుకోవడం లేదు. దయచేసి స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మేడమ్ స్పీకర్ :- ఇవ్వవలసిన స్టేట్‌మెంట్లు చాలా ఉన్నాయండి. Rule 74, 304, డిమాండ్స్ ఉన్నాయి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- ఏదైన యాక్షన్ తీసుకోమనండి మేడమ్. రెండు రోజుల్లో ఎగ్జామ్స్ స్టార్ట్ కాబోతున్నాయి.

శ్రీ నోముల నర్సింహయ్య :– ఉదయం 8 గంటలకే ఎగ్జామ్స్ స్టార్ట్ అవుతాయి. అంత పొద్దునే 30 కి.మీ దూరంలో ఉన్న మోత్కూరుకు వెళ్లాలంటే విద్యార్థులకు కష్టం మేడమ్. మోత్కూరులో కనీసం అకామడేషన్ కూడ లేదు.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి :– మేడమ్ చిత్తూరు జిల్లాలో పోలీసుల ఎదుటే మర్డర్ జరుగుతుంటే, పోలీసులు పారిపోయారు. ఇక ప్రజలకు ఎక్కడ సెక్యూరిటీ ఉంటుంది? ముఖ్యమంత్రిగారి స్వంతజిల్లాలో ఈ పరిస్థితి ఉంది.

MADAM SPEAKER: Please come in another form, I will allow you to discuss.

SRI K.R. SURESH REDDY: Let the Government give a statement.

మేడమ్ స్పీకర్ :– ఇప్పటికే మినిస్టర్స్ చాల స్టేట్‌మెంట్స్ ఇవ్వవలసి ఉందండి.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు):– ( 'ఈనాడు ' చిత్తూరు జిల్లా ఎడిషన్ పేపర్ చూపిస్తూ) మర్డర్ జరుగుతుంటే పోలీసులు పారిపోయారు. ఎస్. ఐ., తెలుగుదేశం పార్టీనాయకులు కలిసి ఈ విధంగా చేశారు. ఇందులో ఎస్.ఐ. పాత్ర కూడ ఉంది. చిత్తూరు జిల్లాలో పోలీసుల అరాచకాలు పెరిగిపోతున్నాయి. జిల్లాలో ఇదే మొదటిసారి కాదు, గతంలో కూడ అనేకం జరిగాయి.

MADAM SPEAKER: You please come in another form then I will allow you to discuss tomorrow itself.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి :– ప్రజలకు రక్షణ కల్పించవలసిన పోలీసులే పారిపోతే ఎట్లా మేడమ్ ?

MADAM SPEAKER: No, I will not allow it. You come in another form then I will post it.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి ;– ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి మేడమ్.

MADAM SPEAKER: If you come in another form I will post it for tomorrow itself.

డా.వై. ఎస్.రాజశేఖర్ రెడ్డి :– నెక్స్ట్ మాకు వచ్చే షార్ట్ నోటీసు క్వశ్చన్‌కు అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ :– షార్ట్ నోటీసు క్వశ్చన్ అంటే కనీసం వారం రోజుల వ్యవధి ఉండాలి కదండీ ! There are some rules. ఇవ్వాళ ఇచ్చి రేపు ఇవ్వమంటే ఇవ్వలేము కదా ! రూల్ 74 ఉంది, 304 ఉంది. అందులో రండి. ఐ విల్ అలౌ.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :– మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. లేదా నెక్స్ట్ వీక్‌లో షార్ట్ నోటీసు క్రింద అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ :– మీరు రండి నేను చూస్తాను.

SRI T. DEVENDER GOUD: Regarding the issue raised by Sri Asaduddin Owaisi and others, I want to submit that we have already made several arrangements. I have reviewed the situtation with

my senior officers and we are taking all precautionery measures. I think there is no need for a discussion in this House because we are already seized off the matter and we are making all the arrangements for this.

SRI ASADUDDIN OWAISI: They are constituents of N.D.A. Government. Because of their support it is happening.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఎన్.డి.ఏ.కి ఇక్కడకు సంబంధం ఏమిటండీ? Actually, he is provoking the people.

MADAM SPEAKER: It is a sensitive issue. I will not allow.

SRI ASADUDDIN OWAISI: We have lost our mosque. Because of their support the people are feeling insecurity.

SRI N.INDRASENA REDDY: Because of these people's support they are doing it on every Friday in the old city. లాస్ట్ ఫ్రైడ్ వాళ్లు ఓల్డ్ సిటీలో ఏమి చేశారో చెప్పమనండి. శుక్రవారం వచ్చిందంటే ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవలసి వస్తున్నది. వీళ్లే ప్రజల్ని ప్రొవకట్ చేస్తున్నారు. You have no right to provoke the people.

SRI ASADUDDIN OWAISI: We are not provoking. This is our right to protect our mosque. Let the Government respond. More than 75 innocent people have been arrested.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మొన్న శుక్రవారం నాడు ఏమైంది? మనుష్యుల ప్రాణాలు పోతున్నాయి. రెస్పాన్సిబుల్ పీపుల్స్ రిప్రజెంటేటివ్స్ ఈ విధంగా ప్రొవకేట్ చేయవచ్చా? ప్రతి శుక్రవారం ప్రొవకేట్ చేస్తున్నారు.

**( ఈ దశలో శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ, శ్రీ సయ్యద్ సజ్జాద్, శ్రీ ముంతాజ్ అహమ్మద్ ఖాన్‌లు తిరిగి వెల్ దగ్గరకు వచ్చారు )**

మేడమ్ స్పీకర్ :- వాళ్లను కూర్చోమనండి. హోమ్ మినిస్టర్‌గారు చెపుతారు.

**( ఎం .ఐ.ఎం . పార్టీకి చెందిన ఎం .ఎల్.ఏ.లు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లారు )**

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- మేడమ్, నేను ఇంతకు ముందే చెప్పాను మేము అన్ని అరెంజ్‌మెంట్స్ చేస్తున్నాం . మొన్ననే నేను డిజిపి, అడిషనల్ డిజిపి, ఇంటెలిజెన్స్ ఐ .జి. _వాళ్లతో మీటింగ్ పెట్టాను. We have reviewed the situation. చాల పకడ్బందీగా అరెంజ్‌మెంట్స్ చేయడం జరుగుతుంది. ఇక్కడ అనవసరంగా డిబేట్ పెట్టి, డిస్కషన్ చేస్తే అది బయట లా అండ్ ఆర్డర్ మేయిన్‌టేయిన్ చేయడానికి ఉపయోగపడాలి తప్పా మరింత వేడెక్కడానికి ఉపయోగపడకూడదు. కాబట్టి దయచేసి అందరూ కోఆపరేట్ చేయాలి. మేము అన్ని విధాలు ఏర్పాట్లు చేస్తున్నాం, దానికి కావలసిన ఇన్‌ఫర్మేషన్ కూడ మేము తెప్పించుకున్నాం . మేము క్లియర్‌గా చెప్పాం . ఇక్కడే కాదు, దేశం అంతటికీ చెప్పాం . We are making all arrangements and we are not going to allow any disturbance. ఈ విషయంలో మేము చాల ఫర్మ్‌గా ఉన్నాం .......

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఓల్డ్ సిటీ గురించి చెప్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- ఓల్డ్ సిటే కాదు, ఎవరూ కూడ ఆందోళన పడవలసిన పని లేదు. ఇక్కడ మాత్రం అనవసరంగా డిబేట్ చేసి బయట వాతావరణాన్ని వేడెక్కకుండా చూడండి. .....

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఓల్డ్ సిటీ గురించి చెప్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- మీరు కూడ ఇట్లా మాట్లాడితే ఎట్లా? ఓల్డ్ సిటీ గురించే కాదు మొత్తం ఆంధ్రప్రదేశ్ గురించి చెపుతున్నాను. మీరు ఎందుకు అంతగా రేయిజ్ అవుతారు?

جناب اسد الدین اویسی- ہماری مسجد کو شہید کیا گیا-ہمارے لوگوں کو نقصان پہنچایا گیا-

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- సెప్టెంబరు 11 నుండి వీళ్లే క్రియేట్ చేస్తున్నారు. బ్యానర్స్ పట్టుని, పోస్టర్స్ పట్టుకుని లొల్లి చేస్తున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- నేను ఉభయులను రిక్వెస్టు చేస్తున్నాను. ఇక్కడ డిబేట్ చేసినందువల్ల పెద్దగా ఒరిగేదేమి ఉండదు. మేము అన్ని రకాల చర్యలు తీసుకొంటున్నాం . ముందుగా మీరంతా సహకరించాలి.

جناب اسد الدین اویسی- بجرنگ دل اور وی ایچ پی پر پابندی کیوں نہیں لگاتے؟ ان پر فوری پابندی لگادی جائے-

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- స్పెసిఫిక్ ఇన్సిడెంట్ ఏదయినా ఉంటే నా దృష్టికి తీసుకొని రండి. If any thing went wrong I will verify it and definitely see that it is rectified.

SRI ASADUDDIN OWAISI: The Government should give a categorical assurance because there is a feeling of insecurity in the minds of Muslim community. The people are anticipating that the incidents of 6th December, 1992 may likely to repeat once again on 15th March.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :- షాబాన్ కేసులో సుప్రీంకోర్టు ఏమి చెప్పింది? మీరు ఏమి చేశారు?

SRI ASADUDDIN OWAISI: Is there any elected Government in U.P.? Governor's rule is there. The Governor stated that they don't want the help of military. The Defence Minister says that he will send military.
ఉ.8.50

SRI ASSADUDDIN OWAISI: Let the Government first clarify its stand because they are supporting the NDA Government.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- వాళ్ల ఇష్టం వచ్చినట్లు అరాచకాలు సృష్టించడానికి ప్రతి శుక్రవారం చూస్తున్నారుగా ఓల్డు సిటీలో. ఏం జరుగుతోంది? సెప్టెంబరు 11 నుంచి స్టేట్మెంట్సు ఇచ్చారు, ప్రొవోక్ చేస్తున్నారు. రాష్ట్రం అంతా చూస్తోంది. మాటి మాటికి మాట్లాడుతున్నారు. Every Friday they are creating tension in the old city and these people are provocating them.

SRI ASADUDDIN OWAISI: We request the Government to protect us. There is a feeling of insecurity among the Muslim community.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– షాబానూ కేసులో ఏం చేశారు?

మేడమ్ స్పీకర్ :– మినిస్టర్ ఫర్ హోం చెప్పారు కదా?

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, they are playing very important role because they are supporting every action of NDA. Can they give assurance that nothing will happen.

SRI N.INDRASENA REDDY: Because of these people, tension was prevailing in the old city. First action should be taken on these people who are provacating.

MADAM SPEAKER: What is this?

SRI ASADUDDIN OWAISI: It is very important issue. Law and order is at stake. Who are the victims in 1992? Are we not the victims?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :– మేడమ్ స్పీకరు గారూ, వారు ఎడ్జర్నుమెంట్ మోషనిచ్చారు. నేను కేటగారికల్‌గా క్లియర్‌గా చెప్పాను. ఎరేంజ్‌మెంట్సు చేస్తున్నాము. వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రాష్ట్రంలో అన్ని ఎరేంజ్‌మెంట్సూ చేయడం జరిగింది. అదే విధంగా ఈ చర్చల సందర్భంలో నేషనల్ లెవెల్‌లో గవర్నమెంటు సపోర్టు గురించి మాట్లాడటంలో there is no meaning.

(INTERRUPTIONS)

నేషనల్ లెవెల్లో జరుగుతున్న ఇష్యూ గురించి డిబేట్ చేస్తే అదెట్లా సాధ్యమవుతుంది? స్టేట్ లెవెల్లో జరుగుతున్న లా అండ్ ఆర్డర్ గురించి I can make a statement. మీకు ఏదైనా ఇన్‌ఫర్మేషను ఉంటే నాకు పంపించండి. అంతే తప్ప ఎన్‌డిఎ గవర్నమెంటు గురించి డిబేట్ పెడితే అదెట్లా సాధ్యమవుతుంది? Our stand is very clear. We are very clear on the subject. సుప్రీం కోర్టు చెప్పిన దానికి కట్టుబడి ఉండాలని మొదట నుంచీ చెబుతున్నాం. భవిష్యత్తులో కూడా సెక్యులరిజానికి కట్టుబడి ఉంటాం. We are making it very clear. దీని మీద డిబేట్ పెట్టాలంటే ఎట్లా? What kind of result he will expect out of the debate here. అనవసరంగా డిబేట్ పెట్టి, అనవసరమైన విషయాలు చర్చిస్తే, బయటకు రాంగ్ మెసేజ్ పోతుంది. అది కాకుండా చూడాలని రిక్వెస్టు చేస్తున్నాను. ఇష్యూస్ మా దృష్టిలో ఉన్నాయి. Let him not provoke anyone. దీని మూలంగా సమస్యలు తేవద్దని రిక్వెస్టు చేస్తున్నాను. We are very clear. We know what is going on. అన్ని ప్రికాషన్సూ తీసుకుంటున్నాం. సాధ్యమైనంతవరకూ ఇబ్బందులు లేకుండా ప్రయత్నం చేస్తున్నాం. Everybody must co-operate with the Government.

SRI ASADUDDIN OWAISI: What the Governor of Uttar Pradesh is doing ......

(INTERRUPTIONS)

MADAM SPEAKER: I will not allow.

శ్రీ డి. నాగేందర్ :– ఈ స్టేట్ మెంట్ చూడండి. ( ఒక వార్తా పత్రికను చూపారు.) సుప్రీం కోర్టును కూడా లెక్క చేయడం లేదు.

MADAM SPEAKER:I will not allow anybody.

SRI D. NAGENDER: In the larger interests of the public, I am telling. అన్ని కమ్యూనిటీలకు ప్రాబ్లెం ఉందండీ.

MADAM SPEAKER: I will not allow.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః- ఒక సజెషన్ మేడమ్.

MADAM SPEAKER: I will not allow.

(శ్రీ నోముల నర్సింహయ్య నుంచి అంతరాయం)

డా. పి. శంకరరావు(షాద్‌నగర్) ః- ఇన్‌సెక్యూరిటీ మేడం.

మేడమ్ స్పీకర్ ః- డిస్కషన్ స్టాప్ చేయకపోతే ఎట్లాగండీ? I will not allow. Please resume your seats. అర్థ గంట అయ్యింది. ఇంపార్టెంట్ క్వశ్చన్సు ఉన్నాయి. షార్టునోటీసు క్వశ్చన్సు ఉన్నాయి. Please co-operate with the Chair. ఆల్‌రెడీ మినిస్టరు గారు చెప్పారు కదా?

SRI ASADUDDIN OWAISI: Madam, every Muslim is feeling insecure. Please understand our predicament. The Home Minister is saying onething and the Prime Minister is something. Ultimately who will be the victims?

MADAM SPEAKER: I will not allow. Please co-operate with the Chair. ఇంపార్టెంట్ క్వశ్చన్సు ఉన్నాయి. ఇంపార్టెంట్ ఎజెండా ఉంది. డిమాండ్సున్నాయి. మినిస్టర్ ఫర్ హోం చెప్పారు కదా?

SRI ASADUDDIN OWAISI:This is a question which is disturbing everybody. It is a question involving security. How can the Government allow these communal elements?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః- ముందు ఈ కమ్యూనల్ ఎలిమెంట్సును కంట్రోల్ చేస్తే హైదరాబాదు సిటీ బాగుపడుతుంది. ఓల్డు సిటీ బాగుపడుతుంది.

MADAM SPEAKER: Please co-operate with the Chair.

ఉ. 9.00

SRI ASADUDDIN OWAISI: They are playing a very important role. Let them send a proposal to ban VHP. Let them ban those people.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః- వీళ్లే ప్రాబ్లెంగా ఉన్నారు. ఇంకెవరూ కాదు. ప్రతి ఇష్యూలో వీళ్లే అడ్డం వస్తున్నారు. అరాచకాలు సృష్టించడానికి ఎంకరేజ్ చేస్తున్నారు. ఈ దేశంలో వీళ్లే చేస్తున్నారు.

MADAM SPEAKER: I will not allow.

SRI ASADUDDIN OWAISI: Let them ban VHP. Our sentiments are being hurt.

(INTERRUPTIONS)

మేడమ్ స్పీకర్ :- మినిస్టర్ ఫర్ హోం చెప్పడం జరిగింది.

SRI K.R.SURESH REDDY: Leader of Oppossition has a submission. Kindly allow him.

మేడమ్ స్పీకర్ :- సురేష్ రెడ్డి గారూ, ఎలా చేస్తే వాళ్లు మాట్లాడేరని వీళ్లు, మిగిలినవాళ్లూ మాట్లాడతారు. మీరు చూస్తున్నారు కదా? మినిస్టర్ ఫర్ హోం చెప్పారు. రాష్ట్రానికి సంబంధించి చెప్పారు కదా.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- వీరు శాటిస్‌ఫై కాలేదు. We have a suggestion because they were not satisfied.

మేడమ్ స్పీకర్ :- ఎట్లా మాట్లాడతారండీ? మీరు అర్థం చేసుకోవాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- 1986లో వాళ్లు ఏం చేశారో జనానికి తెలుసు.

( అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, a secrete meeting of VHP has taken place in Begam Bazar. .......

(INTERRUPTIONS)

SRI N. INDRASENA REDDY: Save Hyderabad. ప్రతి శుక్రవారం ఏం స్పీచ్ ఇస్తున్నారు? 11 సెప్టెంబరు నుంచి ఏమేమి స్పీచిలు ఇచ్చారో ఈ హౌసులో పెట్టండి. ఎవరు ఎవరిని ప్రొవోక్ చేశారు? మిస్లీడ్ ఎవరు చేశారో తెలుస్తుంది.
ప్రతి శుక్రవారం ప్రొవొకేషన్. ఓల్డు సిటీలో టెన్షన్.

MADAM SPEAKER: I will not allow. మినిస్టరు గారు చెప్పేది చెప్పారు. Please co-operate with the Chair.

SRI ASADUDDIN OWAISI: VHP has conducted a secrete meeting at Begam Bazar. What was the report they had recieved?

(INTERRUPTIONS)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :-(శ్రీ నోముల నర్సింహయ్య నుద్దేశించి) ముందు మీకు చిత్తశుద్ధి ఉందా? అక్కడేం మాట్లాడుతున్నారు, ఇక్కడేం మాట్లాడుతున్నారు? మీ ముఖ్యమంత్రి ఏం చెప్పాడు?

( అంతరాయం)

SRI K.R.SURESH REDDY: We have a suggestion.

MADAM SPEAKER: I will not allow. Please co-operate with the Chair. Let us go to regular Agenda.

SRI ASADUDDIN OWAISI: What meeting is taken place at Begam Bazar? VHP conducted a secrete meeting. What was the report? I will challenge, if the report is gone through, the whole truth will come out. Let the VHP be banned. Let these elements be banned. Because of them we are feeling insecurity. Please understand our problem. What happened in 1992? It cannot be repeated again on 15th March. They say, nobody will stop puja.

Dr. D. SIVARAM: You go and fight there.

SRI ASADUDDIN OWAISI: Yes. We will fight. We will die. We will lay down our lives. We will go and die. We are prepared to die. He is telling - go and fight - go and fight there. There is a rule of law. This is the attitude of theirs. You go and and fight he is saying. What is this Madam?

డా.పి. శంకరరావు ః– '' గో అండ్ ఫైట్ '' అంటున్నారండీ.

MADAM SPEAKER: I will not allow.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః– (శ్రీ నోముల నర్సింహయ్య నుద్దేశించి) బెంగాల్‌లో వీళ్ల ముఖ్యమంత్రి ఏం చెప్పారు? రెండు రకాలుగా మాట్లాడుతున్నారు మీరు. మదర్సాలను బంద్ చేయమని జ్యోతిబసు చెప్పాడు. మీ నాయకులు ఏం చెబుతున్నారో వినండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః– సుప్రీం కోర్టు చెప్పింది.

MADAM SPEAKER: I will not allow. Please co-operate with the Chair.

(INTERRUPTIONS)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి ః– (కాంగ్రెసు పక్షాన్ని ఉద్దేశించి) మీ గవర్నమెంటు ఉన్నపుడు ఏం జరిగింది?

డా.కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)ః– ముఖ్యమంత్రి మారాలంటే కమ్యూనల్ రైట్స్ చేయడం హైదరాబాదులో.

( అంతరాయం)

(At that juncture S/Sri Akbaruddin Owaisi, Syed Sajjad and Mumtaz Ahmed Khan rushed to the well displaying placards which contain 'Save Secularism' and 'Re-build Babri Mosque')

శ్రీ నోముల నర్సింహయ్య ః– మీ నాయకుడు, ప్రధానమంత్రి ఏం చెబుతున్నాడు?

డా.కె. లక్ష్మణ్ ః– మీ ముఖ్యమంత్రి ఏం చెప్పాడు. జ్యోతి బసు గారు చెప్పారు మదర్సాలను బంద్ చేయమని.

శ్రీ డి. నాగేందర్ ః– ఇట్లాగయితే ఎట్లాగండీ?

MADAM SPEAKER: I will not allow anybody. I did not give mike to anybody. నేను ఎవరికీ మైకు ఇవ్వలేదు.

(INTERRUPTIONS)

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, how can he say that we will go and fight there.

MADAM SPEAKER: I will not allow anybody.

SRI P. LAKSHMAIAH (Janagam): We are very much concerned. This is not good.

SRI ASADUDDIN OWAISI: Sivaram should withdraw those words. How can he say. He should withdraw his words.

SRI P. LAKSHMAIAH: He should withdraw the statement.

(INTERRUPTIONS)

ఉ 9 . 10

మేడమ్ స్పీకర్ ః వారికి నేను మైక్ ఇవ్వలేదండీ, నో, నేను ఎవరికయినా మైక్ ఇచ్చానా ? నేను మైక్ ఇవ్వలేదు కదండీ .

SRI ASADUDDIN OWAISI: Dr. D. Sivaram is saying that you go and fight over there. What is this?

మేడమ్ స్పీకర్ ః నేను మైక్ ఇవ్వలేదు కదండీ .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః రికార్డులలో లేని విషయాలు చాలా మాట్లాడుతుంటారు .

SRI ASADUDDIN OWAISI: Dr. D. Sivaram is saying that you go and fight over there. What is this?

మేడమ్ స్పీకర్ ః I am not allowing anybody. Please cooperate with the Chair. ఇప్పటికి 9 . 10 అయింది . 9 . 30 కి క్వశ్చన్ అవర్ ఐపోతుంది . ఇంపార్టెంట్ క్వశ్చన్స్ ఉన్నాయి .

శ్రీ డి నాగేందర్ ః ఆ మాటను విత్‌డ్రా చేసుకోమనండి .

మేడమ్ స్పీకర్ ః నేను మైక్ ఇవ్వలేదు కదండీ, నేను వారికి మైక్ ఇచ్చానండీ ? మీరు మాట్లాడేది మీరు మాట్లాడుతున్నారు . వారు మాట్లాడేది వారు మట్లాడుతున్నారు . నేను ఎవరికీ మైక్ ఇవ్వలేదు .

శ్రీ టి జీవన్ రెడ్డి (జగిత్యాల) ః ఇంద్రసేనా రెడ్డిగారూ, మీరు చేసిన పాపాలకు ఈ పరిస్థితి వస్తున్నది .

(INTERRUPTIONS)

MADAM SPEAKER: Please cooperate with the Chair.

శ్రీ టి జీవన్ రెడ్డి : మేడమ్, మా ఫ్లోర్ లీడర్‌ను ఎలౌ చేయండి .

మేడమ్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ హోం చెప్పారు కదండీ I am sorry, I cannot allow anybody.

శ్రీ కె ఆర్ సురేష్ రెడ్డి : మీరు ఇబ్బందిలో వున్నారు . మంచి సలహా ఇస్తాము అధ్యక్షా .

MADAM SPEAKER: Please cooperate with the Chair.

డా పి శంకర రావు : శివరాంను సస్పెండ్ చేయాలి అధ్యక్షా .

MADAM SPEAKER: Please cooperate with the Chair. I will not allow anybody. ఇంపార్టెంట్ క్వశ్చన్స్ ఉన్నాయి . హోంమంత్రిగారు చెప్పారు కదా . ప్లీజ్ కోపరేట్ చేయండి . నేను ఎవరిని ఎలౌ చేయడంలేదు . నేను ఎవరికీ మైక్ ఇవ్వలేదు కదా .

(INTERRUPTIONS)

శ్రీ ఎం ధర్మారావు (హనుమకొండ) : మీరు 5 సంవత్సరాలు ఆగలేకపోతున్నారు . మీది దురాశ . దుర్బుద్ధి . 55 సంవత్సరాలు ఆగాము . మళ్లీ ఆగుతాము .

డా పి శంకర రావు : శివరాంను సస్పెండ్ చేయాలి అధ్యక్షా . అంతా కామ్ ఐపోతుంది .

MADAM SPEAKER: Please cooperate with the Chair.

శ్రీ టి జీవన్ రెడ్డి : మీకు అల్పసంఖ్యాకవర్గాలంటే ప్రేమ లేదు . శాంతిభద్రతలంటే పట్టింపు లేదు . ఇంకా ఎందుకు మీరు ? ఇంత పెద్ద సబ్జక్టు ఇక్కడ చర్చ జరుగుతుంటే ముఖ్యమంత్రిగారు వచ్చి పరిష్కరించాలి .

శ్రీ డి నాగేందర్ : ఈ హౌస్‌లోనే ఇంతటెన్షన్ ఉంటే, 15వ ఇంకా ఎంత టెన్షన్ ఉంటుందో అర్థం చేసుకోండి .
ఉ. 9.20

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ : ప్లీజ్ కోపరేట్ విత్ ది చెయిర్. దయచేసి వినండి

(తిరిగి అంతాయం)

ఇంపార్టెంట్ క్వశ్చన్స్ వున్నాయి. నేను ఎవరికీ మైకు ఇవ్వలేదు కదా.

SRI ASADUDDIN OWAISI: Prime Minister is saying something. VHP is saying something. Impose ban on VHP. Impose ban on Bajrangdal. Who is stopping you?

SRI N. INDRASENA REDDY: It is not at all your site.

శ్రీ టి.జీవన్ రెడ్డి : అక్కడ వున్న స్ట్రక్చర్‌ను కూలగొట్టారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : కాంగ్రెస్ పార్టీని మేము మసీదు కట్టిస్తామనే మాటను చెప్పమనండి అధ్యక్షా.

(తిరిగి అంతరాయం)

MADAM SPEAKER: Please cooperate with the Chair. Please resume your seats.

SRI ASADUDDIN OWAISI: What is this madam. Dr. D. Sivaram is saying that you go and fight there.

డా. పి.శంకర రావు : అధ్యక్షా, శివరామ్ గారిని సస్పెండ్ చేయాలి.

మేడమ్ స్పీకర్ : నేను శివరామ్ గారికి మైక్ ఇవ్వలేదు.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : వారిని పార్లమెంట్‌లో మాట్లాడమనండి. వారు హౌజ్‌ను జరగనివ్వకుండా మాట్లాడుతున్నారు. వారు మాట్లాడేదానికీ, హైదరాబాదుకూ అసలు సంబంధమే లేదు.

మేడమ్ స్పీకర్ : ప్లీజ్ కోపరేట్ విత్ ది చెయిర్.

డా. కె.లక్ష్మణ్ : అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌లో చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్స్ వున్నాయి. ఫస్ట్ క్వశ్చన్ కోట్లాది రూపాయలు మిస్ అప్రాప్రియేట్ చేసిన దానికి సంబంధించింది.

(ఈ దశలో ఎం.ఐ.ఎం. సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నుంచి తమ తమ స్థానాలకు వెళ్లారు.)

(తిరిగి అంతరాయం)

అధ్యక్షా, బిన్ లాడెన్ గురించి ఏ పార్టీ వారు నినాదాలిచ్చారో చెప్పమనండి. ఇండియా పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్‌లో పాకిస్తాన్‌కు అనుకూలంగా ఎవరు మాట్లాడారో చెప్పమనండి. వుయ్ ఆర్ ఫర్ ఇండియా

MADAM SPEAKER: I will not allow anybody.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్ గారూ, ఇంతకు ముందు కూడా అనేక సందర్భాలలో ఇదే అసెంబ్లీలో కొన్ని సెన్సిటివ్ ఇష్యూస్ వచ్చినపుడు డిస్కషన్ వద్దని తమరు రూలింగ్ ఇచ్చారు. ఆ విధంగా నా అపీల్ ఏమిటంటే, 15వ తారీఖునాడు జరగబోయే కార్యక్రమాల పైన రకరకాలైన అంశాలు చాలా వస్తున్నాయి. ఈ రోజు సుప్రీం కోర్టు జడ్జిమెంట్స్ కూడా వున్నాయి. మన రాష్ట్రానికి సంబంధించి నేను చాలా స్పష్టంగా చెప్పాను. అక్కడ జరగబోతున్న సంఘటనలకు సంబంధించి, మన రాష్ట్రంలో ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లూ పకడ్బందీగా చేయడం జరుగుతుంది.

ఆ విధంగా ఈ విషయానికి సంబంధించి ఎవరికీ ఎటువంటి అపోహలూ వద్దు. కొన్ని ఆర్గనైజేషన్స్ లేనిపోని సమస్యలను క్రియేట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. వాటికి సంబంధించి కూడా ఈ గవర్నమెంట్ చాలా ఫర్మ్‌గా వుంటుంది. ఎట్టి పరిస్థితులలోనూ ఎవరినీ ఒదిలిపెట్టదు.
ఉ.9.30

చాలా ఫర్మ్‌గా ఉంటామని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. కాబట్టి వారందరిని మొత్తం మీద కోఆపరేట్ చేయాలని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. హౌజ్‌లో ఉన్నవారందరినీ, బయటివారిని కూడా ప్రతి ఒక్కరిని నేను కోరేదేమంటే ప్రభుత్వంతో కోఆపరేట్ చేయమనండి. ఈ డిబేట్ ఇక్కడ పెట్టి మొత్తం కేంద్రంలో జరుగుతున్న పరిణామాలు ఎన్‌డిఏ ప్రభుత్వం, ఆ ప్రభుత్వ స్టాండ్, అక్కడ మాట్లాడుతున్న ప్రతియొక్కవ్యక్తి విధానాలు, ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఏమిటనేది చెప్పారు. ఇవన్నీ ఇక్కడ చర్చిస్తే అది ఎండ్‌లెస్ డిబేట్ అవుతుందితప్ప సొల్యూషన్ రాదు. మనందరం ఇటువంటి సంఘటనలు జరగకుండా ఏ విధమయిన కేర్ తీసుకోవాలో దాని మీద దృష్టిని కేంద్రీకరించాలి. ప్రభుత్వం చాలా ఫర్మ్‌గా ఉంది. ఆ విధంగా ఎట్టి పరిస్థితిలో ఇటువంటి సంఘటనలు జరగకుండా, ఏదో జరుగుతుందని ఇప్పటి నుండి మాట్లాడడం మొదలుపెడితే అది అనవసరమయిన అపోహలకు దారి తీస్తుంది కాబట్టి మనం దానిని ప్రభుత్వానికి వదిలేద్దాము. వారు ఏదయినా సమాచారంకానీ, సూచన కానీ చేయదలచుకుంటే, దయచేసి ప్రభుత్వానికి పాసాన్ చేయమనండి, ఆ విధంగా పంపించమనండి, దాని మీదఖచ్చితమయిన చర్య తీసుకోవడం జరుగుతుంది. ఆ విధంగా అందరూ కోఆపరేట్ చేయాలని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. ప్రభుత్వ స్టాండ్ చాలా క్లియర్‌గా ఉంది. ఈ పర్టిక్యులర్ ఇష్యూలో ఏ విధంగా స్పందిస్తున్నామో అందరూ చూస్తున్నారు. కాబట్టి ఎవరి రోల్ ఏ విధంగా ఉందో ప్రతి ఒక్కరికి తెలుసు. ఇక్కడ కూర్చుని, ఇక్కడ మాట్లాడి ఈ డిబేట్ అవుట్‌సైడ్‌లో ఉన్న సిట్యుయేషన్‌ని ఇంకా రెచ్చగొట్టే పద్ధతిలో ఉండకూడదు. దానికి యాడ్ చేయకూడదు. ఆ విధంగా ఉండాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. మా సభ్యులు చెప్పింది, అక్కడ పార్లమెంట్‌లోని ఇష్యూస్‌ని ఇక్కడ రైజ్ చే స్తున్నారు, ఏమయినా ఉంటే పార్లమెంట్‌లోనే ఆ ఇష్యూస్‌ని రైజ్ చేసుకోవాలని చెబుతున్నారు. దయచేసి అందరూ కోఆపరేట్ చేయాలని కోరుతున్నాను. ఇక్కడున్న ఇష్యూస్ అయితే they are always welcome. They can come to us and speak to us. Whatever information they are having, they can pass on to us. We take their positive suggestions for the maintenance of peace in the State. కాబట్టి దయచేసి మీరందరూ సహకరించాలి. ఈ డిబేట్, డిస్కషన్స్ ఇక్కడ వారు చేస్తున్నారు. ఏ విధంగా అనవసరమయిన విషయాలు వస్తున్నాయో చూస్తున్నాము, అవి రానివ్వకుండా తమరు చేయాలి. ఇప్పటికి క్వశ్చన్ అవర్ కావాలి. 9.30 ని.లు అయింది. ఇంకా చాలా చాలా ఇష్యూస్ ఉన్నాయి. దయచేసి వాటిని తీసుకోమనండి. ఏ సూచనలయినా ఖచ్చితంగా మేము తీసుకుంటాము. వారిని కోరేదేమంటే, వారిని రమ్మనమనండి, మమ్ములను కలవమనండి.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా....

MADAM SPEAKER: No, I will not allow.

( అంతరాయం )

సబ్జక్ట్‌లోకి వెళ్లకండి. ప్రొటెస్ట్ చేయండి. సబ్జక్ట్‌లోకి వెళ్లకండి, నేను దానికి అలౌ చేయను. ఈ విధంగా అయితే ఎలా?

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, we want to protest.

MADAM SPEAKER: Please do not go into the subject. This is a sensitive issue. No, I will not allow.

SRI ASADUDDIN OWAISI: As you are denying us to give the mike, we stage a walk out.

MADAM SPEAKER: What is this?

(At that stage, Sri Asaduddin Owaisi staged a walk out from the House alongwith his Party M embers)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఈ రాష్ట్రంలోకానీ, దేశంలో కానీ...

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ః మళ్లీ సబ్జక్ట్‌లోకి వెళితే ఎలా? ఇది ఏమిటి? దయచేసి సబ్జక్ట్‌లోకి వెళ్లకండి. ప్రొటెస్ట్ చేస్తే చెప్పవచ్చు. సబ్జక్ట్‌లోకి వెళితే ఇబ్బంది. మళ్లీ ఆవేశకావేశాలు ఎందుకండీ? ఆవేశకావేశాలు వద్దు. మీకు తెలుసు. నేను చెప్పవలసిన అవసరం లేదు. ఇది సెన్సిటివ్ ఇష్యూ. నేను ఎందుకు చెబుతున్నానో, దయచేసి అర్థం చేసుకోండి...

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఈ రాష్ట్రంలోకానీ, దేశంలోకానీ..

( అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః మేము కూడా ప్రొటెస్ట్ చేస్తాము, మాకూ అవకాశం ఇప్పించండి....

మేడమ్ స్పీకర్ః నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. సబ్జక్ట్‌లోకి వెళ్లకండి. ఇది సెన్సిటివ్ ఇష్యూ...

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఈ రాష్ట్రంలోకానీ, దేశంలోకానీ మైనారిటీల ...........

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ః నేను అలౌ చేయను. Please bear with me. This is a sensitive issue. నేను ఎవరినీ అలౌ చేయడం లేదు....

( తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీశాసనసభ్యులందరూ తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు )

సబ్జక్ట్‌లోకి పోవడానికి నేను ఎవరినీ అలౌ చేయడం లేదు...

శ్రీ కె. విద్యాధరరావు: మీరు ఇంతవరకూ ఎవరికీ మైక్ ఇవ్వలేదు. సబ్జక్టే మొదలవ్వలేదు. సబ్జక్ట్ మీద డిస్కషన్ ఆన్ రికార్డ్ లేకుండా దేని మీద ప్రొటెస్ట్? He is totally vioating. This is Question Hour and we are supposed to conduct the question hour.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్: దయచేసి సబ్జక్ట్‌లోకి వెళ్లకండి. ఇది సెన్సిటివ్ ఇష్యూ. ఎందుకంటే, ఇంత సెన్సిటివ్ ఇష్యూని ఈవిధంగా చేయడం మంచిది కాదు. హోమ్ మినిస్టర్‌గారు చెప్పారుకదా...

( అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: వారు ప్రొటెస్ట్ చేయడానికి వారికి మైక్ ఇచ్చారు, నాకు కూడా ఇవ్వండి....

( అంతరాయం )

MADAM SPEAKER: Now, it is 9.34 a.m. All the questions are deemed to have been answered. All the Short notice questions are postponed. Now, tea break for ten minutes.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము – 1)

(THEN THE HOUSE ADJOURNED FOR TEA BREAK AT 9.36 A.M.)

**(సభ టీ విరామానంతరం ఉ.9.54ని.లకు తిరిగి సమావేశమయింది. )**
**( శ్రీ ఎమ్.వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు.)**

## సభా కార్యక్రమము

Chairman: Now, Zero-Hour submissions.

( అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, జీరో అవర్ తీసుకోబోయే ముందు ఇంతకు ముందు జరిగిన సబ్జెక్టు పై మేము ప్రొటెస్ట్ చేస్తాము.

Chairman: We are not going back to that. No protest.

SRI N. INDRASENA REDDY: Sir, the Hon'ble Speaker has allowed other persons for protest. అధ్యక్ష స్థానములో ఉన్న వారు అందర్ని సమానముగా చూస్తారు. మేము మాట్లాడుతున్నది వాస్తవం. మేము ప్రొటెస్ట్ చేస్తాము. మీరు మాకు అవకాశం ఇవ్వండి.

CHAIRMAN: Nothing will go on record. No, please.

(అంతరాయం )

The Hon'ble Speaker has not allowed anybody to speak on the subject.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఇంతకు ముందు వారికి ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇచ్చారు. మరి మాకెందుకు ఇవ్వరు?. మాకు మైక్ ఇవ్వండి. We want to protest.

ఛైర్మన్ :- ఇంద్రసేనారెడ్డి గారు, వారికి ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇచ్చినట్లు మీరు చెపుతున్నారు.

(అంతరాయం )

No. Let us not go back to that subject. Now, Zero-Hour.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మీరు ప్రొటెస్ట్ చేయడానికి మాకు అవకశాం ఇవ్వాలి. ఇంతకు ముందు వారికి ఇచ్చారు.

CHAIRMAN: If there is anything by way of protest in the records that, also, will be removed.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, రాజశేఖరరెడ్డి గారు మాట్లాడిన మాటల్ని కూడా రికార్డుల నుండి తీసివేస్తున్నారా?

CHAIRMAN: If it is there on record that, also, will be removed.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- ఇంతకు ముందు ప్రొటెస్ట్ చేయడానికి వారికి పర్మిషన్ ఇచ్చారు. మాకెందుకు ఇవ్వరు.

( అంతరాయం )

CHAIRMAN: Even if the Hon'ble Speaker has given permission to anybody to say protest that, also, is removed. Nothing about that issue will go on record.

## జీరో అవర్

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి (కమలాపురం):- అధ్యక్షా, డిసెంబరు20, 2000 సంవత్సరం రాత్రి 10.00 గంటలకు ఈనాడు పత్రికా విలేఖరి శ్రీ రాజారావు గారిపై హత్యా యత్నం జరిగింది. దీని విషయమై, పోలీసులు శ్రీను, బత్తిన వెంకటేశ్వరరావు, రాజు లను నిందితులుగా పేర్కొంటూ కేసు నమోదు చేశారు. ప్రధాన సాక్షులు శ్రీ కె. చంద్రశేఖర్, బాల కోటయ్యలు. ఈ కేసు ట్రయల్‌కి వచ్చింది. ప్రధాన నిందితులైన శ్రీ పరిటాల కృష్ణ, అతని సోదరుడు శ్రీను సాక్షులను బెదిరిస్తున్నారు. ఈ విషయం ఈనాడు పత్రికలో **'నెత్తురు చూస్తా, కుత్తుక తెగ్గోస్తా '** అన్న శీర్షికతో వచ్చింది. ఆ విధంగా సాక్షులను బెదిరిస్తున్నారు. ఈ సాక్షులకు మీరు ప్రొటెక్షన్ ఇవ్వాలి. ప్రసిక్యూషన్ బాగా ఉండేట్లు చూడాలి. ఈనాడు పత్రిక విలేఖరులపై జరిగిన దుర్ఘటన విషయంలోనే పోలీసులు ఇంత నిర్లక్ష్యంతో, బాధ్యతారాహిత్యం గా వ్యవహరిస్తు, కేసు నడవకుండా చేస్తుంటే, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఏవిధంగా ఉందో ఒకసారి అర్థం చేసుకోవచ్చు. పత్రికల్లో వచ్చిన తరువాతైనా పోలీసులు సాక్షులకు రక్షణ ఇవ్వాలి. ఇంత వరకు ఇవ్వలేదు. ఈ కేసు నడవడానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలేమిటో హోం శాఖ మంత్రి గారు తెలియజేయాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ఇది జీరో అవర్. గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకొన్నాను. ఫరథర్‌గా ఇంకా సమాచారాన్ని ఇస్తే తప్పకుండా యాక్షన్ తీసుకొంటాము.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, ఇది మరీ బాగుంది. మేము ఎట్లా సమచారం ఇస్తాము? మేమేమైనా వేగులమా? మేమేమైనా ఆ పని చేసే వారమా? ప్రభుత్వ యంత్రాంగం ఉంది. ప్రభుత్వ పరంగా వారు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వానికి సమాచారం ఇవ్వడానికి ఇంటెలిజన్స్ శాఖ ఉంది. ఈ శాఖపై కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ప్రతి విషయంలో హోం మంత్రి గారు మీ దగ్గర ఇంకేమైనా సమాచారం ఉంటే మాకు ఇవ్వండని అంటున్నారు.
ఉ.10.00

మేమేమైనా వేగులము అనుకుంటున్నారా? మీ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నారో దానిని బట్టే అర్థమవుతోంది.

CHAIRMAN: He said that he would take action. If you have information you pass it on to the Minister.

Dr. M.V. MYSOORA REDDY: What is the information we will have? We will get information from the Press. ప్రభుత్వం ఎందుకు ఉంది? ఆ మాత్రం ఇన్ఫర్మేషన్ లేకపోతే ఇంటిలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తున్నట్టు? మీ ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు?

CHAIRMAN: If information is not there then, it is not necessary.

శ్రీ ఎం. ధర్మా రావు ః- అధ్యక్షా, నేను మునిసిపల్ శాఖకు సంబంధించిన విషయాన్ని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

హైదరాబాదు నగరంలోని జూబ్లీ హిల్స్ ప్రాంతంలో ఏర్పాటైన నవ నిర్మాణ్ నగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ కాలనీకి సంబంధించిన విషయం గూర్చి తెలియజేస్తున్నాను. ఆ కాలనీలో నిర్మాణం చేయబడిన ఇళ్లు కాకుండా, ఇంకా ఎంతమందికి ఎఫ్ఎస్ఐ స్కీమ్‌కు ఎలవ్ చేశారు? మునిసిపల్ అధికారులు ఆ కాలనీలోఐఎఎస్ అధికారులకు ఇష్టారాజ్యంగా పర్మిషను లేకుండా ఇళ్లను కట్టుకొనడానికి అవకాశం యిచ్చారు. మునిసిపల్ అధికారులు తమ ఇష్టమైన రీతిలో ఇళ్లను కూలగొడుతున్నారు. అలాగే ఆ కాలనీలో ప్లాట్స్‌తో సంబంధం ఉండే ఓనర్స్ కాకుండా వున్న వారు ఆ ప్లాట్స్‌ను ఓన్ చేసుకుని, ప్రత్యేకించి ఆ కాలనీలో అక్కడే ఉంటూ, ఆ ప్రాంతాన్ని, ఆ ప్రాంతంలో నివసించే వారిని బెదిరిస్తూ భయభ్రాంతులను

చేస్తున్నప్పటికీ అలాంటి వారి పట్ల ప్రభుత్వం నిరాసక్తత ప్రకటించడం విచారకరం . కాబటి తక్షణమే నవ నిర్మాణ నగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీలు ఏర్పాటు చేసిన ఇళ్లనన్నిటినీ వెరిఫై చేస్తారా? వెరిఫై చేసి ఎంతమంది ఎఫ్ఎస్ఐ లను సక్రమంగా వదలి కట్టారు? అధికారులపై ఏమైనా చర్యలు తీసుకుంటే తెలియజేయవలసిందిగా తమ ద్వారా మునిసిపల్ శాఖా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు :– అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన విషయాన్ని దానిని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియజేసి సత్వర చర్యలు తీసుకునేలా చూస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :– అధ్యక్షా, మునిసిపల్ కార్పొరేషనుకు సంబంధించినటువంటి గెజిటెడ్ ఆఫీసర్లు కట్టుకున్న ఇళ్లకు సంబంధించిన విషయాలలో ఎవరూ వేలు పెట్టరు? మిగతా వారు, ఎవరో అనాథరైజ్డ్ వారు , బ్లాక్ మైల్ చేసే వాళ్లు వచ్చి, వారు ఫిర్యాదు యిస్తే ఇరెస్పాన్సిబుల్‌గా వెళ్లి ఆ ఇళ్లను కూలగొడుతున్నారు. కాబట్టే అక్కడ ఉన్నటువంటి మునిసిపల్ కార్పొరేషన్ అధికారులెవరైతే ఉన్నారో వాళ్లు కట్టుకున్న ఇళ్లు ఎఫ్ఎస్ఐ కి వ్యతిరేకంగా, ఇచ్చిన పర్మిషనుకు వ్యతిరేకంగా కట్టుకున్న ఇళ్లు ఎన్ని ఉన్నాయి? అవి మీ దృష్టికి వచ్చాయా? వచ్చినట్లయితే ఏ విధంగా యాక్షను తీసుకున్నారు? ఎప్పుడు యాక్షను తీసుకుంటారు? ఆ విషయాలు చెప్పండి. విచక్షణా రహితంగా చేయడానికి వీలు లేదు క దా?

శ్రీ మండవ వెంకటేశ్వర రావు :– అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలియనిది కాదు. ఇది జీరో అవరు. ఇందులో చెప్పిన విషయాల గురించి నోట్ చేసుకోవడం జరుగుతుంది . వారు చెప్పిన పాయింట్స్‌ను, ఇంద్ర సేనా రెడ్డిగారు చెప్పిన పాయింట్స్‌ను నోట్ చేసుకున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :– అధ్యక్షా, ప్రత్యూషకు సంబంధించిన విషయం గురించి ఇక్కడ సభలో కూలంకషంగా చర్చించడం జరిగింది. కేసును సిబిసిఐడి నుంచి సిఐడి వారికి యివ్వవలసిందిగా చెప్పడం జరిగింది. అది ఇంకా వారికి అప్పగించ బడలేదు. If your hands are clean, then why are you not handing it to the CBI?

అధ్యక్షా, నిన్న సిద్ధార్థరెడ్డికి రాచ మర్యాదలకు సంబంధించిన విషయమై మేజిస్ట్రేట్ గారు పోలీసులకు అక్షింతలు వేశారు. ఇక్కడ కస్టడీ, రిమైండర్ రిపోర్ట్ తయారు చేసి ఇన్వెస్టిగేషన్ చేసి రికార్డ్ బిల్డప్ చేసిన తరువాత మీరు సిబిఐకి ఇచ్చేదేముంది? ఫైల్ చేయమనా? ఛార్జ్ ఫైల్ చేసి కేసు నెంబర్ ఫలానా అని చెప్పడమా? మెజిస్ట్రేట్ గారు ఈ రకంగా అక్షింతలు వేసిన తరువాత ,సిబిఐకి యిస్తున్నామని ముఖ్య మంత్రి గారు ఇక్కడ స్వయంగా ప్రకటించారు. మీరు సిబిసిఐడి వారు చూస్తున్నారు. కోర్టులో వుంది అంటున్నారు. మీరు ఎప్పుడు సిఐడికి అప్పగిస్తారు? మెటీరియల్స్ యాక్ట్ విషయాలు దుస్తులు, మిగిలిన విషయాలలో కావలసినదంతా సప్రెషన్ జరుగుతోందని, సిబిసిఐడి మీద నమ్మకం లేక సిబిఐ కి మీరు యివ్వాలని కోరాము. కేసు అంతా అయిపోయిన తరువాత, ఇన్వెస్టిగేషన్ అయిపోయిన తరువాత యిక మీరు ఇచ్చేదెప్పుడు? ఈ ప్రభుత్వం అన్న మాట మీద కట్టుబడి ఉండదా? మొత్తం ఇన్వెస్టిగేషన్ ఐపోయిన తరువాత రిమైండ్ చేసిన తరువాత చార్జ్‌షీట్ దాదాపు తయారైన తరువాత అది 306 కిందకు వస్తుంది. ఆత్మహత్య అనే గ్రౌండ్ ప్రిపేర్ అయిన తరువాత మీరు ఎక్కడ, ఎప్పుడు ఇన్వెస్టిగేషన్ ప్రిపేర్ చేస్తారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :– అధ్యక్షా, వారు ఆలోచన చేయాలి ఇప్పుడు జీరో అవర్. ఇందులో స్పెసిఫిక్‌గా ఇష్యూలను చెప్పినట్లయితే వాటిని నోట్ చేసుకుని, తరువాత ఆ సంబంధిత డిపార్ట్‌మెంట్స్‌కు సమాచారం తెలియచేయడం జరుగుతుంది. అది ఆనవాయతీగా వస్తున్నది. మీరు కొన్ని విషయాలలో డిబేట్‌లోకి పోవాలంటే వేరే విధంగా రావాలి. ఇప్పుడు ప్రభుత్వం

మీరు చెప్పిన దానిని నోట్ చేసుకోవడం మాత్రమే చేస్తుంది . ఈ విధంగా మీరు చెప్పినట్లయితే ప్రభుత్వం ప్రతి విషయాన్నీ నోట్ చేసుకోవడం మాత్రమే చేస్తుందన్నట్లుగా బయటి వారు అనుకునే అవకాశం వుంటుంది. కనుక మీరు స్పెసిఫిక్‌గా వచ్చినట్లయితే బాగుంటుంది. ఇప్పుడు దీనిని నోట్ చేసుకున్న తరువాత మరల తీసుకునేందుకు అవకాశం లేదు. దానిని గురించి ఇక్కడ డిబేట్ జరిగింది . దానిపైన వెంటనే యాక్షను తీసుకుంటున్నాము. ఖచ్చితంగా యాక్షను తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఏ విషయాన్నయినా తెలుసుకోవాలనుకుంటే ప్రొసీజరును ఫాలో కావాలి.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఈ హౌస్‌లో హామీ యివ్వడం జరిగింది. సిబిసిఐడి సరిగా చేయడం లేదని, సిబిఐకి అప్పగించవలసిందిగా కోరాము. ఎందుకు యివ్వడం లేదు? ఎప్పుడు యిస్తారు?

శ్రీ పి. చలపతి రావు(ఎలమంచిలి) :- అధ్యక్షా, గౌరవ పంచాయత్ రాజ్ మంత్రి గారు గ్రామాలలో సచివాలయాలు ఏర్పాటు చేయడాన్ని అభినందిస్తున్నాను. అందులో గ్రామ కార్యదర్శులుగా 16 వేల మందిని నియమించడం జరిగింది . ఇంకో 5 వేల గ్రామాలలో ఖాళీలను పూరించవలసి ఉంది. అయితే క్వాలిఫై అయిన వాళ్లను 15 వేల మందిని కార్య దర్శులుగా నియమించడం జరిగింది. గ్రామ కార్యదర్శులను మూడు క్యాటగిరీలుగా విభజించడం జరిగింది. నాలుగవ క్యాటగిరీగా ఎవరయితే అర్హత లేని వారున్నారో వారిని తీసుకుని ఖాళీగా వున్న గ్రామాలలో కార్యదర్శులుగా నియమించవలసిందిగా కోరుతున్నాను. వారికి రికార్డ్ అసిస్టెంటు స్కేలు యిచ్చి , మిగతా గ్రామాలకు కూడా బదిలీ చేసే విధంగా కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. అలా చేయడం మూలంగా ఎడిషనల్ చార్జ్ లేకుండా ప్రతి ఒక్కరికీ ఉద్యోగం కల్పించినట్లు, ప్రతి గ్రామానికి కార్యదర్శిని నియమించినట్లు వుంటుందని సూచిస్తూ, ప్రభుత్వం దానికి సానుకూలంగా స్పందించి పరిశీలించాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాను. విషయాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. జయపాల్ యాదవ్ :- అధ్యక్షా, రాష్ట్రం షీప్ ఫెడరేషన్స్‌కు సంబంధించిన సొసైటీలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఒక జిఓను ఇష్యూచేసింది. దాని ఫలితంగా పది వేల సొసైటీలు ఈ రాష్ట్రం లోని 23 జిల్లాలలో ఏర్పాటు చేయడం జరిగింది. 1996 నుంచి ప్రారంభమైనదానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ సొసైటీల సభ్యుల ఆర్థిక అభివృద్ధి కొరకు రూ. 86 కోట్లను, జి.ఓ. 72/99 ద్వారా విడుదల చేయడం జరిగింది. 1999-2000 సంవత్సరంలో రూ. 10 కోట్లకు గాను రూ. 2 కోట్లను రిలీజ్ చేశారు. 2000-01 లో రూ. 15 కోట్లు విడుదల చేయాలి . అదే విధంగా దీనికి సంబంధించి పార్లమెంట్‌లో ఒక బిల్లును ప్రవేశపెట్టడం కొరకు ఎన్‌సిడిసి యాక్ట్ లైఫ్ స్టాక్ అనే పదాన్ని చేర్చి తేదీ 25, ఆగష్టు, 1995లో ఒక బిల్లును ప్రవేశ పెట్టారు. అది కూడా పెండింగులో వుంది . జిఓ 559 లోని యాక్ట్ ప్రకారం వేస్ట్ ల్యాండుకు జిఓ విడుదల చేయడం జరిగింది. అదే విధరిగా గొర్రెల కాపరుల ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని 1996 సంవత్సరంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌ను నియమించడం జరిగింది.

ఉ.10.10

చైర్మన్ నియమించలేదు కావున ఈ ఫెడరేషన్ ఏర్పాటు చేయడానికి బిల్లు తెచ్చినట్లయితే కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎక్కువ నిధులు వచ్చి ఈ రాష్ట్రంలో ఉన్న 10 వేల సొసైటీ సభ్యులకు మొత్తం గొర్రెలు కొనుగోలు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. సంచార ట్రైబల్ మాదిరిగా అడవులలో సంచారం పోతున్నారు. వారి అందరికి కూడా ఉపాధి అవకాశాలు కలిగి

ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయి  వారు కుటుంబాలను పోషించుకొనే విధంగా  అన్నీ రంగాలలో ముందుకు రావడానికి అవకాశం ఉంది.  కాబట్టి దీనిపైన పరిశీలించి  ప్రభుత్వం వీరికి సహాయం చేయవలసిందిగా  తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. భూమన్న:  అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోటు చేసుకున్నాను. సంబంధింత మంత్రిగారికి పాస్ ఆన్ చేస్తాను.

## అర్జీల సమర్పణ

శ్రీ  సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా,  ట్రాన్సుకోలో  నాలుగు వేల మంది విలేజి ఎలక్ట్రికల్ వర్కర్సు పనిచేస్తున్నారు. వారిని పర్మినెంటు చేయాలని కోరుతున్నాను.

(స్పీకర్‌కు అర్జీని  సమర్పించారు)

## ప్రభుత్వ బిల్లు
## 2002, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (సవరణ) బిల్లు

SRI B.V.MOHAN REDDY, MINISTER FOR TRANSPORT:  Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles' Taxation (Amendment) Bill, 2002."

CHAIRMAN:  Motion moved.  The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles' Taxation (Amendment) Bill, 2002."

(Pause)

The motion was carried and the Bill was introduced.

2002 –2003 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం . V (5) – రెవెన్యూ మరియు జిల్లా పరిపాలన**

**అభ్యర్థన నెం . VI (6) – స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్**

**అభ్యర్థన నెం . XXXIV (36) – ప్రకృతివైపరీత్యాల కారణంగా సహాయం**

**అభ్యర్థన నెం . LIII (53) – ప్రణాళిక, సర్వేలు, గణాంకములు**

**అభ్యర్థన నెం . VII (7) – మద్యనిషేధం, అబ్కారీ పరిపాలన**

**అభ్యర్థన నెం . XXXVII (37) – మతసంబంధ దేవాలయముల నిర్వహణ**

**అభ్యర్థన నెం . VIII (8) – వాణిజ్య పన్నుల నిర్వహణ**

(ప్రతిపాదించబడినవి)

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, అభ్యర్దన నెం .V (5) రెవెన్యూ మరియు జిల్లా పరిపాలన క్రింద రూ.290,37,38,000/ లకు మించని సొమ్మును ప్రభుత్వమునకు మంజూరు చేయవలెనని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ పి.అశోకగజపతిరాజు: అధ్యక్షా, అభ్యర్దన నెం . VI (6) స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ క్రింద రూ.43,75,70,000/ లకు మించని సొమ్మును ప్రభుత్వమునకు మంజూరు చేయవలెనని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ పి.అశోకగజపతిరాజు: అధ్యక్షా, అభ్యర్దన నెం .XXXVI (36) ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం క్రింద రూ.169,93,00,000/ లకు మించని సొమ్మును ప్రభుత్వమునకు మంజూరు చేయవలెనని ప్రతిపాదిస్తున్నాను.

SRI K.VIDYADHER RAO, MINISTER FOR MAJOR INDUSTRIES (ON BEHALF OF MINISTER FOR FINANCE): Sir, on behalf of Minister for Finance, Planning and Legislative Affairs, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.244,98,41,000/- under Demand No,LIII (53) - Planning, Surveys and Statistics."

SRI T.SEETHARAM, MINISTER FOR PROHIBITION AND EXCISE: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.106,33,49,000/- under Demand No.VII (7) - Excise Administration."

SRI D. SHIVARAMA RAJU, MINISTER FOR ENDOWMENTS: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.17,27,47,000/- under Demand No.,XXXVII (37) - Administration of Religious Endowments."

శ్రీ కె.విజయరామరావు: అధ్యక్షా, అభ్యర్ధన నెం . VIII (8) వాణిజ్య పన్నుల నిర్వహణ క్రింద రూ.197,88,95,000/ లకు మించని సొమ్మును ప్రభుత్వమునకు మంజూరు చేయవలెనని ప్రతిపాదిస్తున్నాను.

CHAIRMAN: Demands moved.

## ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు

## (1) పేదకుటుంబాల వారికి బహుళ ప్రయోజనకర కుటుంబ ఆరోగ్య కార్డులను సరఫరా చేయుట గురించి

DR. N. JANARDHANA REDDY,

1. The State Government has formulated the State Population Policy for achieving set demographic goals. Out of the various interventions designed by the Government, there is one designed to give confidence to couples about the survival of the children. This intervention is known as AAROGYA RAKSHA Scheme and is meant to provide health insurance to the acceptors.

2. The scheme is implemented through New India Assurance company Limited and premium amount at Rs.75/- per family was paid for issue of certificates for Rs. 2 lakhs acceptors in 1999-2000. Once again in 2001-2002, Rs.,1.5 crores premium was paid to the company for issue of another 2 lakh certificates. They have been sent to the districts for onward distribution. Out of the 4 lakh certificates, 2.06 lakh certificates have been distributed.

3. The benefits available under the Aarogya Raksha scheme are as follows:

- The scheme gives health insurance cover to such acceptors of sterilizsation who are below poverty line and have only one or two children. The Health insurance is for the person who undergoes the sterilization and his/her one or two children only.
- The Health Insurance cover extends to "Hospitalization or in-patient care services.
- The value of health insurance cover is s.2000/- for each case of hospitalization and Rs.4000/- maximum per year for a continuous period of 5 years to a total value of Rs.20,000/-.
- This scheme also has Personal Accident Insurance coverage to the acceptor/children for death, grievous injury or incapacitation for an amount of Rs.10,000/-.

➢ The hospitalization services have to be availed by the acceptors at Private Nursing Homes. The New India Assurance Co. Ltd. and District Medical & Health Officers have identified 556 Private Nursing Homes in the 23 districts. The identified Nursing Homes directly submit their claims to the New India Assurance Co. Ltd., Secunderabad for settlement.

➢ The District Collectors and District Medical & Health Officers have been requested to conduct awareness campaigns for the programme by organizing meetings with Nursing Homes and the beneficiaries of the scheme.

ఉ.10.20

శ్రీ రెడ్డి సత్యనారాయణ(మాడుగుల): అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య రక్షా పథకం చాలా మంచిది. అయినప్పటికీ దీనికోసం ఎక్కువ ప్రచారం జరగలేదు. శాసనసభ్యులమైన మాకు కూడా ఇది క్రొత్తగా ఉంది. అందరికీ వర్తించేట్లు ఇది ఉండాలి. రెండు లక్షలమందికి మాత్రమే ప్రభుత్వం ప్రీమియం చెల్లించటం జరిగిందని చెప్పారు. దీనివల్ల వీకర్ సెక్షన్స్ వారు నీరసపడే పరిస్థితి ఉన్నది. అందరకూ వర్తించేవిధంగా, ప్రజలలో విరివిగా తెలిసేట్లు ఈ కార్యక్రమం తీసుకోవాలి. కేవలం 556 హాస్పటల్స్ ద్వారా మాత్రమే ఈ సౌకర్యం పొందే అవకాశం ఇచ్చారు. మండల కేంద్రాలలో పి.హెచ్.సి. సెంటర్స్ ఉన్నాయి కాబట్టి ప్రతి మండల కేంద్రంలోని పి.హెచ్.సి.కి ఈ సౌకర్యం కల్పించినట్లయితే ఈ పథకంవల్ల ప్రజలకు లాభం చేకూరుతుంది తప్ప ఎక్కడెక్కడకో వెళ్లి చూపించుకోవటం ఆచరణలో సాధ్యపడదు. వీకర్ సెక్షన్స్‌కు పెద్దగా తెలియదు. ఇతర ప్రాంతాలకు వెళ్లమనటంవలన వారు ఇది ఉపయోగించుకోవటంలేదు. దీనిపై వీక్‌లీ మానిటర్ చేస్తూ ఉండాలి. ప్రజలకు ఉపయోగపడే విధంగా పథకం పెట్టాలి, విరివిగా ప్రచారం చేయాలి, ఎక్కువ హాస్పటల్స్‌కు వర్తింపచేయాలి. ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు(మధిర): అధ్యక్షా, మల్టీ పర్పస్ హెల్త్ కార్డ్స్ ప్రవేశపెట్టటం చాలా సంతోషకరం. ఈనాడు వైద్యం కాస్ట్‌లీగా మారిన విషయాన్ని మనం గమనిస్తున్నాము. నిరుపేదలు కష్టమై న పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. వైద్యాన్ని అటువంటి పేదవారికి అందుబాటులోకి తీసుకురావటానికి ఈ పథకం బాగా ఉపయోగపడుతుంది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేపించుకున్న రెండు లక్షలమందికి ఇప్పటికే రూ.75 ప్రీమియం చెల్లించి ప్రభుత్వం మల్టీ పర్పస్ హెల్త్ కార్డ్స్ ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవటం సంతోషకరం. సమాజంలోని పేదవారికి వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకై అన్ని హాస్పటల్స్ ఈ పథకం పరిధిలోకి వచ్చేవిధంగా, ఎక్కడైనా వైద్య సేవలను అందుకునే విధంగా, మంచి వైద్య సేవలను అందుకునేవిధంగా, అయినటువంటి ఖర్చును ప్రీమియమ్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలు భరించేట్లు చేయటం చాలా అవసరం. ఈ సందర్భంగా ఇటువంటి పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ పథకం ఇంకా విరివిగా అమలుచేయాలని, దీనిని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని, పెద్దయెత్తున దీనిని అమలుచేయాలని, ఆరోగ్యశాఖామంత్రిగారిని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. రామారావు(చీరాల): అధ్యక్షా, కుటుంబ ఆరోగ్య కార్డులు ఒక మంచి పథకం. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు హాస్పటల్స్‌లో సేవలను ఉపయోగించుకునేందుకుగాను ఐడెంటిటీ కార్డ్స్ ఇస్తే ఉపయోగకరంగా ఉంటుంది. హాస్పటల్‌కు

వెళ్లినప్పుడు వారు ఎమ్.ఆర్.ఓ. ఆఫీసునుండి సర్టిఫికెట్ తీసుకురమ్మంటే జాప్యం జరుగుతుంది. దీనివల్ల కొన్ని అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందవుతుంది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలవారికి రేషన్ కార్డ్స్ సిస్టమ్‌ను అమలుచేస్తే అది వారికి ఉపయోగకరంగా ఉంటుంది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న 2 లక్షలమందికి రూ.75 ప్రీమియం ప్రభుత్వం చెల్లించటం జరిగింది. ఇది మంచి పథకం. పేద కుటుంబాలవారు ఎక్కువమందికి ఈ స్కీమ్ వర్తింపచేసే విధంగా ఈ స్కీమ్‌ను మార్చాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ఒకరు లేక ఇద్దరు పిల్లలు పుట్టగానే స్టెరిలైజేషన్ చేయించుకునేందుకు ముందుకు వస్తున్న కుటుంబాలలోని పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారిలో ఒక కాన్ఫిడెన్స్ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆ పిల్లలయొక్క ఆరోగ్య రక్షణ కోసం ఈ ఆరోగ్య రక్ష హెల్త్ ఇన్సూరెన్స్ సర్వీస్ ఇవ్వటం జరుగుతోంది. ఒకరు లేక ఇద్దరు పిల్లలతో స్టెరిలైజేషన్‌కు ముందుకువచ్చిన పేద కుటుంబాలవారందరికీ ఇది వర్తిస్తుంది. ఎంతమందికి ఎలిజిబులిటీ ఉంటే అంతమందికీ ఈ సర్వీస్ ఇవ్వటం జరుగుతోంది. 556 హాస్పటల్స్‌ను ఐడెంటిఫై చేశాము. రెడ్డి సత్యనారాయణగారు మాట్లాడుతూ దీనికి విరివిగా ప్రచారం జరగలేదని, హాస్పటల్ ఫెసిలిటీ పొందలేకపోతున్నారని చెప్పారు. జిల్లాల్లో, మండలాల్లో దీనియొక్క ఆవశ్యకత గురించి, దీనిని వినియోగించుకునే విధానాన్నిగురించి కౌన్సిలింగ్ ఇచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఎక్కువ హాస్పటల్స్ కావాలని అంటున్నారు. 800 మండలాల్లో మనం ఏర్పాటుచేసుకోవచ్చు. 800 హాస్పటల్స్‌కు ఈ సౌకర్యం విస్తరించుకునే అవకాశం ఉన్నది. గౌరవసభ్యులు సూచిస్తే ఆ హాస్పటల్స్‌ను ఇన్‌క్లూడ్ చేయటానికి ప్రయత్నం చేస్తాము. ప్రీమియం రెండు లక్షలమందికంటే ఎక్కువమందికి కట్టాలని అడిగారు. రెండు లక్షలమంది అయిన తరువాత అదనంగా ఇంకా కావాలంటే ఆ అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది. కొండబాల కోటేశ్వరరావుగారు మాట్లాడుతూ ఎక్కువ హాస్పటల్స్ కావాలని, దీనిని విరివిగా అమలుచేయాలని అన్నారు. ఎక్కువ హాస్పటల్స్‌లో ఈ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. ఎమ్.ఆర్.ఓ. సర్టిఫికెట్స్‌గురించి మాట్లాడారు. వైట్ కార్డ్స్ ఉన్నవారికి దీని అవసరం లేదు. వైట్ కార్డ్స్ లేనివారికే ఎమ్.ఆర్.ఓ. సర్టిఫికెట్స్ అవసరం ఉన్నది. ఎందుకంటే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు తెలియచెప్పే సర్టిఫికెట్ బేస్ ఏదో ఒకటి ఉండాలి. కనుకనే ఎమ్.ఆర్.ఓ. సర్టిఫికెట్ అడుగుతున్నాము. ఈ స్కీమ్ గురించి ప్రజల్లో పూర్తిగా అవగాహన తెచ్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.

## (2) చిత్తూరుజిల్లా, కుప్పంలో డెమోప్రాజెక్ట్, 2కె.ఆర్. ప్రాజెక్ట్, ఎస్.జి.ఎస్.వై. ప్రత్యేక ప్రాజెక్టులలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మరియు పై మూడు ప్రాజెక్టులకై బి.హెచ్.సి. ఆగ్రో(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు చేసిన చెల్లింపుల గురించి

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు:

చిత్తూరుజిల్లాలో అనిశ్చిత వర్షపాతం, పంటలు పండించే విస్తీర్ణం తక్కువ దామాషాలోగల వెనుకబడిన డి.పి.ఎ.పి. బ్లాకు, అనావృష్టి పీడిత ప్రాంతాలలో మూడు దశలలో కుప్పం ప్రాజెక్ట్‌ను చేపట్టడమయినది. ఈ జిల్లాలో ఎక్కువమంది సన్నకారు, పేదరైతులు ఉన్నారు. నీటివాడకం సామర్థ్యాన్ని, ఉత్పాదకతను పెంచడం, ఇజ్రాయిల్‌లోఉపయోగిస్తున్న ఆధునిక వ్యవసాయ సాంకేతిక విజ్ఞానాన్ని, పద్ధతులను ప్రదర్శించడం, మార్కెటింగును మెరుగుపరచడం, విలువను పెంచడాన్ని ప్రోత్సహించమే ఈ ప్రాజెక్ట్ ఉద్దేశ్యం.

సన్నకారు, పేదరైతులు, సాంకేతిక విజ్ఞానంలో లభ్యమయ్యే మంచి విత్తనాలు, మెరుగైన పద్ధతులను ఉపయోగించటం ద్వారా అంతర్జాతీయంగా పోటీని తట్టుకోగల ఉత్పత్తులను ఉత్పత్తిచేసి తమ ఆదాయ స్థాయిలను పెంచుకునేలా చేయడమే కుప్పం ప్రాజెక్ట్ ముఖ్యోద్దేశ్యం. గణనీయమైన విజయాలను సాధించడం ద్వారా ఈ ప్రాజెక్ట్ ఉద్దేశాలను నెరవేర్చడమయింది.

**డెమో ప్రాజెక్ట్:**

ఇజ్రాయిల్ వ్యవసాయ సాంకేతిక విజ్ఞాన పద్ధతులు చెప్పుకోదగినంతగా సత్ఫలితాలనిచ్చినప్పటికీ కుప్పం పరిస్థితులకు వాటిని పరీక్షించి అవలంభించవలసిన అవసరముంది. ఎందుకంటే అన్ని వ్యవసాయ ప్రాజెక్ట్‌లలో "దేశీయ విదేశీ సాంకేతిక విజ్ఞాన పద్ధతుల మధ్య తేడా", "స్థానిక ప్రదేశాలకు అనువైన నిర్దిష్ట ప్రమాణాలు" వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. కాబట్టి చెల్లిగానిపల్లి గ్రామంలోని సుమారు 180 ఎకరాలలో (రెండు ఏకీకృత బ్లాకులలో) ఒక డెమో ప్రాజెక్ట్‌ను అమలుపరచడమయింది. ఇందుకోసం అద్దె ప్రాతిపదికపై 162 మంది రైతులనుండి మార్జినలు భూములను సేకరించడమయింది. ఈ భూములను అనువైన భూములుగా ఏకీకృతం చేయడమయింది. వాస్తవ ఖర్చు రీయింబర్సుమెంటు ప్రాతిపదికపై విస్తృత సాగునీటి మౌళిక సదుపాయాన్ని అభివృద్ధి పరచడమయినది. రూ.544.26 లక్షల మౌళిక సదుపాయాల ఖర్చులు, రూ.281.54 లక్షల టెక్నికల్ కన్సల్టెన్సీ ఫీజులు మొత్తం రూ.825.80 లక్షల పెట్టుబడి పెట్టడమయినది.

తనిఖీ, అనుకూల పరిశోధన, అనేక వినూత్న టెక్నాలజీల క్షేత్ర ప్రదర్శనవంటి ఉద్దేశాలను ఈ డెమో ప్రాజెక్ట్ నెరవేర్చినందున వాణిజ్య విశ్లేషణ సూత్రాలను ఖచ్చితమైన లక్ష్యంలోదీనికి వర్తింపచేయటానికి వీలుకాదు. క్షేత్ర సరిహద్దులను చెరిపివేసుకోవటం, భారీ యంత్రాలను వినియోగించడంలో రైతులు సమస్యలను ఎదుర్కొన్నారు. భారీ స్థాయిలో సామాజిక సంపదగా భూగర్భజల వినియోగం వారికి అందుబాటులో లేనిదిగా కనుగొనడమయినది. మన సమాజంలో భూమి, నీరు ప్రైవేటు వనరులుగా పరిగణిస్తున్నారు. వ్యవసాయాన్ని రైతులు స్వంత ఆస్తిగా నిర్వహిస్తున్నారు. సమిష్టి శ్రేయస్సుతో కాకుండా ప్రజలు స్వప్రయోజనాలకే ఉత్సాహం చూపుతున్నరు. ప్రశంసాపూర్వకంగా ఈ ఉద్దేశాలన్నింటినీ ఈ ప్రాజక్ట్ నెరవేర్చి రూ.600 లక్షల గ్రాంటును ఇవ్వడానికి జె.ఐ.సి.ఎ. వంటి డోనార్లను ప్రోత్సహించింది. దీని ఆర్థిక స్వయంభరణ శక్తిని కనుగొనాలనే పరిశీలకుల, విశ్లేషకుల ఆసక్తి పూర్తిగా నెరవేరలేదు.

డెమో ప్రాజెక్ట్‌లోభూమి యజమానులు కౌలు చెల్లింపులు, వేతన లాభాలు ద్వారా లబ్దిపొందారు. అయితే వారు ప్రాజెక్ట్‌ను విజయవంతం చేయడానికి తగినంత ఆసక్తి చూపలేదు. ఈ కారణాలన్నింటివల్ల నూతన టెక్నాలజీ యోగ్యతలను నిరూపించడంలో డెమో ప్రాజెక్ట్ విజయవంతం అయినప్పటికీ ఇది వాణిజ్యపరంగా విజయాన్ని సాధించడంలో సఫలం కాలేదు.

అధిక పెట్టుబడి వ్యయం, మరియు సామాజిక అంశాలవల్ల స్థానిక పరిస్థితులకు సరిపోయే విధంగా టెక్నాలజీని సవరించాలని అభిప్రాయపడడమయింది. డెమానిస్ట్రేషన్ ప్రాజెక్ట్ అమలు కాలంలో ప్రభుత్వ అధికారులు, రైతుల మధ్య నిరంతర చర్చలు జరిగాయి.

**2.కె.ఆర్. ప్రాజెక్ట్:**

డెమో ప్రాజెక్ట్ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత వాస్తవ పద్ధతిలో 2 కెన్నడీ రౌండ్ (కె.ఆర్) ప్రాజెక్ట్‌ను అమలుచేయడమయినది. ఈ ప్రాజెక్ట్‌లో నాలుగు మండలాల్లోని 55 గ్రామాలకు చెందిన 679 మంది రైతులు పాల్గొన్నారు. 1688 ఎకరాల విస్తీర్ణాన్ని వర్తింపుచేయడాకి మౌళిక సదుపాయాలు, టెక్నాలజీల బదిలీకి జె.ఐ.సి.ఎ. ఇచ్చిన రూ.600 లక్షల పెట్టుబడి గ్రాంటుతోపాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.1287.65 లక్షల మొత్తాన్ని ఖర్చుచేసింది.

రైతుల సూచనలను ఆధారంగా చేసుకుని 2 కె.ఆర్. ప్రాజెక్ట్ అమలును ఈక్రింది అంశాలతో సవరించడమయినది.

1) 20-25 ఎకరాలుగల చిన్న బ్లాకులను ఎంపిక చేయడమయినది. రైతుల పొలాల సరిహద్దులను తొలగించలేదు. రైతులు తమంత తాము సాగును చేపట్టారు. ఏయే పంటలు, ఏయే రకాలు పండించాలని అనే విషయంలో రైతులు సొంతంగా నిర్ణయం తీసుకున్నారు. భారతదేశంలో విదేశీ మార్కెట్లలో లభ్యంగా ఉండే వివిధ రకాల విషయాలలో సమాచారాన్ని అందించడానికి డి.హెచ్.సి. ప్రముఖపాత్ర వహిస్తున్నది.

2) బోరు బావులను కలపడం, సాగునీటి వ్యవస్థలను డిజైనుచేయడం ద్వారా నీటిని సంరక్షించడం, సమర్థవంతంగా నీటిని వినియోగించడానికి చర్యలు తీసుకోవడమయినది. దీనివలన ఒక బోరు బావి క్రింద మరింత విస్తీర్ణాన్ని సాగు క్రిందకు తీసుకురావడానికి వీలవుతుంది. ఫలితంగా ప్రతి రైతు ఒక క్రొత్త బోరు బావిని వేసుకునే అవసరాన్ని తగ్గించడానికి వీలు అయినది. రైతులు అందరూ నీటిని పంచుకునే సూత్రాన్ని పాటిస్తున్నారు. ఇందువల్ల భూగర్భ జలాలను విపరీతంగా వాడుకోవడాన్ని నివారించడానికి వీలయింది.

3) బి.హెచ్.సి. దైనందిన ప్రాతిపదికపై రైతులకు నేరుగా శిక్షణ ఇస్తున్నది. ఈ పరస్పర చర్యలవల్ల భూమిని సిద్ధపరచడం, నీటియాజమాన్యం, విత్తనాలు చల్లడం, సాగునీరు, పంట యాజమాన్యం, పోస్ట్ హార్వెస్ట్‌టెక్నాలజీవంటి అధునాతన శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులలో రైతులకు సూచనలను ఇవ్వడం జరుగుతుంది. 2 కె.ఆర్. ప్రాజెక్ట్ అమలుకోసం, బి.హెచ్.సి.తో మరో అవగాహన పత్రాన్ని కుదుర్చుకోవడం జరిగింది.

సాగునీటి వ్యవస్థను ఏర్పాటుచేసుకునేట్లు చూడడానికి అదనంగా బి.హెచ్.సి. ఆగ్రో ఇండియా లిమిటెడ్ అంటే, కన్సల్టెన్సీ సంస్థ పంటల ఎంపికలోరైతులకు సూచనలివ్వడం, వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించడంతో సహా క్షేత్ర కార్యకలాపాల్లో వ్యవసాయ క్షేత్ర సూచన, సేవలను అందించడంలో అండగా నిలుస్తున్నది. రైతులు తమ భూమిని తమ వద్దనే ఉంచుకుంటూ పంట ఎంపిక, సాగు విధానాలను ఎంపిక చేసుకోవడంలో స్వేచ్ఛ కలిగి ఉండడమేకాకుండా ఇజ్రాయిలీ, భారత నిపుణుల నుండి సలహాలను పొందే ప్రయోజనాన్ని కలిగి ఉంటారు. ఈ దేశీయ పరిజ్ఞానం, అనుభవజ్ఞుల సలహాల కలయిక సత్ఫలితాలనిచ్చి అద్భుతమయిన విజయాలను సాధించగల్గింది. నాబార్డు అధ్యయనాలను అనుసరించి ఈ విధానం స్వయంభరణమయినదిగా రూపొందడమే కాకుండా బ్యాంకులనుండి రుణాలను పొందడానికి వీలవుతుంది.

డెమో, 2 కె.ఆర్. ప్రాజెక్టుల అమలులో సమస్యలు లేవు. కేంద్రప్రభుత్వం ఈ అంశాలకు నిధులు సమకూర్చింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, ఇతర ఏజెన్సీలు గ్రాంటు ప్రాతిపదికపై నిధులు సమకూర్చాయి. అందుచేత సబ్సిడీ, రుణ అంశాలతో ఆర్థికంగా స్వయంభరణ శక్తిగల ప్రాజెక్ట్ అయినందున ఈ ప్రాజెక్ట్‌ను విస్తృత స్థాయిలోఅమలుపరచాలని ప్రభుత్వం భావించింది.

<u>**3వ దశ – ప్రత్యేక ఎస్.జి.ఎస్.వై. ప్రాజెక్ట్:**</u>

2 కె.ఆర్. ప్రాజెక్ట్‌లో సాధించిన సంపూర్ణ విజయం ప్రత్యేక ఎస్.జి.ఎస్.వై. ప్రాజెక్ట్ క్రింద ఇజ్రాయిలీ టెక్నాలజీతో మరో 10,000 ఎకరాలకు వర్తించేవిధంగా ఒక నిర్ణయం తీసుకోవడానికి రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలకు వీలుకల్పించింది. ఈ దశలో మౌళిక సదుపాయాలు, సాగునీటి అంశాల (బోరుబావితో సహా) కోసం కావాల్సిన పెట్టుబడిని ఎకరానికి రూ.40,000లుగా అంచనావేయడమయినది. బోరుబావి లేకుండా ఇందు నిమిత్తం కావాల్సిన పెట్టుబడిని ఎకరానికి రూ.37,000గా అంచనా

వేయడమయినది.  జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజన్సీ ఎస్.జి.ఎస్.వై. కార్యక్రమం క్రింద ఈ వ్యయంలో 50% సబ్సిడీగా ఇస్తున్నది. ఈసబ్సిడీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో భరిస్తాయి.  పెట్టుబడిలో మిగతా సగభాగాన్ని ఈ కార్యం నిమిత్తం పొందిన బ్యాంకు రుణాలద్వారా లబ్దిదారునికి అందుబాటులో ఉంచడమవుతుంది.

లక్ష్యంగా పెట్టుకునన 10,000 ఎకరాలకుగాను 5173 ఎకరాలను ఇప్పటికే గుర్తించడమయినది.  వీటిని 604 రైతు గ్రూపులు నిర్వహిస్తాయి.

అమలు ప్రణాళిక ప్రకారం, 7500 ఎకరాలలో సాగునీటి వ్యవస్థల ఏర్పాటు 2002 జూన్ నాటికి పూర్తికాగలదని ఆశించడమయినది.  ప్రాజెక్ట్ అమలులోని ప్రతి దశలో అంటే రైతు గ్రూపులను గుర్తించడం, డాక్యుమెంట్లు పూర్తిచేయడం, రుణాల ఏర్పాటులో జాప్యం జరుగుతున్నది.  రైతులు బ్యాంకులకు రుణపడి ఉండడం ప్రాధాన అవరోధంగా ఉన్నది.  టెక్నాలజీ యొక్క ఆర్థిక స్వయంభరణ శక్తిగురించి ప్రతిపాదనలను బ్యాంకుల ద్వారా నిర్వహించే వీలునుగురించి బ్యాంకర్లను ఒప్పించినందున ప్రస్తుత రుణాలను రీషెడ్యూలు చేసిన తర్వాత సబ్సిడీ అంశాన్ని వినియోగించుకోవడానికి, ఎకరానికి రూ.40,000 చొప్పున క్రొత్తకాలిక రుణాలును మంజూరుచేయడానికి బ్యాంకర్లు అంగీకరించారు.  మొదట్లో ఈ ప్రాజెక్ట్ క్రింద రైతులకు రుణాలను ఇవ్వడానికి బ్యాంకర్లు ఇష్టపడలేదు.  అయితే ప్రభుత్వం చూపిన నిరంతర చొరవవల్ల స్వర్ణజయంతి గ్రామ స్వరాజ్‌గార్ యోజన (ఎస్.జి.ఎస్.వై.) క్రింద రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు ఇప్పుడు అంగీకరిస్తున్నారు.  ఈ ప్రాజెక్ట్ అమలులో ఉన్నది. పరిపాలక  ఏర్పాట్లను పటిష్టపరచి అమలుతీరును వేగవంతం చేయవలసిన అవసరం ఉంది.  జరుగుతున్న ప్రగతిని సమీక్షించడానికి ప్రతినెలా చిత్తూరులో సంబంధిత బ్యాంకులతో సమావేశాలు నిర్వహించడమౌతున్నది.

ఈ మూడు ప్రాజెక్ట్‌లలో టెక్నికల్ కన్సల్టెంట్స్‌కు చేసిన చెల్లింపులతో సహా ప్రభుత్వ పెట్టుబడి వివరాలను ఈక్రింది పట్టికలో తెలియచేయడమయినది.  కన్సల్టెన్సీ  ఖర్చులలో ఏడాదికి రూ.81.18 లక్షల టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ఖర్చులు, వృత్తి నిపుణుల ఫీజు (ఇజ్రాయిలీలు, భారతీయులు), వారి ఇతర ఖర్చులు ఇందులో చేరి ఉన్నాయి.

రూపాయలు లక్షలలో

| వరుస సంఖ్య | ప్రాజెక్ట్ పేరు | అమలుకాలం | విస్తీర్ణం ఎకరాలలో | మౌళిక సదుపాయాలు | టెక్నికల్ కన్సల్టెన్సీ | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1. | డెమో ప్రాజెక్ట్ | 1997 మే నుండి 2000 మే వరకు | 200 | 544.26 | 281.54 | 825.80 |
| 2. | 2.కె.ఆర్. ప్రాజెక్ట్ | 1999 మే నుండి 2002 మే వరకు | 1600 | 963.29* | 924.36 | 1887.65 |
| | మొత్తం | | 1,800 | 1507.55 | 1205.90** | 2713.45 |

* జె.ఐ.సి.ఎ. నుండి రూ.600 లక్షల సహాయం

** ఎం.ఓ.యు. ప్రకారం ఎక్స్ఛేంజ్ రేటు వ్యత్యాసం, ఆలస్యంగా చెల్లింపులపై వడ్డీ చేరి ఉన్నాయి.

రూ.4650 లక్షల ప్రాజెక్ట్ వ్యయంతో 10,000 ఎకరాలలో చేపట్టినట్టి ప్రత్యేక ఎస్.జి.ఎస్.వై. ప్రాజెక్ట్ అమలు కోసం టెక్నికల్ కన్సల్టెన్సీ ఖర్చు ఏమీలేదు. ఈ మొత్తానికిగాను రూ.3150 లక్షలను బ్యాంకు రుణాలుగా సమీకరించాల్సి ఉంటుంది. మిగతా మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో భరిస్తాయి.

ఉ.10.30

**ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః స్పీకర్ సర్, ఈ ప్రాజక్టులకు సంబంధించి శాసన సభలో చర్చల కోసం రెండు సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్నాము. ఇప్పటి కైనా ఈ అంశం చర్చకు రావడం చాలా సంతోషం. డ్రిప్ ఇరిగేషన్‌కు గాని స్ప్రింక్లర్స్ ద్వారా చేసే ఇరిగేషన్‌కు గాని మేము కాని మా కాంగ్రెస్ పార్టీ కాని వ్యతిరేకులం కాదని మొట్టమొదట నేను చెప్పదలచుకున్నాను. మేము ఈ డెమో ప్రాజక్టు, 2కె.ఆర్. ప్రాజెక్టు మరియు ఎస్.జె.ఎస్.వై. ప్రత్యేక ప్రాజెక్టుల ద్వారా జరిగిన దానిని రాజకీయం చేయాలని అనుకోవడం లేదని కూడా ముందే చెబుతున్నాము. మేము చెప్పే ప్రతి విషయాన్ని కూడా డాక్యుమెంటరీ ప్రూఫ్‌తోనే చెబుతున్నామని స్పష్టం చేస్తున్నాను. డెమో ప్రాజక్టు క్రింద 200 ఎకరాలు, 2కె.ఆర్. ప్రాజెక్టు క్రింద 1600 ఎకరాలు, ఎస్.జె.ఎస్.వై. ప్రత్యేక ప్రాజెక్టు క్రింద 10,000 ఎకరాలు చేపట్టడం జరిగిందని, ఈ మూడు ప్రాజక్టులకు వేటికవే వేర్వేరునియమ నిబంధనలున్నాయని ఇంప్లిమెంటేషన్ పద్ధతులు కూడా వేటికవే వేరువేరుగా ఉన్నాయని మంత్రి గారు తమ ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ముందుగా డెమో ప్రాజక్ట్ గురించి మాట్లాడతాను. ఈ ప్రాజెక్ట్ క్రింద టేకప్ చేసిన 200 ఎకరాల విషయానికి వస్తే ,

ఉ 10.40

దీంట్లో 182 ఎకరాలను కల్టివేషన్‌లోకి తీసుకుంటే, మూడు సంవత్సరాలకు ఎకరాకు సుమారుగా అయిన ఖర్చు రూ. 5.30లక్షలు . 24.9.97 నాడు ముఖ్యమంత్రిగారు, మిగతా మంత్రులు దీన్ని ఓపెన్ చేశారు. ఆ సందర్భంగా ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంటు చేశారు. అదేమంటే, ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ.40వేల నుంచి రూ. 50వేల వరకు డబ్బు మీకు వస్తుంది, మీరంతా ఎ.సి. కార్లలో తిరగవచ్చు, ఎ.సి. ఇళ్లు కట్టుకుని బాగా సంతోషంగా వుండవచ్చని ఆనాడు ముఖ్యమంత్రిగారు రైతులనుద్దేశించి మాట్లాడుతూ చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారి మీద నమ్మకంపై 162 మంది రైతులు 200 ఎకరాలను లీజుపైన గవర్నమెంటుకు ఇవ్వడం జరిగింది. మేము రైతుల దగ్గర స్టేట్‌మెంట్సు తీసుకున్నాం, వీడియోగ్రాఫ్ కూడా తీశాం . మొట్టమొదటి సంవత్సరం ఎకరానికి ఏమీ డబ్బు ఇవ్వలేదు. రెండవ సంవత్సరంలో డ్రైల్యాండ్‌కు సంబంధించి ఎకరానికి సంవత్సరానికి రూ. 3వేల చొప్పున 170 ఎకరాలకు, వెట్‌ల్యాండ్‌కు రూ. 8వేలు ఇచ్చారు. మూడవ సంవత్సరంలో అందరికీ రూ. 10వేలు ఇచ్చారు. నాలుగవ సంవత్సరంలో బిహెచ్‌సి ఆగ్రో ఇండియా కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ వారు దాన్ని లీజుకు తీసుకుని ఒక్కొక్క ఎకరాకు రూ. 11వేలు ఇచ్చారు. అయిదవ సంవత్సరంలో ఆ రూ.11వేలు కూడా ఇవ్వలేదు, ఆరు నెలలు నుంచీ ఏమీ ఇవ్వలేదు. కనీసం రూ. 6వేలైనా ఇవ్వవలసి వుంది. అయిదు సంవత్సరాల కాలంలో సంబంధిత రైతులకు వచ్చిందేమంటే డ్రైల్యాండు వుండే వాళ్లకు ఎకరానికి రూ. 35,000, వెట్‌ల్యాండ్ వాళ్లకు రూ. 40,000 వచ్చింది. ప్రభుత్వమేమో ఎకరానికి రూ. 5.30 లక్షలు ఖర్చు పెట్టింది. దీనికి సంబంధించి మొదటి క్వశ్చన్ ఏమంటే, ప్రభుత్వానికేమైనా ఈ కంపెనీ వాళ్లు డబ్బులు చెల్లించారా? మీకేమైనా డబ్బు వచ్చిందా ఈ ప్రాజెక్టు నుంచి? ప్రతి క్రాప్‌కు రూ. 20వేలు, 30వేలు ఖచ్చితంగా వచ్చిందని చెబుతున్నారు. అయితే ఈ డబ్బు రైతుకు పోకుండా ప్రభుత్వానికి వచ్చిందేమో చెబితే బాగుంటుంది. ఎంత డబ్బు వచ్చింది? అది ఎవరికి పోయింది? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

** As asterisk bdfore the name indicates confirmation by the Member.

100 హెచ్‌పి 6400 జాన్‌డీర్ మిషన్‌ను, దానితో బాటు మిగతా మిషనరీని కొన్నారు. మొత్తం రూ. 1.80కోట్లు డెమో ప్రాజెక్టులో ఖర్చు పెట్టడం జరిగింది. ఈవిధంగా ఖర్చు చేసినపుడు ఈ మిషనరీ అంతా కూడా ఎవరి పేరు మీద రిజిస్టర్ అయింది? నాకు వున్న ఇన్ఫర్మేషన్ ప్రకారం అయిదు సంవత్సరాలైనా ఆ మిషనరీ ఎవరి పేరు మీద కూడా రిజిస్టర్ కాలేదు. అయితే బిహెచ్‌సి కంపెనీ వాళ్లు ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేసినపుడు అందులో 1997-98కు సంబంధించి రూ. 33,70,360 లకు లీజు క్రింద ఆ మిషనరీని గవర్నమెంటుకు ఇచ్చారని, 1998-99 లో రూ. 52,721,481 ల కు, 1999-2000 సంవత్సరంలో రూ. 53,41,614 లకు అంటే మూడు సంవత్సరాలకు రూ.1,39,85,457లకు లీజ్ అండ్ రెంటల్ క్రింద గవర్నమెంటుకు ఇచ్చినట్లు ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేయడం జరిగింది. ఇది ప్రభుత్వం ఇన్వెస్ట్ చేసిన డబ్బు అయితే లీజు ఎందుకు పే చేశారు? పిఏసి కమిటీకి ఒక బుక్ కూడా సబ్‌మిట్ చేయడం జరిగింది. పిఏసి కమిటీకి ప్రాజెక్టు ఆఫీసర్ కూడా చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఎవరైతే ఫార్మర్స్ వున్నారో వాళ్లంతా కూడా వారంతటా వారే రూ. 1,52,26,000లు ఈ ప్రాజెక్టుకు కంట్రిబ్యూట్ చేశారని పిఏసి మినిట్స్‌లో, బుక్‌లో వుంది. మినిస్టర్‌గారు స్టేట్‌మెంటులో మాత్రం అది ఈ ప్రాజెక్టు నుంచి రీజనరేట్ చేశామని చెబుతున్నారు. ఏది వాస్తవం? ఇది ఫస్ట్ ప్రాజెక్టుకు సంబంధించినది.

ఇక రెండవది 2 కెఆర్ ప్రాజెక్టు. ఫస్ట్ ప్రాజెక్టులో తమ భూములను లీజుకు ఇచ్చి, వాళ్ల సొంత భూముల్లోనే లేబర్‌గా పని చేసే పరిస్థితి ఏర్పడింది. వాళ్ల భూముల బౌండరీస్ అన్నీ కూడా వైపవుట్ అయ్యాయి, వారి భూములు ఎక్కడ వున్నాయో తెలియడం లేదు. 2కెఆర్ ప్రాజెక్టులో గవర్నమెంటు వాళ్లు 1600 ఎకరాలు తీసుకున్నారు. దీంట్లో ఉచితంగా Drip & sprinkler ఇచ్చారు, చాలా సంతోషం, ఆవిధంగా ఇస్తే మాకెటువంటి అభ్యంతరం లేదు. మీరు డైరెక్టుగా ఇచ్చారు కాబట్టి సంతోషం . ఈ 1600 ఎకరాలకు సంబంధించి టోటల్ ప్రాజెక్టు కాస్ట్ రూ. 18,8,29,000లు అయిందని మినిస్టర్‌గారు స్టేట్‌మెంటు ఇచ్చారు. దీంట్లో రూ. 8.45కోట్లు కన్సల్టేషన్ ఫీజు క్రింద ఇవ్వడం జరిగింది. దీంట్లో కూడా కాంట్రాడిక్షన్ వుంది. పిఏసికి ఇచ్చిన బుక్‌లో రూ. 8.45కోట్లు 2కెఆర్ ప్రాజెక్టుకు ఇచ్చామని చెప్పారు. డిపిఏపి ప్రాజెక్టుకు సంబంధించిన బుక్‌లో ఈ డబ్బును ఎస్‌జిఎస్‌వై ప్రాజెక్టుకు ఇచ్చామని చెప్పారు. ఇందులో ఏది వాస్తవమో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఇంత డబ్బును కన్సల్టేషన్ ఫీజు క్రింద ఇవ్వవలసిన అవసరం ఏమి వచ్చింది? ముఖ్యమంత్రి గారి నియోజకవర్గం లో ఈ 2కెఆర్, 3కెఆర్ ప్రాజెక్టుల ఇంప్లిమెంటేషన్ విషయంలో విపరీతమైన ప్రాబ్లమ్స్ ఫేస్ చేశారు రైతులు. ఉదాహరణకు కొంత మంది పేర్లు చెప్పమంటే చెబుతాను, లేకపోతే జనరల్ చెప్పమంటే చెబుతాను. కె.శంకర్ రెడ్డి నుంచి డెమో ప్రాజెక్టుకు సంబంధించి 15 ఎకరాలు తీసుకున్నారు. ఆయనకు డబ్బులు ఇవ్వలేదు. 2కెఆర్ ప్రాజెక్టులో నాకు మెటీరియల్ ఇస్తామన్నారు కాని ఇవ్వలేదని ఆయన చెప్పారు. మళ్లీ ఫైనల్‌గా ఏమి చేశారంటే ఈ బిహెచ్‌సి కంపెనీ వాళ్లు లీజుకు తీసుకుని రూ. 11వేలు మొదటి సంవత్సరం పే చేశారు, సెకండ్ ఇయర్‌లో మాత్రం రూ. 8వేలు ఇచ్చారు. పైప్‌లైన్ చేశారు గాని, Drip ఇవ్వలేదు. శాంతిపూర్ మండలంలోని బోయనపల్లికి గ్రామానికి చెందిన నాగరాజుల నాయుడు నుంచి 12ఎకరాలు తీసుకుని బోర్లు వేయడం జరిగింది. మొత్తం లైన్ ఇచ్చారు, మీటర్ ఇచ్చారు, కాని అవసరమైన మెటీరియల్, ఫిల్టర్స్, పైప్‌లైన్ ఇవ్వడం లేదు. ఈ 2కెఆర్ ప్రాజెక్టుకు సంబంధించిన రిపోర్టు ఫ్లాపీలో కూడా వుంది. మూడవ వ్యక్తి సి. సత్యనారాయణ రెడ్డి, ఈయన మా డిసిసి మెంబర్, కాలేజీ అడ్వయిజరీ కమిటీలో మరియు హాస్పిటల్ అడ్వయిజరీ కమిటీలో మెంబర్ గా వున్నారు. ఈయనకు సంబంధించిన టోటల్ 16 ఎకరాలను సర్వే చేశారు. మెటీరియల్ ఇస్తామన్నారు, బోర్ టెస్టింగ్ చేశారు, అన్నీ అయిన తర్వాత స్టాప్ చేశారు. ఎందుకు స్టాప్ చేశారని ప్రాజెక్టు ఆఫీసర్‌ను అడిగితే, టార్గెటెడ్ గ్రూప్ ఎవరైతే ఎస్.సి, ఎస్.టి. లకు ఇవ్వలేదు, వాళ్లకు ఇవ్వవలసిన అవసరం వుంది, అందుకే స్టాప్ చేశామన్నారు. సరే మంచి ఉద్దేశ్యమే ఉందనుకున్నాం . An amount of Rs.75 crores has been spent and another Rs.200 crores is coming into it. అదే విధంగా ఎక్స్ మండల్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాసులకు 31.6 ఎకరాలుందని , దీని వ్యాల్యూ సుమారుగా రూ. 12,13 లక్షలుంటుంది, దాన్ని పూర్తి సర్వే చేయలేదు. అసలు అతనికి వున్న భూమి 20 ఎకరాలు, వారు తీసుకున్నది అయిదారు ఎకరాలు, ఆయనకు ఇచ్చిన మెటీరియల్‌ను ఒక రూములో వేసుకున్నారు.

శ్రీనివాసులు మేన మామకు కాఫీ ఎస్టేట్‌కు ఇచ్చారు, కాఫీ ఎస్టేట్స్‌కు ఇవ్వకూడదని గైడ్‌లైన్స్‌లో వుంది.    ఈ ప్రాజెక్టులో రైతులు విపరీతమైన సమస్యలను ఎదుర్కొన్నారు.   ఏ రైతులకు సంబంధించి బోర్లు త్రవ్వి మొత్తం లైన్స్ వేశారా వారందరికీ  ఇవ్వవలసిన అవసరం వుంది .

**ఉ. 10.50**

3 కెఆర్ కి వచ్చే సరికి ఇది టోటల్‌గా సెపరేట్ ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ ఏమంటే 10 వేల ఎకరాలకు Material ఇస్తామని ఒక్క  రైతు నుండి తీసుకున్నారు. ప్రతి రైతు  15 ఎకరాల  ఇచ్చారు.  15 ఎకరాలకు కేవలం 10 ఎకరాలకు మాత్రమే మెటీరియల్ వేసి, 15 ఎకరాలకు బిల్లు చేసుకుంటున్నారు. మరొక రైతు 6 ఎకరాలు ఇస్తే, 4 ఎకరాలకు వేస్తున్నారు. బి.హెచ్.సి కంపెనీ ఇచ్చిన ఎస్టిమేట్, బ్యాంక్ ఎస్టిమేట్స్ అన్నీ ఇచ్చి, ఇచ్చిన తరువాత రైతుని మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిని కరెక్ట్ చెయ్యవలసిన అవసరం ఉంది. ఈ పోర్షన్‌కి 50 శాతం బ్యాంక్ లోన్ ఉంది.  10 ఎకరాలు ఇస్తే, 10 ఎకరాలకు మెటీరియల్ ఇవ్వలేదు. పిటిషన్స్ ఉన్నాయి. నేమ్స్ ఉన్నాయి. బ్యాంక్ స్టేట్‌మెంట్ ఉంది. ఎంత ఇచ్చారనేది ఉంది. ఈ మూడు ప్రాజెక్ట్స్‌కి వస్తే, టోటల్ పేమెంట్ బి.హెచ్.సి, ఆగ్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కి కన్సల్టేషన్ క్రింద రు. 10 కోట్ల 88 లక్షల 54 వేలు లోన్స్ అండ్ రెంటాల్స్ క్రింద రు. 1 కోటి 34 లక్షల 85 వేల 457 అంటే టోటల్‌గా రు. 12 కోట్ల 28 లక్షల 39 వేల 457 వారికి ఇచ్చారు. ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున రీసెర్చి ప్రాజెక్ట్ చేసుకునేటప్పుడు గవర్నమెంట్‌కి కానీ ముఖ్యమంత్రిగారికి కానీ చెక్ ఉండి ఉండాలి. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారి పైన కాన్ఫిడెన్స్ లేదు. మరచిపోయారు. హార్టికల్చర్ వారిని మరచిపోయారు. వారి మీద కాన్ఫిడెన్స్ లేదు. సైంటిస్ట్‌లను మరచిపోయారు. ఇక్రిశాట్ లేదు. బి.హెచ్.సి  ఆగ్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మీద నమ్మకం ఉంది. రు. 9 కోట్ల 63 లక్షల 77 వేలు డెమో ప్రాజెక్ట్ ఇచ్చేటప్పటికి, ఈ కంపెనీ షేర్ క్యాపిటల్ రు. 200 మాత్రమే. 10 షేర్స్. 10ౖ10, ప్రభాకర రావుకి, 10ౖ 10 రమేష్‌కు ఉంది. మొత్తం రు. 200. ఒక్క ఎకరం కూడా డెమో ప్రాజెక్ట్ చెయ్యకముందే, ఏ మాత్రం అనుభవం లేని కంపెనీకి ప్రాజెక్ట్ రు. 10 కోట్లది ఇచ్చారంటే, ఎందుకు ఇచ్చారని నేను ప్రశ్నిస్తున్నాను. ఆ కంపెనీ టోటల్ మెమొరాండం ఆఫ్ అసోసియేషన్ వారి ఫైనాన్షియల్ ఎకౌంట్స్ . . . . .

ఛైర్మన్ః ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః  ఇవన్నీ కంపెనీ సర్టిఫైడ్ కాపీస్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వద్ద ఉన్న వాటి నుంచి కోట్ చేస్తున్నాను. It was stated that the Government of Andhra Pradesh  was ready to give 10,000 acres for this project in Kuppam region. డెమొ ప్రాజెక్ట్ మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ ఎంటర్ అయింది 13.5.97న. అయితే డెమొ ప్రాజెక్ట్ మొదలైన నెలకో, రెండు నెలలకో 10 వేల ఎకరాలు గవర్నమెంట్ ఇస్తుందని వారి ఫస్ట్ సెంటెన్స్‌లో ఉందంటే, ముందే ఆ రకంగా ఇస్తామని గవర్నమెంట్ కమిట్ అయిందా?

( అధికార పక్షం నుండి అంతరాయం)

తమాషా ఏమంటే ఆఫీసర్స్‌ను ఇజ్రాయిల్‌కు పంపారు. టెక్నాలజీ అంటూ అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇచ్చారు. బుక్స్ వేసుకున్నారు. ఇజ్రాయిల్ నుండి వారి వైస్ ప్రెసిడెంట్ వస్తే, మీకూ,మాకూ సంబంధాలున్నాయి, ఇజ్రాయిల్ కంపెనీనే మా వద్ద పని చేస్తోందని చెప్పారు. ఈ బి.హెచ్.సి ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఇజ్రాయిల్ దేశానిదేనా? కానే కాదు. మారిషస్ కంపెనీతో ఎంటర్

అయ్యారు. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ కోసం వెళ్లారు. దాని కంటే పెద్ద విచిత్రం ఏమంటే క్యాబినెట్ మీటింగ్‌లో 1995లో ఈ కంపెనీకి కాంట్రాక్ట్ అవార్డ్ చేశారు. ఇది చెయ్యాలని చెప్పడం జరిగింది. పత్రికలో మంత్రి జనార్ధన రెడ్డిగారి స్టేట్‌మెంట్ వచ్చింది.

ఛైర్మన్ః కంక్లూడ్ చెయ్యండి. చేస్తున్నారా?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః రెండు నిమిషాలు. ఉమారెడ్డి వెంకటేశ్వర్లు గారు స్పోక్స్‌మెన్, ఎం.పి వారి ప్రకటన వచ్చింది. కె.ఆర్. చౌదరి గారు బుక్ రాశారు. దానిలో ఉంది. క్యాబినెట్‌లో 1995లో అవార్డ్ చేస్తే, కంపెనీ ఇన్‌కార్పొరేట్ అయింది 15.7.96న. అంటే ఒక సంవత్సరం తరువాత రిజిస్టర్ అయింది. ఇదెంత విచిత్రమో ఆలోచించాలి. మంత్రిగారిని నేను అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావుః అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియపరుస్తున్నాను. ఆ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతం.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మీరు చెప్పింది నేను విన్నాను కదా? మీకు వినే ఓపిక లేకపోతే ఎట్లా? అడిగిన ప్రతి దానికీ నేను చెబుతాను. కొంత ఓపిక పట్టండి.

అక్కడ అతి తక్కువ రైన్‌ఫాల్‌క్రాప్డ్ ఏరియా ఉంది. టోటల్ ఎక్స్‌టెంట్ ఆఫ్ ల్యాండ్ చూస్తే, క్రాప్డ్ ఏరియా చాలా తక్కువ. ఆ ప్రాంతంలో ఇల్లిటరసీ,అగ్రికల్చర్‌గా వెనుకబాటుతనం ఉన్నందున ఆ పరిస్థితులలో అక్కడ వ్యవసాయాన్ని వేగంగా అభివృద్ధి చెయ్యాలంటే, అక్కడ రైతులు నీటిని పొదుపుగా వాడుకునేట్లు, ఎక్కువ విలువ గల పంటలను అటువంటి పరిస్థితులలోకూడా పండించవచ్చు అనే విషయాన్ని రైతులకు తెలియపరచాలనే ఉద్దేశంతో డెమో ప్రాజెక్ట్ పెట్టాము. ఎప్పుడయినా కొత్తగా ఒక ప్రయత్నం చేస్తే, ఎకనమిక్స్ ఎప్పుడూ కూడా వర్కవుట్ కరెక్ట్‌గా కావు. కొన్ని కొన్ని విషయాలు తెలుసుకోడానికి రీసెర్చి ప్రాజెక్ట్ టేకప్ చెయ్యడం జరుగుతుంది. చాలా డబ్బు ఖర్చు చేస్తారు. దాని వల్ల ఫలితాలు కొన్ని సందర్భాలలో రావచ్చు, రాకపోవచ్చు. కొన్ని సార్లు కొంత కాలం తరువాత రావచ్చు. బి.హెచ్.సి కంపెనీ ఇజ్రాయిల్‌లో కంపెనీ అప్పటికే డ్రిప్, స్ప్రింక్లర్స్ వంటి వాటిలో అనుభవం తెచ్చుకుంది. ఇజ్రాయిల్‌లో చాలా తక్కువ పంట విస్తీర్ణం ఉంటుంది.

ఉ 11.00

ఎడారిలో ఉంది కదా. Every drop of water మెజర్ చేస్తారు. అలాగే మొక్కలకు ఏ దశలో ఏ మొక్కకు ఎంత వాటర్ ఇవ్వాలి అన్నది కూడా మెజర్ చేసి కంప్యూటర్ ద్వారా ఆ రకంగా రెగ్యులేట్ చేసుకుంటూ వాడుతుంటారు. అలాగే ఇజ్రాయిల్ భూభాగం నుంచి ప్రవహించే వాటర్ మొత్తం కూడా ఒక కమ్యూనిటీ ఎసెట్‌గా తీసుకుని వాడుతుంటారు. అలాగే ప్రపంచంలో బాగా యంత్రాలను తయారు చేసే మూడు కంపెనీలలో బిహెచ్‌సి కంపెనీ ఒకటి. అలాగే ఒక ఎస్టాబ్లిష్డ్ ట్రాక్ రికార్డు ఉన్న కంపెనీ.

అంతకు ముందు మనం ఇక్కడ నుంచి ఆ దేశం పంపించడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఈ కుప్పం ప్రాంతాన్ని అభివృద్ధి చేసే దానికి రోల్ మోడల్‌గా ఇతర చోట్ల చూపించాలనే ఉద్దేశ్యంతో అప్పుడు ఎక్స్‌పీరియన్స్ కోసం మన ప్రభుత్వ అధికారులను, శాస్త్రవేత్తలను పంపించడం జరిగింది. వారు అక్కడ చూసి వచ్చారు. తరువాత బిహెచ్‌సి కంపెనీ ఇక్కడకు వచ్చింది. చూసి వచ్చిన తరువాత, వారు ఇక్కడకు వచ్చిన తరువాత వారు ఒక ప్రతిపాదన ఇచ్చారు. ఆ పరిస్థితులలో ముందు ఒక డెమో ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగింది. అట్లా తీసుకున్నప్పుడు మొదటిసారిగా అక్కడ గట్లు తీసివేసి అలాగే మెషినరీ ద్వారా ఇజ్రాయిల్‌లో బాగా లోతుగా మట్టి కదిలిస్తారు. అందువల్ల తక్కువ రెయిన్‌ఫాల్ ఉన్న ప్రాంతాలలో పడిన వర్షాన్ని భూమిలోకి బాగా అబ్జార్బ్ చేసుకోవడానికి బాగా ఉపయోగపడుతుంది. మొక్కల వేళ్లు బాగా లోపలకు వెళ్లడం వల్ల ప్రొడక్టివిటీ బాగా ఇంప్రూవ్ కావడం, హయ్యెస్ట్ ఈల్డ్ రావడానికి అవకాశం ఉంటుంది. అలాగే ఇక్కడ కూడా అంతకు ముందు ఆ భూమి డెమో ప్రాజెక్టులో పెట్టిన భూమి. అది సహజంగా ఫెర్టిలిటీ ఉన్న సాయిల్ కాదు. అందులో కొంతమందికి నూతులు ఉన్నాయి. కొంతమంది ప్యాడీ కల్టివేషన్ కొన్ని ఏరియాస్‌లో చేస్తున్నారు. కొంత భాగం డ్రై ల్యాండ్‌గా రెయిన్‌ఫెడ్‌గా ఉంది. సాయిల్ ఫెర్టిలిటీ కూడా ఆ పరిస్థితులలో పూర్‌గా ఉంది. ఆ సాయిల్‌ను బాగా లోతుగా పగలగొట్టడం కోసం 100 అశ్వశక్తి కలిగిన జాన్‌డీన్ అనే ట్రాక్టర్‌ని అలాగే దుక్కి దున్నడం, మట్టిని లెవల్ చేయడం, బోదెలు చేయడం వీటి అన్నిటికీ కూడా హెవీ ఎర్త్ మూవింగ్ ఎక్విప్‌మెంట్ ను అలాగే మెషినరీని తీసుకురావడం జరిగింది. తీసుకు వచ్చి అక్కడ ఆ కార్యక్రమం చేస్తున్నారు. గౌరవ సభ్యులు కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెప్పినట్లు ఆ విధంగా జరగలేదు.

మొట్టమొదట 6 నెలలు ల్యాండ్ ప్రిపరేషన్ చేయడానికి పట్టింది. ఆ తరువాత బోర్ ఉంటే బోర్ ఉన్న వారికి వారే చెప్పారు. ఫస్ట్ ఇయర్‌లో రు.8,000 లు ఇవ్వడం జరిగింది. ఫస్ట్ 6 నెలలకు ఇవ్వలేదు. అలాగే డ్రై ల్యాండ్ గా, కేవలం రెయిన్‌ఫెడ్ గా ఉన్న భూమికి రు. 3000 లు ఇవ్వడం జరిగింది. సెకండ్ ఇయర్‌లో రు.10 వేలు ఇచ్చారు. అలాగే మూడవ సంవత్సరంలో రు.5000 లు ఇవ్వడం జరిగింది. అంటే అప్పటికే మూడు సంవత్సరాల ఆరు నెలలు మిగిలింది. ఆ విధంగా రు.5000 లు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత ఈ భూమిని రు.11,000 ల చొప్పున ఇవ్వడం జరుగుతోంది. దానిలో మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేసేది డెమో ప్రాజెక్టులో రు.40 లక్షలు రైతుకు ఇప్పుడు చెప్పిన పద్ధతులలో ఇవ్వడం జరిగింది. In addition to that ఆ రైతులే ఆ భూమిలో వారు చాలా మంది పని చేస్తూ వచ్చారు. ఆ రూపంగా రు.70 లక్షలు వారికి అందజేయడం జరిగింది. రు.1.10 కోట్లు వారికి ముట్టింది. మిగిలిన ఎమౌంట్ మిసిలేనియస్ ఇన్‌పుట్స్. డీజిల్, ఎరువులు, క్రిమిసంహారక మందులు మీద పెట్టడం జరిగింది. ఈ అనుభవం మొట్టమొదట ఎప్పుడైతే ఆ గట్లు తీసి కల్టివేషన్ ఈ రకంగా జరిగిందో దానికన్నా ఎవరి గట్లు వారు అలాగే ఉంచి అలాగే ఆ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న బోర్స్ నుంచి నీటిని పొదుపుగా వాడడం వల్ల ఎక్కువ ఫలితాలు తీయడానికి 2 కె ఆర్ ప్రాజెక్టు తీసుకోవడం జరిగింది. దానిలో దాదాపుగా 2 కె ఆర్ ప్రాజక్టులో 1686 ఎకరాలలో 679 మంది రైతుల భూములను చేయడం జరిగింది. దాదాపుగా దానిలో చాలా మంచి ఫలితాలు వచ్చాయి. రైతులు కూడా ఉత్సాహంగా ముందుకు వచ్చారు. ఎవరి గట్లు వారికే ఉన్నాయి. ఒక రైతు చేలో ఉన్నటువంటి బోర్ నుంచీ వచ్చే వాటర్ ఆ పక్క రైతుకు ఇచ్చారు. మ్యూట్యుయల్ అండర్‌స్టాండింగ్‌తో కొంత ఎమౌంట్ తీసుకుని వారికి ఇవ్వడం జరిగింది. అలా చేసి పంటలు పండించడం వల్ల చాలా చక్కని ఫలితాలు 2 కె ఆర్ ప్రాజెక్టులో వచ్చాయి. అంతకు ముందు ఒక బోర్‌వెల్ క్రింద కమాండింగ్ ఏరియా 3.33 ఎకరాలు ఉంటే అదే బోర్ క్రింద ఇప్పుడు 4.85 ఎకరాలకు నీరు అందించగలుగుతున్నాము. అలాగే క్రాప్ ఇంటెన్సిటీ ఒక సంవత్సరం ముందు నుంచి చేస్తున్న దానికి డబుల్ అయింది. 100 నుంచి 193 శాతానికి పెరిగింది. అలాగే 6 నెలల నుంచి ఒక సంవత్సరం వెనుకకు అయితే 122 శాతం పెరిగింది. అలాగే మొత్తం అన్నిటికీ కలిపి చూసుకుంటే 150 శాతం పెరిగింది. దీని వల్ల మీరు అది గమనిస్తే ఒక బోర్‌వెల్ క్రింద 2 కె ఆర్ ప్రాజెక్టు క్రింద సగటున రు.1,51,739 లు ఒక్కో దానికి రైతుకు ఆదాయం వచ్చింది. అంతకు ముందు రు.44032 లు వచ్చింది. అంటే దాదాపు రు.1 లక్షా, 7007 లు గ్రాస్ రిటర్న్ పెరిగింది. నెట్ రిటర్న్ చూసుకుంటే నికర ఆదాయం ఒక బోర్ క్రింద రు.10,083 ల నుంచి రు.62,326 లు పెరిగింది. నికర ఆదాయం రు.52,243 లు 2 కె ఆర్ ప్రాజెక్టు క్రింద పెరిగింది. అంటే అంతకు ముందు కన్నా ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం

అయిన తరువాత 5 రెట్లు నికర ఆదాయం పెరిగింది. దానిలో ఎంప్లాయ్‌మెంట్‌ని చూసుకుంటే అంతకు ముందు 491 రోజులు ఎంప్లాయ్‌మెంట్ ఉంటే అది ఇప్పుడు 964 రోజులు అంటే ఉపాధి అవకాశాలు రెట్టింపు అయ్యాయి. అలాగే భూమి విలువ అంతకు ముందు రు.33576 లు ఉంటే ఇరిగేటెడ్ ల్యాండ్ అది ఇప్పుడు రు.71,701 లుగా విలువ పెరిగింది. అంతకు ముందు ఆ ప్రాంతంలో రైతులకు సగటున రు.55,122 బ్యాంకులలో అప్పు ఉంటే ఇవ్వాళ అది రు.29459 లకు తగ్గింది. అంటే రైతు ఆర్థిక స్తోమత నికర ఆదాయం పెరిగి దాదాపు రు.26623 లు 2 కె.ఆర్ ప్రాజెక్టులో బ్యాంకులకు చెల్లించారు. అలాగే రైతు తన దైనందిన జీవితంలో తాను ఖర్చు పెట్టగలిగింది ఖచ్చితంగా పెరిగింది. కన్జంప్షన్ ఏదైతే ఉన్నదో అంతకు ముందు సంవత్సరానికి రు.16839 లు ఉంటే అది రు.21,158 లకు పెరిగింది. అంటే ప్రతి సంవత్సరం దాదాపు రు.4419 లు అదనంగా ఖర్చు పెట్టగలిగే స్థితికి వచ్చారు. వారి పిల్లల చదువు మీద అంతకు ముందు రు.1517 లు ఖర్చు పెడితే ఈరోజున రు.2608లు ఖర్చు పెట్టగలిగే స్థాయికి అతను పెరిగాడు.

(అంతరాయం)

మీరు చెప్పింది నేను విన్నాను. మీరు కూడా నేను చెప్పేది వినాలి. ఇది ఆషామాషీగా చెప్పడం కాదు. డెమో ప్రాజెక్టు అలాగ్ 2 కె.ఆర్ ప్రాజెక్ట్ లో మొత్తం 162, 678 మంది రైతులు ఉంటే వారిలో 10 శాతం మంది రైతులను కలుసుకుని వారు చెప్పిన సమాచారం విశ్లేషించి తయారు చేసిన నిపుణుల నివేదిక ఇది. అంతకు ముందు ఆ ప్రాంతంలో జెర్కిన్, బేబీకార్న్ కాని పాప్‌కార్న్ కాని వాటర్‌మిలన్, కాప్సికమ్, పొటాటో, టమాటో, చిల్లీస్, ఆనియన్ ఇటువంటి పంటలు పండించే అలవాటు అక్కడ లేదు. ఈరోజు ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ తయారవుతున్నాయి. రు.3.50 కోట్ల విలువగలిగిన ఎగుమతులు ఈ రోజు అక్కడి నుంచి జరిగాయి. రైతుల నుంచి కాంప్లిమెంట్స్ వస్తున్నాయి. అంతకు ముందు అటు బెంగుళూరు నుంచి లేక హైదరాబాదు నుంచి కొంతమంది అభ్యుదయ రైతులు పండించిన పంటలను ఈనాడు మారు మూల ప్రాంతంలో కుప్పంలో రైతులు పండించగలుగుతున్నారు.

ఉ. 11-10

అలాగే ఆ ప్రాంతంలో సెరీకల్చర్‌కు కూడా చక్కని ప్రోత్సాహం వస్తున్నది. ఈ విధంగా 2 కె.ఆర్. ప్రాజెక్టు చాలా విజయవంతంగా ముందుకు నడుస్తున్న పరిస్థితిని గమనించి ఇక్రిశాట్ వారు కూడా ఈ స్కీము చాలా బాగున్నదని అభినందించడం జరిగింది. అలాగే ఈ రోజున మొట్టమొదటిసారి భారత దేశంలో బ్యాక్‌వర్డ్ లింకేజ్ వున్నది. దానికి నాబార్డ్ అనే జాతీయ సంస్థ నుంచి 2 కె.ఆర్. ప్రాజెక్టు మరియు స్పెషల్ ఎస్.జి.ఎస్.వై. ప్రాజెక్టును ఈ రోజున మొట్టమొదటిసారి దేశంలో పెద్ద ఎత్తున మనం తీసుకువెళ్లగలుగుతున్నామంటే ఈ 2 కె.ఆర్. ప్రాజెక్టులో వచ్చిన విజయం, దానిలో వచ్చిన అనుభవం అని సవినయంగా మనవిచేస్తున్నాను. అందు మూలాన డెమో ప్రాజెక్టు వలన వచ్చిన కొన్ని ఫలితాలను గమనించి జపాన్ ఇంటర్నేషనల్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ (జైకా )మనకు 6 కోట్ల రూపాయలు గ్రాంట్‌గా ఇచ్చింది. అలాగే గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కూడా చేసింది. ఇప్పటికి స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజనా ప్రోగ్రామ్‌కు సంబంధించి 10 వేల ఎకరాలలో మనం చేయబోతున్నాము. అలాగే భవిష్యత్తులో ఇదే ప్రయోగాన్ని ఇతర జిల్లాల్లో అటు విజయనగరం అవనీయ్యండి, రంగారెడ్డి జిల్లాలో అవనీయండి, మహబూబ్‌నగర్ ఈ ప్రాంతాలలో 1000 ఎకరాలలో పెట్టాలనే ప్రతిపాదనను కేంద్రానికి పంపించడం జరిగింది. ఈ టెక్నికల్ కన్సెల్‌టెన్సీకి సంబంధించి ఇందాక గౌరవ సభ్యులు కిరణ్‌కుమార్‌రెడ్డిగారు అడిగారు. నేను ఇందాకే వివరాలు చెప్పడం కూడా జరిగింది. మొట్టమొదట డెమో ప్రాజెక్టుకు సంబంధించి ముగ్గురు నిపుణులు ఇజ్రెయిల్ వారు

వుండడం జరిగింది. రెండవ దానిలో 11 మంది నిపుణులు వున్నారు. విదేశాలలో ఏ విధంగా వారి యొక్క సాలరీస్ వుంటాయో వారికి తెలియనిది ఏమీ లేదు. ఆ రకంగా ఇప్పుడు హై లెవల్‌లో వాళ్లకు ఆ సాలరీస్ ఇవ్వడం కానీ, అలాగే తరచుగా ఇజ్రెయిల్ వెళ్లి రావడానికి విమాన ఖర్చులు కానీ ఇవన్నీ కూడా ఆ ఇజ్రెయిల్ కంపెనీ బి.హెచ్.ఇ. ఆగ్రోస్ వాళ్లే భరిస్తూ వుంటారు. అలాగే మన ఇండియన్ ఎక్స్‌ఫర్ట్స్ కూడా వున్నారు. మొట్టమొదట డెమో ప్రాజెక్టులో ముగ్గురు ఇజ్రాయిల్ ఎక్స్‌ఫర్ట్స్, 11 మంది ఇండియన్ ఎక్స్‌ఫర్ట్స్ వున్నారు. 2 కె.ఆర్. ప్రాజెక్టుకు సంబంధించి 11 మంది ఇజ్రాయిల్ ఎక్స్‌ఫర్ట్స్, 15 మంది ఇండియన్ ఎక్స్‌ఫర్ట్స్ వున్నారు. టెక్నాలజీ ట్రాన్స్‌ఫరే గాకుండా ఎక్స్‌ఫర్ట్స్ జీతభత్యాలు, వాళ్ల రెవిన్యూకు సంబంధించిన ఖర్చులు అన్నీ కూడా ఆ సంస్థ భరించడం జరిగింది. అలాగే ఎక్విప్‌మెంట్‌కు సంబంధించి నిరంతరం వాళ్లు ఫీల్డ్‌లో వుండి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ఇవ్వడమే గాకుండా రైతులకు వాటిని గురించి స్పెసిఫికేషన్స్ యివ్వడం ఈ రోజు మనం చూస్తున్నాము. అసలు మనకు నీరు చాలా తక్కువగా వున్నప్పటికీ, ఆ నీటిని భూమిపైన పారించడం వల్ల చాలావరకు వృధాగా పోతోంది. అలా సాయిల్‌కు కాకుండా మొక్కకు అందేటట్లుగా ఎరువును, నీటిని అందించడం వల్ల అధిక దిగుబడిని సాధించడం కానీయండి, రైతులకు పెస్టిసైడ్స్ తక్కువగా వాడాలని చెప్పడం కానీయండి, ఇంటర్నేషనల్ మార్కెట్‌లో వున్నటువంటి మార్కెట్ ఇంటెలిజెన్స్ సలహాలను కూడా తీసుకొని రైతులకు అందజేయడం కానీయండి, గ్రేడింగ్ చేయడం, ప్యాకింగ్ చేయడం, ఈ రకంగా మన దేశంలో కొన్ని నిషి మార్కెట్స్‌కు పంపడమే కాకుండా, ఇతర దేశాలకు కూడా ఎక్స్‌పోర్ట్ చేసే ప్రయత్నం ఈనాడు జరుగుతోంది. అట్లాగే మెషినరీ గురించి కిరణ్‌కుమార్ రెడ్డి అడిగారు. ఆ మెషినరీ కొనుగోలు వారే చూసుకున్నారు. దాని రిపెయిర్స్, మంచి – చెడు చూసుకొని, మనకు చక్కగా పని చేస్తూ సర్వీస్ యిచ్చే స్థితిలో వుంచాలనేది కండిషన్ వుంది. వారికి యిప్పుడు యిచ్చిన లీజ్ ఎమవుంట్, రీయిన్‌స్టేట్ చేసినందుకు యిచ్చే ఎమవుంట్ గురించి చెప్పాను. పీరియడ్ అయిపోగానే మనకు ఉచితంగా , వర్కింగ్ కండిషన్‌లో వొదిలిపెట్టి వెళ్లడం గురించి కూడా పొందుపర్చడం జరిగింది. ఇందులో ఏమాత్రం అనుమానించవలసిన అవసరం లేదు. అట్లాగే మూడవ యస్‌జియస్‌పై స్పెషల్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కూడా , జూన్ 2002 వరకు 10 వేల ఎకరాలు కానీయండి, 7 వేల ఎకరాలు కానీయండి, ఎన్ని ఎకరాలను మనం సాగులోకి తేగలుగుతామో, అన్ని ఎకరాలకు సంబంధించి ఈ సిస్టమ్‌లో ఆ మొత్తానికి బిహెచ్ ఆగ్రో ఇండియా వారు, టెక్నికల్ కన్సల్టెన్సీని ఏమాత్రం తీసుకోకుండా ఉచితంగా సైన్స్ అండ్ టెక్నాలజీని నిర్దుష్టంగా యివ్వడానికి అంగీకరించారు. ఆ విధంగా జరుగుతోంది. దాదాపు జూన్ నాటికి 7500 ఎకరాలకు యివ్వగలుగుతామని మేము ఆశిస్తున్నాము. మొత్తం ట్రాన్స్‌పరెంట్‌గా బ్యాంక్‌లే డీల్ చేస్తున్నాయి. కిరణ్‌కుమార్ రెడ్డిగారు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. ఎప్పుడైనా ఎక్కడైనా లోటుపాట్లు వుంటే , ఈ గవర్నమెంట్ ప్రోత్సహించడం జరగదు అని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా నాబార్డ్ నుండి ఎవాల్యుయేషన్ టీమ్ వచ్చింది. వాళ్లను యిన్‌వాల్వ్ చేయలేదు అనడం భావ్యం కాదు. ఇక్రిశాట్ నుండి, కెనడా నుండి, నార్మ్ నుండి సైంటిస్ట్స్ టీమ్ వచ్చి ప్రాజెక్ట్ టు కె ఆర్‌ను సందర్శించారు. నాబార్డ్ నుండి ఎవాల్యుయేషన్ టీమ్ వచ్చింది. ఎగ్రికల్చరల్ యూనివర్సిటీ నుండి సైంటిస్ట్స్ వచ్చారు. ఇతర రాష్ట్రాలనుండి, కర్నాటక, ఒరిస్సా, మహరాష్ట్ర, గుజరాత్, పంజాబ్, ఇంకా అనేక రాష్ట్రాల నుండి వచ్చారు. అట్లాగే పెద్దలు గవర్నర్ గారు వెళ్లారు. సెంట్రల్ మినిష్టర్ గారు కూడా వచ్చారు. పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ గురించి వారు మెన్షన్ చేశారు. కమిటీ చైర్మన్ అయిన సాంబశివరాజు గారి అధ్యక్షతన అక్కడికి వెళ్లిన పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ, కుప్పం నియోజకవర్గంలో చేపట్టిన ఇజ్రాయెల్ వ్యవసాయ విధానం చాలా బాగుంది అని చెప్పిన విషయం గౌరవసభ్యులకు జ్ఞాపకం చేస్తున్నాను. వారు , శంకరరెడ్డి గారిని గురించి, నాగరాజులు నాయుడు గారిని గురించి, సత్యంరెడ్డి గారిని గురించి విషయాలు చెప్పారు. అందులో విషయం ఏమంటే, గ్రౌండ్ వాటర్ ఎవైలబిలిటీకి కొంత లిమిటేషన్ వుంటుంది అని వారు చెప్పి వుంటారు. ఇందులో రాజకీయ కారణాలు లేవు. వాస్తవం చెప్పాలంటే చెల్దిగానిపల్లెలో వారికి ఎక్కువమంది సానుభూతిపరులు వున్నారు. మేము పొలిటికల్ కన్సిడరేషన్‌తో చేయలేదు. వెనుకబడిన ప్రాంతాల రైతుల దగ్గరకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకువెళ్లి, శాస్త్రీయ విధానాలను వారు అవలంబించేటట్లు చేసి, ఉత్పాదకతను పెంచి, వారికి ఎక్కువ ఆదాయం వచ్చి పర్‌ఛేజింగ్ కెపాసిటీ పెరిగి, వారి జీవన విధానంలో మార్పు తేవాలనే ఉన్నత సంకల్పంతో ముఖ్యమంత్రిగారు చేశారు. నేను అక్కడికి వెళ్లి చూసినప్పుడు నాకు చాలా ఆనందం కలిగింది. అటువంటి రిమోట్ ఏరియాలో ఆ రకంగా పంటలు పండిస్తున్నందుకు నాకు ఆనందం కలిగింది. క్వాలిటీ హార్టీకల్చర్ పంటలు వారు పండిస్తున్నారు. దీనిలో

ముఖ్యంగా స్పెషల్ సర్వీస్, యిన్‌పుట్స్, ఫెర్టిలైజర్స్, సీడ్స్, పెస్టిసైడ్స్, యివన్నీ అందించడమే కాకుండా మార్కెట్, మెషినరీ, ఇంటెలిజెన్స్, ట్రైనింగ్ యివ్వడం, బెస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ, ప్యాకింగ్, గ్రేడింగ్, మార్కెటింగ్ యివన్నీ ముఖ్యమని చెబుతున్నారు. 100 హార్స్‌పవర్ ట్రాక్టర్ కానీయండి, ప్లానెటర్, రోటరేటర్, పెట్ షేపర్, సబ్ సాయిలర్, భూమి డిస్ప్లెయిన్ గేరర్, రివర్సబుల్ ప్లౌ, ఈ విధంగా చాలా ఎక్విప్‌మెంట్‌ను పొరుగు రాష్ట్రమైన కర్నాటకలోని ప్రాజెక్టులో ఉపయోగించుకొని పనులు చేశారు. ఇది లాంగ్ టెర్మ్ ప్రాజెక్ట్ అధ్యక్షా. డెమో ప్రాజెక్టు డెమాన్‌స్ట్రేషన్ కం రీసెర్చ్ ప్రాజెక్ట్ అధ్యక్షా. ఇందులో కొన్ని ఫలితాలను మనం గమనించాము. టు కె ఆర్ లో కొన్ని మనం మార్చుకున్నాము. మొదట మనం మొత్తం మొక్కకు గట్లు వేయాలని అనుకోలేదు. నీరు మొదట ఒకే చెట్టుకు చేర్చాలని అనుకోలేదు. రెండో దానికి గట్లు అట్లాగే వుంచి ఉన్న బోర్‌వెల్స్ నుండి నీటిని ఎక్కువ భూమికి వెళ్లే విధంగా చేశాము. ఒక డెమాన్‌స్ట్రేషన్ ప్రాజెక్టును తీసుకున్నప్పుడు, అందులోని అనుభవాలను దృష్టిలో పెట్టుకొని చేయవలసిన సందర్భం వుంటుంది. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ గురించి చెప్పాను. బ్యాంకులు యస్‌జియస్‌పై ప్రోగ్రామ్‌కు యిస్తున్నాయి. మేము తరచుగా బ్యాంకర్స్‌తో మీటింగ్స్ నిర్వహిస్తూ, తప్పకుండా స్కీమ్‌ను ముందుకు తీసుకువెళ్లాలని, సబ్సిడీ 75 : 25 అంటే మూడు వంతులు సెంట్రల్ గవర్నమెంట్, ఒక వంతు స్టేట్ గవర్నమెంట్‌ది వుంటుంది. రు. 15 వేలు సబ్సిడీ వుంది.

ఉ.11. 20

చాలా బాగా ప్రోగ్రెస్ వుంది. మొట్టమొదట అప్పులు వుండడం వల్ల డిలే అయ్యేది. తదుపరి బ్యాంకర్స్‌తో గౌరవ ముఖ్యమంత్రిగారు , మేము అందరం మాట్లాడి దాన్ని స్పీడప్ చేయడం జరిగింది. 7500 ఎకరాల్లో చేయగలమనే విశ్వాసం మాకు వుంది. తతిమ్మా వివరాలు కూడా చాలావరకు చెప్పాను అధ్యక్షా. నేను ఒకటే మనవి చేస్తున్నాను. దయచేసి దీన్ని రాజకీయ కోణంలో ఆలోచించవద్దు. ఓవరాల్‌గా అగ్రికల్చర్ డెవలప్‌మెంట్‌కు ఇది దోహదం చేస్తుంది. ఈ విధంగా అక్కడ మనం ఇజ్రాయెల్ టెక్నాలజీతో ప్రాజెక్టును అమలుచేయడం వల్ల ఈనాడు ఎంతో బెనిఫిట్ చేకూరుతోంది. మనం అక్కడ అమలుచేయడం వల్ల " జైకా" సంస్థ మనకు రు. 6 కోట్లు యిచ్చింది. రు. 9కోట్ల 68 లక్షలతో ఫుడ్ పార్క్ రాబోతున్నది. సెంట్రల్ గవర్నమెంట్ యస్‌జియస్‌పై స్కీమ్‌కు 10 వేల ఎకరాల భూమి, రు. 11 కోట్ల 75 లక్షలు రేషియో ప్రకారం యివ్వడానికి అంగీకరించింది. రు. 5 కోట్ల పెట్టుబడితో ప్రత్యేకంగా ప్రాసెసింగ్ యూనిట్ పెట్టడం జరిగింది. ఇవన్నీ మనం చేయడం వల్ల ఆగ్రీ ఎక్స్‌పోర్ట్ జోన్‌ను చిత్తూరు జిల్లాలో పెంచడానికి వీలుకలుగుతోంది. ఈనాడు మొట్టమొదటిసారిగా ఇజ్రాయెలీ టెక్నాలజీతో వచ్చిన అనుభవంతో, అక్కడ వచ్చిన రిజల్ట్స్ బాగున్నాయి. అక్కడ పండిస్తూ వున్న హై వేల్యూ కూరగాయలు, హార్టీకల్చర్ ప్రొడక్ట్స్, లోగడ వున్న మ్యాంగో క్రాప్‌కు సంబంధించి ఎక్స్‌పోర్ట్ చేయడానికి ఈనాడు చాలా పెద్ద ఎత్తున ఆగ్రీ ఎక్స్‌పోర్ట్ జోన్స్ కొరకు వారు కృషి చేసి సాధించడం జరిగింది. ఈయొక్క ఆగ్రీ ఎక్స్‌పోర్ట్ జోన్‌కు ఫైనాన్షియల్ శాంక్షన్స్ రు. 25 కోట్లు వచ్చాయి. భవిష్యత్తులో మనం పండిస్తూ వున్న వ్యవసాయోత్పత్తులను, హార్టీకల్చర్ ప్రొడక్ట్స్‌ను విదేశాలకు ఎగుమతి చేసి పెద్ద ఎత్తున లాభం పొందడానికి అవకాశాలున్నాయి. అక్కడ చాలా మంచి కార్యక్రమం జరుగుతోంది. దయచేసి సహృదయంతో అర్థం చేసుకోవాలి. ఇందులో ఏమాత్రం పొరబాట్లు జరిగేది లేదు. This Government is committed for transporency. అని మనవి చేస్తున్నాను. వారు చెప్పిన విధంగా బ్యాంకర్స్‌తో యిబ్బందులు వుంటే , చిన్న చిన్న లోటుపాట్లు వుంటే సరిదిద్దుకోవడంలో మీ సలహాలు కూడా తీసుకుంటాము. పొరబాట్లను సరిదిద్దుకుంటాము. అఫిషియల్స్ తప్పులు చేస్తే, వారిపై చర్యలు తీసుకుంటాము అని ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయం తెలియజేస్తున్నాను. అందుకు సిద్ధంగా ప్రభుత్వం వుందని, ప్రభుత్వం వెనుకాడదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, నాకు సరియగు సమాధానం రాలేదు. అధ్యక్షా నేను మొదటే చెప్పాను I am not against drip irrigation అని. మేము డ్రిప్ యిరిగేషన్‌కు, వాటర్ సేవింగ్ విధానానికి వ్యతిరేకం కాదు, వుయ్ ఆర్ ఫర్ ఇట్. We are talking of drip irrigation. డ్రిప్ యిరిగేషన్ మన స్టేట్‌లో ఎక్కడ చేస్తున్నామో, ఎంత చేస్తున్నామో, ఎంత ఖర్చు చేస్తున్నామో, సెంట్రల్ గ్రాంట్స్ ఎంతో, ఆ విషయానికి మరలా వస్తాను. అధ్యక్షా, నేను క్లియర్‌గా అడిగాను.

CHAIRMAN: The scope of 74 is very limited.

SRI N. KIRANKUMAR REDDY: Sir, what is the scope of it? Rs.75.00 crores they have spent on this project. Not a single answer has come to my questions.

అధ్యక్షా, మిషనరీ గురించి చెప్పాను. రు. 1 కోటి 85 లక్షలు గవర్నమెంట్ ఫస్ట్ ప్రాజెక్టులో యిచ్చింది. సెకండ్ ప్రాజెక్ట్‌కు రు. 1 కోటి 60 లక్షలు యిచ్చింది. అది ఎవరి పేరుతో రిజిష్టర్ అయింది? రెండు, మీరు కన్సల్టేషన్ కొరకు వన్ ఏకర్ చేయడంలో కూడా ఎక్స్‌పీరియన్స్ లేని కంపెనీకి రీసెర్చ్ ప్రాజెక్టును ఎందుకు యిచ్చారు? వారి ఈక్విటీ షేర్ ఎంతంటే రు. 200 అధ్యక్షా. I am talking with reference to the Memorandum of Association and their profit and loss account. వారికి ఎందుకు యివ్వవలసి వచ్చింది? మూడు, మారిషస్ కంపెనీతో టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ కోసం ఎగ్రిమెంట్ ఎంటర్ అయినట్లుగా యిచ్చారు. ఆ రకంగా ఎగ్రిమెంట్ ఎంటర్ అయిందా? నాలుగు, క్యాబినెట్ పర్మిషన్, శాంక్షన్, ఎగ్జమ్షన్ యిచ్చిన తరువాత కంపెనీ ఫార్మ్ అయిందా? ఆన్సర్ చెప్పమనండి.

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు: అధ్యక్షా, మెషినరీ గురించి ఆల్‌రెడీ జవాబు చెప్పాను. బిహెచ్‌సి కంపెనీ ఆ మెషినరీ తెచ్చుకుంది. వారు దాన్ని మెయిన్‌టెయిన్ చేసి, వర్కింగ్ కండిషన్‌లో ప్రాజెక్టుకు అందుబాటులో వుంచడం నిమిత్తం, హై రెంట్ ఛార్జ్ మాత్రమే యిచ్చాము అధ్యక్షా. వాళ్ల లీజ్ పీరియడ్ అయిపోయిన తరువాత యిచ్చివేస్తారు. అది ఎక్స్‌పీరియన్స్ లేని కంపెనీ అంటున్నది వాస్తవం కాదు. వారి ప్రిన్సిపల్స్ ఇజ్రాయెల్ బిహెచ్‌సి కంపెనీ వారు. ఇండియాలో దానిపేరు బిహెచ్‌సి ఇండియా ఆగ్రో అని పెట్టుకున్నారు. కర్నాటకలోని తుముకూరులో సిమిలర్ ప్రాజెక్టును వారు టేకప్ చేశారు. Some project they are taking up in Karnataka State. They have got capability to implement the project. బిహెచ్‌సి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ , బిహెచ్‌సి ఇండియా మారిషస్ అనేవి బిహెచ్‌సి ఇద్రాయెల్‌కు సబ్సిడరీలు. అందులో సమస్య ఏమీ లేదు. Agreements have been entered into with them only after taking appropriate approvals from the Government of India.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: స్పీకర్ సర్, మంత్రిగారి సమాధానం '' కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుగా '' వుంది. దాదాపుగా యస్‌జియస్‌పై ప్రాజెక్టులోకి పోవడం లేదు. పై టు కె ప్రాజెక్టు గురించి అడుగుతున్నాము. దాదాపు రు. 27 కోట్ల ధనం బూడిదలో పోసిన పన్నీరు లాగా అయింది. ఇజ్రాయెల్ టెక్నాలజీతో కుప్పం ప్రాజెక్టులో తెచ్చింది డ్రిప్ యిరిగేషన్ అధ్యక్షా. నేను డ్రిప్ ఇరిగేషన్‌కు వ్యతిరేకిని కాదు. పది సంవత్సరాలుగా డ్రిప్ యిరిగేషన్ జరుగుతూ వుంది. ఎక్కువగా టెయిల్ ఎండ్‌కు నీరు పంపించడానికి ఈ టెక్నాలజీని ఉపయోగించినట్లుగా వుంది. అంతకంటే ఏమీ లేదు. భూమి దున్నడానికి కూడా చేతకాలేదు అని ఈనాడు పత్రికలో పుంఖానుపుంఖాలుగా వార్తలు వచ్చాయి. మంత్రిగారు యిక్కడ బాగానే ఉత్పత్తిని సాధించాము అని చెబుతున్నారు. ఆ ఉత్పత్తిని సాధించడానికి ఎంత ఖర్చు చేశారు? ఎక్కువ డబ్బు ఖర్చు చేశారు. ఎక్కువ ఉత్పాదకతను సాధించినట్లుగా లెక్కలు చెబుతున్నారు కనుక, ఉత్పాదక వ్యయం, ఉత్పాదకతతో పోలిస్తే , ఉత్పాదకత ఎంత స్వల్పమో విశ్లేషణ చేసుకోవడానికి వీలవుతుంది. మేము చెవిలో పూలేమీ పెట్టుకోలేదు. మేము రైతు కుటుంబాల నుండే వచ్చాము. ఒక్కొక్క ఎకరానికి రు. 4 లక్షల నుండి రు. 5 లక్షల వరకు ఖర్చు పెడితే ఈమాదిరిగా ఉత్పాదకత పెరిగింది. ఖర్చుకు, ఆదాయానికి బేరీజు వేసుకోవలసిన అవసరం లేదా? రు. 9 కోట్లు 200 ఎకరాల్లో ఖర్చు చేయగా రైతులకు యిచ్చింది ఎంతో

మంత్రిగారు చెప్పారు. ఏమి యిచ్చారు అధ్యక్షా? డ్రైల్యాండ్‌కు రు. 3,000, వెట్ ల్యాండ్‌కు రు. 8 వేల నుండి రు. 10 వేలు యిచ్చామని అన్నారు. డబ్బు వృధా అయినట్లా , కాదా? ఇండియాలో కానీయండి, ఆంధ్ర రాష్ట్రంలో కానీయండి డ్రిప్ యిరిగేషన్‌కు సంబంధించి వున్న టెక్నాలజీని వాడుతున్నారు. డ్రిప్ యిరిగేషన్‌లో మొక్కకు మందులు వేసి, ఎరువులు అందించే టెక్నాలజీని గత ఎనిమిది, పది సంవత్సరాలుగా రైతులు వాడుకుంటున్నారు. వ్యవసాయం మీద యింటరెస్టు, అవకాశం వున్న రైతులు ఈ టెక్నాలజీని వాడుతున్నారు. కుప్పం ప్రాజెక్టుకు సంబంధించి కొత్తగా జొప్పించిన టెక్నాలజీ ఏమీ మాకు కనబడడం లేదు. ఒక్కసారి మంత్రిగారిని కాల్ అటెన్షన్ చూసుకోమనండి. గతంలో కూడా కాల్ అటెన్షన్‌కు రిటెన్ రిప్లయ్ యిచ్చారు. అందులో, యిందులో గమనించినట్లయితే అంకెల్లో తేడా వుంది. మాటిమాటికి అంకెలు ఎందుకు మారతాయి? నాకు అర్థం కావడంలేదు. 1995లో ఎంటర్ అయినారు. ప్రాజెక్ట్ ఎప్పటికి పూర్తి కావాలనేది రిప్లయ్‌లోనే వుంది. డెమో ప్రాజెక్ట్ మే 97 నుండి 2000 సంవత్సరం వరకు పూర్తి కావాలని అన్నారు. మనం మార్చ్ 2002 సంవత్సరంలో వున్నాము. ప్రాజెక్టు రెండు సంవత్సరాల క్రితం అయిపోయింది. అప్పుడు యిన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రు. 5 కోట్ల 44 లక్షలు ఖర్చు చూపించారు. టెక్నికల్ కన్సల్టెన్సీకి రు. 2 కోట్ల 81 లక్షలు అన్నారు. మొత్తం రు. 8 కోట్ల 25 లక్షలు. అంటే టు కె ఆర్ ప్రాజెక్టుకు టెక్నికల్ కన్సల్టెన్సీకి రు. 9 కోట్ల 24 లక్షలు అన్నారు. టు కె ఆర్ ప్రాజెక్టుకు రు. 9. 63 లక్షలు అని అన్నారు. గత నవంబర్‌లో అనుకుంటాను రిటెన్ రిప్లయ్ యిచ్చారు. అందులో డెమో ప్రాజెక్టులో రు. 5 కోట్ల 67 లక్షలు యిన్‌ఫ్రాస్ట్రక్చర్ కొరకు అని అన్నారు. ఇప్పుడు మంత్రిగారు సమాధానంలో రు. 20 లక్షలు ఎలా తగ్గిపోయింది? తిగ్గిపోతే తగ్గిపోయిందంటే టెక్నికల్ కన్సల్టెన్సీకి రు. 40 లక్షలు పెంచారు. అదే విధంగా టు కె ఆర్ ప్రాజెక్టులో రు. 963 కోట్లు యిన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రింద అని యిప్పుడు కూడా చూపించారు. టెక్నికల్ కన్సల్టెన్సీకి అమాంతం కోటి రూపాయలు పెంచారు. రు. 9 కోట్ల 24 లక్షలకు పెంచారు. అయిపోయిన లెక్కలకు సంబంధించి కూడా వాస్తవాలను చూపించడం లేదనేది ఈ రెండు స్టేట్‌మెంట్స్ బట్టి అర్థం అవుతుంది.
ఉ.11.30

మంత్రిగారు ఈ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. కేవలం వేసిన ప్రశ్న నుండి తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో నవ్వవలసిన పని లేదు. మీరు ఇచ్చిన సమాధానంలోనే ఉంది. నేను వ్రాసింది కాదు. బ్రహ్మాండంగా జరిగిపోతున్నది కాబట్టి ఎక్కడెక్కడో పెంచుతామంటున్నారు. కుప్పంలో డ్రై ల్యాండ్‌అగ్రికల్చర్ గురించి పి.ఎ.సి.కి ఇచ్చిన రిపోర్టులోనే ఉంది. పేజీలు ఏమైనా మార్చేరేమో నాకు తెలియదు కాని, వారు ఇచ్చిన పేపరులోనే ఈ ప్రాజెక్టు బాగా అయ్యే దానికి కారణాలు చూపించారు, దాని వల్ల ఎన్నో ఉపయోగాలు వస్తాయని అంటున్నారు, సరే నేను దాని జోలికి పోను కాను, రిపోర్టులో ఏమి ఇచ్చారంటే the constraints in implementing this project. అని పి.ఏ.సి.కి ఇచ్చారు. 2000 సం .లో కమిటీ అక్కడకు పోయిందన్నారు. వారికి ఇచ్చిన పేపర్‌లోనే ఇలా వ్రాయబడింది. The investment per acre is very high. Hene, replication of the same on similar lines is almost not possible. అంటే ఎక్కువ కాస్ట్ అవుతుంది కాబట్టి ఇంప్లిమెంట్ చేసే దానికి పాజిబిలిటీ లేదని ప్రభుత్వమే కమిటీకి ఇచ్చిన పేపర్‌లో వ్రాశారు . నేను ఇచ్చింది కాదు. Maintenance of imported equipment is also a problem. ఇప్పుడు మంత్రిగారు చెపుతున్నారు దానిని వాళ్లు ఇక్కడే వదేలిసిపోతారు అని. ఆ జంతువుల్ని మనం ఏమి చేసుకోవాలో అర్థం కాదు. Maintenance of imported equipment is also a problem. అంటే స్పేర్ పార్ట్స్ ఇంపోర్ట్ చేసుకోవాలంటే ప్రాబ్లమ్ అవుతుందంట. తరువాత, further continuance of this kind of project is a difficult task. అంటే దీనిని కంటిన్యూ చేయడం డిఫికల్ట్ టాస్క్. ప్రభుత్వమే పి.ఎ.సి.కి ఇచ్చిన రిపోర్టులో అన్నారు. దానికి మంత్రిగారు ఏమి సమాధానం చెపుతున్నారు-- అంతా బ్రహ్మాండంగా జరుగుతున్నది అని సభ ద్వారా చెపుతున్నారు. ఈ సభకు మంత్రిగారు వాస్తవాలు చెప్పడం లేదు. అన్ని కప్పిపుచ్చుతున్నారు. ఇంతకు ముందే బిహెచ్‌సి గురించి చెప్పారు. మారిషస్‌లో ఉన్న బిహెచ్‌సి, ఇండియాలో ఉన్న బిహెచ్‌సి, ఇజ్రాయిల్‌లో ఉన్న బిహెచ్‌సికి యాన్సిలరీ యూనిట్ అని చెప్పారు. మరి నేను ఒకే ప్రశ్న అడుగుతాను- బిహెచ్‌సిలో టిష్యూ బ్యుష్ ..... అదేమిటో నాకయితే అర్థం కావడం లేదు. వారు విదేశాలు అన్నీ తిరుగుతారు కాబట్టి వారికి అర్థమవుతుంది. నేను రైతును నాకేమి అర్థం కావడం లేదు. కోఆపరేటివ్

సంస్థకు అనుబంధంగా ఎట్లా ఈ కంపెనీ వస్తుందండీ? మారిషస్‌లో ఇండిపెండెంట్ సంస్థ అన్నారు. 1995 లో క్యాబినెట్ డిసైడ్ చేసిన తరువాత ఇండియాలో ఆ కంపెనీని రిజిస్టర్ చేశారు. అది కూడ ఎంత? కేవలం రూ. 200 లతో చేశారు. ఇందులో నాకు అయితే డైరక్టర్లు ఎవరూ కనబడటం లేదు. ఛార్టెడ్ అకౌటెంట్ లౌలా క్లైవిస్కీ......వీడెవడో ఇజ్రాయిల్ వాడు అనుకొన్నాను. వీడి పేరు రామకృష్ణ. ఆ కంపెనీలో పార్టనర్. ఇంకొక డైరక్టర్ పి. ప్రభాకర్‌రావు. మన వాడే. ఇంకొక ఆయన అహోబిలరావు. ఈయన కూడ మనవాడే. ఇజ్రాయిల్ వాళ్లు ఎవరూ లేరు. ఇందులో ఎవరూ కూడ ఒక ఎకరం సేద్యం చేశారేమో చెప్పమనండి. ఈ సభలో నుండి ఒకర్ని తీసుకొని వెళ్లి వాళ్లు ఎవరైనా ఒక ఎకరం సేద్యం చేశారేమో చూపించమనండి. సేద్యం కాదు, అగ్రికల్చర్ కు సంబంధించి వాళ్లు కంపెనీని స్టార్ట్ చేశారా అంటే అది కూడ లేదు. ఎం .బి.ఏ. చదివారు. ఎం.బి.ఏ.కు వ్యవసాయానికి ఏమిటి సంబంధం? పోనీ పండిన పంటన ఇతర దేశాలకు ఎక్స్‌పోర్టు చేసుకోవడం కాని, వ్యాపారాలు కాని చేసుకోమనండి. పోనీ కొత్తగా టెక్నాలజీని తీసుకొని వచ్చారా? రీసెర్చ్ చేస్తున్నారా అంటే, అది కూడ కేవలం డ్రిప్ ఇరిగేషన్ మాత్రమే. 10 వేల ఎకరాలు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 3500 ఎకరాలు మాత్రమే అభివృద్ధి చేశారు. మరి ఎన్ని కోట్ల రూపాయల ప్రజా ధనం వృధా చేశారు? దానికేమి మంత్రిగారు సమాధానం చెప్పడం లేదు. దానికి సమాధానం చెప్పకుండా, వేరే విషయాలన్నీ చెపుతున్నారు. టెక్నాలజీ బ్రహ్మాండంగా ఉండవచ్చు . అయితే అది మన వాళ్లకు ఉపయోగపడుతున్నదా లేదా? రీసెర్చ్ ప్రాజెక్టు అంటున్నారు. ఇందులో ఉన్న రీసెర్చ్ ఏమిటో నాకయితే అర్థం కావడం లేదు. డ్రిప్ ఇరిగేషన్ అన్నారు. దానిని ఇప్పటికే మన రాష్ట్రంలో రైతులు ఉపయోగిస్తున్నారు. డ్రిప్ ఇరిగేషన్‌లో ట్రిప్లేన్స్ వేస్తున్నారా లేదా? ఇంతకు ముందు ఎక్కడా వాటిని వేయలేదా, ఈ కుప్పం ప్రాజెక్టులోనే వేస్తున్నారా? వాళ్లకు ఎక్స్‌పర్టైజ్ కూడ లేదు. ఇంజనీరింగ్, ఎం.బి.ఏ. చదివిన వాళ్లు. వాళ్లు వ్యవసాయం చేసిన వాళ్లు కూడ కాదు. వారికి ఏ రకంగా ఈ ప్రాజెక్టును అప్పజెప్పారు? రైతులకు టెక్కాలజీ అందించాలంటే మన దగ్గర ఇక్రిసాట్ లేదా? అగ్రికల్చర్ యూనివర్సిటీ లేదా? ప్రొఫెసర్లు లేరా? ఎన్.జి.ఓ.లు లేవా? ఈ సంస్థకే ఎందుకు ఇచ్చారండి? నేను అంటున్నాను ఈ విషయంలో ప్రభుత్వం ఫేవరిటిజమ్ చూపించి ఈ సంస్థకు ఈ ప్రాజెక్టును అప్పజెప్పారు. 1995 లో ప్రిపేర్ చేసి, ప్రిపేర్ చేశాక, ఈ సంస్థకు ఎట్లా హ్యాండోవర్ చేశారంటే, ప్రిపేర్ చేశాక దానిని రిజిస్టర్ చేశారు అనేది మా ఆరోపణ. ఈ సభలో చాల తక్కువ టైమ్ ఉంటుంది. మిమ్మల్ని కూడ మేము ఇబ్బంది పెట్టదలచుకోలేదు. ఇందులో గోల్‌మాల్ జరిగింది. ఈ సంస్థకు ఇవ్వవలసిన అవసరం లేదు. ఈ సంస్థకు ఎక్స్‌పర్టైజ్ లేదు. ఈ సంస్థకు ఎక్స్‌పర్టైజ్ లేదని ఈనాడు దినపత్రికలోనే వచ్చింది. .......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఇవన్నీ నేను చెపుతున్నవి కాదు, ఈనాడు దినపత్రికలోనే వచ్చింది. ఈనాడులో వ్రాసింది వాస్తవం కాదు, పత్రిక మా పార్టీకి వ్యతిరేకముయిందని చెప్పి మీరు ఖండిస్తారా , ఖండించండి. ఇవన్నీ చెప్పాలంటే కాల్ అటెన్షన్‌లో నాకు సమయం ఉండదు కాబట్టి నేను మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చేది -- ఇందులో డబ్బు దుర్వినియోగం అయింది, ప్రజా ధనం దుర్వినియోగం అయింది. ప్రజలు చెమటోడ్చి, పన్నులు కట్టి ఇచ్చిన డబ్బుని ప్రభుత్వం తన ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టి, తప్పు అయిదంటే, ప్రజలు క్షమించరు. కాబట్టి ఇందులో తప్పొప్పులు తెలియాలంటే, ఈ మతలబు అంతా, ఈ కుంభకోణం అంతా బయటకు రావాలంటే ఈ సభలో సమయం చాలదు కాబట్టి ఒక హౌజ్ కమిటీ వేయండి. అన్నీ స్టడీ చేద్దాం . మీరు మంచి చేస్తే మంచి చేశామంటాం .

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు ;– అధ్యక్షా .....

డా. ఎం .వి. మైసూరారెడ్డి :– అధ్యక్షా, కన్‌క్లూడ్ చేస్తున్నాను. సార్, మేము అంతా ట్రాన్స్‌పరెన్సీతో ఉన్నాం, మేము అన్నీ సంసిద్ధంగా చేస్తున్నాం, మమ్మల్ని నమ్మండి అంటే మేము నమ్మడానికి సిద్ధంగా లేము. మీ ట్రాన్స్‌పరెన్సీని ఋజువు

చేసుకోవాలంటే హౌజ్ కమిటీని వేయండి. పిల్ల కళ్లు మూసుకొని ప్రపంచం నన్ను గమనించడం లేదనుకొంటే కుదరదు, పత్రికల్లో కూడ వచ్చింది, ఇక్కడ కూడ మీరు కాంట్రడిక్టరీగా స్టేట్‌మెంట్ ఇచ్చారు, సభను తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయి, ఎక్స్‌పర్టైజ్ లేని కంపెనీకి ఎందుకు ఇచ్చారు? వీటన్నింటికి సమాధానం రావలసి ఉంది. సరైన సమాధానం రాలేదు కాబట్టి ఒక హౌజ్ కమిటీని వేయమని అడుగుతున్నాను.

DR. D. SIVARAM: Mr. Chairman, Sir, let me please clarify one or two points on this subject.. I am one of the Members of the Public Accounts Committee (PAC). When this Committee had visited Kuppam, it was very much satisfied over the implementation of Israil technology in agriculture. After having taken stock of the developments in Kuppam, the Committee had suggested certain measures. One of them was that the cost has to be brought down as the cost per acre is somewhat high. It had also stated that this technology is on the highest stage. The Committee had never stated that this experiment was failed. It was the most successful project. The Committee had further felt that this project has to be implemented through out the state with imported equipment. If you want the Committee's Report can be examined. Nothing more than that.

శ్రీ పి.గోవర్థన్ రెడ్డి : సార్ నేను కూడ పి.ఎ.సి.లో మెంబర్ని, నాకు కూడ అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ :- గోవర్థన్ రెడ్డిగారు.

శ్రీ పి. గోవర్థన్ రెడ్డి(మునుగోడు) :- సార్, కుప్పం ప్రాజెక్టు చాల బ్రహ్మాండంగా జరుగుతున్నది, మనమంతా కూడ డ్రై ఏరియా నుండి వచ్చిన వాళ్లం కాబట్టి, ఆ ప్రాజెక్టు పనితీరు చూస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో పి.ఎ.సి. కమిటీ తరఫున మేమంతా అక్కడకు వెళ్లడం జరిగింది. పోయిన తరువాత మమ్మల్ని అంతా ఆఫీసులో కూర్చోబెట్టి కలెక్టరు, ఇతర అదికారులు ఒక ఫిల్మ్ చూపిస్తూ, ఆ ప్రాజెక్టు విషయాలన్నీ మాకు చూపించారు.

ఉ.11.40

దానిలో క్లియర్‌గా ఏం చెప్పారంటే, farmers are not showing any interest in this project because the cost is very high. క్లియర్‌గా చెప్పారు. ఎందుకంటే, కాస్ట్ హైగా ఉంది. అది సామాన్యమైన రైతుకు అందుబాటులో లేదు. వారు పి.ఎ.సి.కి రిపోర్టు కూడా ఇచ్చారు. దాన్ని మైసూరారెడ్డి గారు చదివి వినిపించారు.

అదే కాకుండా ఇంకోచోటికి పోయాము. లక్షల రూపాయలు ఖర్చు పెట్టి 27 ఎకరాలు డ్రిప్ ఇరిగేషను చేశారు. దానిలో ఒకే రైతు 7 ఎకరాలకు ఉపయోగించుకుంటున్నాడు. ఎందుకు ఉపయోగించుకోవడం లేదని మిగతా రైతులను అడిగేము. దీని కంటే బెటరైన డ్రిప్ ఇరిగేషను మేము చేసుకుంటున్నామని, ఇది హై కాస్ట్ అని ఆ రైతులు చెప్పారు. అంతేకాక తక్కువ రిటర్న్

కూడా ఉందని అన్నారు. People are not showing any interest in that project. వాళ్లే చెప్పారు. దయచేసి, పి.ఎ.సి.కి చెప్పిన దానిని తప్పుదోవ పట్టించడం మంచిది కాదు. ప్రభుత్వానికి చెబుతున్నాను, డిఫికల్టీస్ ఏవైతే ఉన్నాయో వాటిని తొలగించుకుని, ప్రాపర్‌గా జరిగేట్లు చూడండి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, ఆ రోజు మీటింగు అయింది. మీటింగులో అందరం కలిసి ఎక్స్‌ప్లనేషను విన్నాం. తర్వాత డెమానిస్ట్రేషను ఉందని, మేము చూస్తామని చెప్పాక, అక్కడ జిల్లా కలెక్టర్ కృష్ణయ్య గారు, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టరు గారు, అందరు అధికారులు స్పాట్ దగ్గరకు వెళ్లాం. అక్కడ ఒక ట్యాంకు ఉంది. నీళ్లు కిందకు వెళ్లిపోకుండా ఉండాలని, ప్లాస్టిక్‌తో ఏర్పాటు చేసి పూలప్ చేసినది, తర్వాత ఆపరేషన్సు ప్రతీదీ చూశాము. మాకు అసిస్ట్ చేయడానికి ఇజ్రాయిల్ నుంచి వచ్చిన ఇంజనీర్సు మాతో మాకు జీతాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. అప్పుడు మేము వారితో అన్నాం, మీరు మా వాళ్లకు ట్రైనింగు ఇచ్చాక మీరు మీ జీతాలు, అడ్మినిస్ట్రేషను బర్డెను తగ్గించుకోవచ్చునని చెప్పాము. మా కమిటీ 3-4 గంటలపాటు తిరిగాము. ప్రతి ల్యాండులో ఆ విధానం చూశాము. కనెక్షన్సు కోసం అప్లయి చేసిన వాళ్లను కూడా చూశాము. అది రాకీ ప్లేస్. ప్రక్కన వెల్ కూడా చూశాము. నీళ్లు లేవందులో. ఇటువంటి పరిస్థితులలో నీళ్లను ఒకదగ్గరకు తీసుకువచ్చి, శ్టాగ్నేట్ చేసి, అలా శ్టాగ్నేట్ చేసిన నీళ్లను పంప్ చేసి, మెన్యూర్ కూడా నష్టం లేకుండా చేయడానికి పూల్ చేసిన నీళ్ల నుంచి కలపడం చూశాక అందరం శాటిస్‌ఫై అయ్యామని చెప్పడం జరిగింది.

తర్వాత ప్రెస్ కాన్ఫరెన్సు కూడా జరిగింది. ఛైర్మన్ సాంబశివరాజు గారు కూడా చెప్పారు, దీన్ని పొలిటికలైజ్ చేయకుండా, మంచి స్కీము అని అన్నారు. మినిట్సు కూడా రికార్డు చేయడం జరిగింది. ప్రెస్ కాన్ఫరెన్సు అయింది. తర్వాత మళ్లీ కలెక్టరు గారు తీసుకువచ్చాక, డిస్‌పర్స్ కావడం జరిగింది.

గోవర్ధనరెడ్డి గారు, నేను కూడా ఒక వెహికిల్‌లో వచ్చాం ఆ రోజు. శివరాం గారు ఫ్రంటులో కూర్చున్నారు. అప్పుడు నాకు డిశ్శాటిస్‌ఫై అయినట్లు ఏం చెప్పలేదు. ఇప్పుడు పొలిటికలైజ్ చేయడం మంచిది కాదు.

ఇది మంచి స్కీము. నేను కూడా రైతును. కొత్త ఎక్స్‌పీరియెన్సుగా ఫీలయ్యాను. ఒక చెరువులో ప్లాస్టిక్ పెట్టి నీళ్లు పట్టడం, మెన్యూర్ కలపడం వంటివి మేము తెలుసుకున్నాం. ఇది డెమానిస్ట్రేషను ప్రాజెక్టు. డెమాన్‌స్ట్రేషనుకు పై నుంచి వచ్చేరు కాబట్టి ఈ ప్రాబ్లెమ్సు వచ్చాయి. డొమెస్టిక్‌గా ఏ విధంగా ఉపయోగిస్తుందో తెలుసుకుంటే బాగుంటుంది. అందరం యాక్సెప్టెన్స్ తెలియజేశాం.

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు పి.ఎ.సి.లో ఉన్నవారు చెప్పారు. ఇందాక మైసూరారెడ్డి గారు ఒక పత్రిక ఉదహరించారు. నేను సమయాభావం వల్ల రెండు వాక్యాలు మాత్రమే చదువుతాను.

" కుప్పం నియోజకవర్గంలో చేపట్టిన ఇజ్రాయిల్ తరహా వ్యవసాయ విధానం చాలా బాగుందని పిఎసి ఛైర్మన్ సాంబశివరాజు గారు అభిప్రాయపడ్డారు. శుక్రవారం సాయంత్రం 9 మంది కమిటీ సభ్యులతో చెల్లిగానిపల్లె 2 కెఆర్ డెమో ప్రాజెక్టు ను సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇజ్రాయిల్ సాంకేతిక పరిజ్ఞానం వల్ల నీరు ఆదా కావడమే కాకుండా పంట దిగుబడి కూడా ఎక్కువ అవుతుందని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టవచ్చునని చెప్పారు."

డెమో ప్రాజెక్టు తరహాలో మిగతా రెండు మూడు స్టేజిలలోకి వెళ్ల లేదు. 2కెఆర్‌లో శ్ట్రాటజీ మార్చుకున్నాం. 2 కెఆర్‌లో వచ్చిన అనుభవంతో 3 కెఆర్ ప్రాజెక్టులోకి, ఎస్‌జీఎస్‌వై స్కీములోకి వెళ్లాం.

మైసూరారెడ్డి గారు చెబుతూ, కొన్ని వివరాలడిగేరు. మౌలిక సదుపాయాలు ఎందుకు తగ్గిపోయాయని. 565 లక్షలున్నది 540 లక్షలుకు ఎందుకు తగ్గిందని అడిగేరు. అంతకు ముందున్న ఎంఓయు ప్రకారంగా, చివరలో వాళ్లు వదలివేసినపుడు బుక్ వాల్యూ గవర్నమెంటు ఇవ్వాల్సివుందని ఆ విధంగా అందులో రాసి ఉంది. తర్వాత వాళ్లతో మాట్లాడి, అలా కుదరదు, ఉచితంగా వదలివేయాలని అంటే దానికి వాళ్లు అంగీకరించారు. అందువల్లనే 21 లేక 22 లక్షలు తగ్గించడం జరిగింది. అయితే టెక్నికల్ కన్సల్టెన్సీలో అప్పుడు ప్రస్తావించిన దానికన్నా ఎందుకు పెరిగిందన్నారు. ఎంఓయు ప్రకారం ఇవ్వవలసిన మొత్తానికి డాలర్సుకు రూపాయలకు ఎక్స్ఛేంజి రేటులో మార్పులు వస్తే, మీకు కూడా తెలుసు, కొన్ని అగ్రిమెంట్సు డీల్ చేసినపుడు అందులో ఫారెన్ కన్సల్టెన్సీస్ ఇన్‌వాల్వు అయినపుడు, ఎక్స్ఛేంజి ఫ్లక్ట్యువేషన్సును దృష్టిలో ఉంచుకుని చేస్తాము. ఇవ్వవలసిన పేమెంట్సు డిలే అయితే ఇంట్రెస్టు క్లాజు 2కెఆర్‌లో ఉంది. దీని మూలంగా అది పెరిగింది తప్ప దీనిలో ఏ విధమైన పొరబాటు కూడా జరగలేదని, ఎవరూ అనుమానించనవసరం లేదని చెబుతున్నాను. మీరన్నారు, ఎన్ని చెప్పినా నమ్మబోమని. మేము వాస్తవాలు మాకున్న సమాచారం మేరకు సభ ముందుంచడం మా ధర్మం. మీరు నమ్ముతారో నమ్మరో మీ ఇష్టం.

ఒక విషయం అడిగేరు, మారిషస్‌లో ఎందుకని. దీనిలో టాక్సు బెనిఫిట్సు కోసం BHC was registered by Israil Company at Maritius Foreign Investment Promotion Board. దీనికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి ఫారెన్ ఇన్‌వెస్టుమెంట్ ప్రమోషన్ బోర్డు నుంచి క్లియరెన్సు తీసుకుని చేస్తున్నాము. అవుటాఫ్ వేగా గాని, చట్ట వ్యతిరేకంగా గాని చేసిందేమీ లేదు.

ముఖ్యంగా కొంత మంది రైతులు రిలక్టెంట్‌గా ఉన్నారన్నారు. 2కెఆర్ ప్రాజెక్టులో మొత్తం గ్రాంటు కదా. జపాన్ రూ.6 కోట్లు . మిగతాది స్టేట్ గవర్నమెంటు ఇచ్చింది. అయితే కొంతమంది, వారు చెప్పినట్లు, ఏ కారణం వల్లనో దీనిని ఉపయోగించుకోలేదు. తర్వాత మిగతా రైతులు బెనిఫిట్సు పొందినపుడు, అయ్యో దీనిని ఉపయోగించుకోలేకపోయామే, లబ్ధి పొందలేకపోయామే అని బాధ పడ్డారు. అలాగే ఎస్‌జిఎస్‌పై ఈరోజు జరుగుతోంది. రైతులు దానిని ఉపయోగించుకోవాలని, లాభం పొందాలని స్పష్టంగా ముందుకు పోతున్నారు. కాని కొంతమంది 2కెఆర్‌లో పాల్గొన్నవారికిబ్యాంకులలో డెట్ బర్డెన్ తగ్గింది. ఇంకా లోగడ తీసుకున్న బకాయిలు ఉన్నాయి. దాని వల్ల డిలే జరుగుతోంది. ఇప్పుడు స్పీడ్‌గా ముందుకుపోవడానికి కార్యక్రమం జరుగుతోంది. ఒకవేళ దీనిలో బిహెచ్‌సి కంపెనీ కి ఏదైనా ఫేవర్ చేశామని మీరనుకుంటే, మీకు తెలిసిన కంపెనీలను పార్టిసిపేట్ చేయమనండి. ఈ ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. అదే టెరమ్సు మీద వాళ్లకు ఇద్దాం. అంతకన్న తక్కువ చేసే వాళ్లుంటే ప్రభుత్వం, వారికి సహకరిస్తుంది. తప్పనిసరిగా ముందుకు రమ్మనండి. We are for transparency.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

CHAIRMAN: We have discussed it sufficiently. Therefore, I don't think that we should discuss it further.
ఉ.11.50

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, నేనడిగిన ప్రశ్న ఏమిటంటే, కాల్ అటెన్షన్ నోటీసు ప్రకారం ఈ ప్రాజెక్టు వాళ్లకిచ్చింది మే 2000 కి అయిపోతుందని ఉంది. ఇప్పుడు మార్చి 2002లో ఉన్నాం. అంటే 2 సంవత్సరాలు దగ్గర దగ్గరగా అయిపోతోంది. వాళ్ల ఎకౌంట్సు ఫైనలైజు అయిపోతాయి. మూడు మాసాల క్రితం నవంబరులో అంకెలకు, వీటికి తేడా వచ్చింది. అంటే మీరు ఇష్టం వచ్చినట్లు అంకెలు తప్పులూ దిద్దుకుంటూ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

మంత్రి గారు సమాధానం చెప్పారు. ఈ కంపెనీ ఇండియాలో రిజిస్టరు అయింది. అన్నీ వాళ్లే భరాయిస్తారని అన్నారు. అంటే ఆ మహాబలేశ్వరరావు, అహోబిలరావు, ప్రభాకరరావు ఆ ఎంఓయులో ఎంటరైన వాళ్లు. ఎక్విప్‌మెంటు, టెక్నాలజీ అన్నీ వాళ్లే అన్ని చూసుకుంటారని అన్నారు. డాలర్ ఫ్లక్చ్యువేషన్సు అంటున్నారు. ఎట్లా వస్తుంది, ఇండియన్ కంపెనీకి డాలర్ కరెన్సీ ఫ్లక్చ్యుయేషను? మంత్రిగారు సమాధానం విరుద్ధంగా చెబుతున్నారు.

పిఏసికి ఇచ్చారు. అది మంచి టెక్నాలజీయే. కాదనడం లేదు. డబ్బు దుర్వినియోగం అయిందని అంటే మా ప్రశ్నకు సమాధానం చెప్పలేదు. పిఏసికి సబ్మిట్ చేసిన రిపోర్టులో వాళ్లు ఇచ్చారు. Investment per acre is very high. దానికి సమాధానం చెప్పమనండి. ఆయన పిఏసి లాస్ట్ పేరాగ్రాఫ్‌లో చెప్పినది చదవలేదా? పిఏసికి ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు ప్రకారం Investment per acre is very high. Hence replication on similar line is almost not possible. The maintenance of imported equipment is also a problem. Further, continuation of this kind of project is a difficult task.

వాళ్లు డ్రిప్ ఇరిగేషను మంచిది కాదా అంటే మంచిదంటున్నారు. మరి డ్రిప్ ఇరిగేషను మంచిది అయితే కాంట్రాక్టు అవార్డు మంచిదని సర్టిఫికెట్ ఇచ్చారా? పిఏసికి టెరమ్స్ ఆఫ్ రిఫరెన్సులో ఆ పాయింట్ ఉండదు. దానికి సమాధానం చెప్పడం లేదు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా ..

ఛైర్మన్ :- మీరడిగిన వాటికి మంత్రిగారు సమాధానం చెప్పారు. ప్రతిసారీ కావాలంటే కాదు. If you want to protest, stage a protest.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి :- అధ్యక్షా, కొన్న మెషినరీ కాస్టు ఎంత? మీరెంత పే చేశారు? నాకు తెలిసి 100 హెచ్‌పి రూ.40 లేక 50 లక్షలు. ఒక కోటీ 80 లక్షల రూపాయలు పే చేశారు. ఎంత పే చేశారు? ఎక్విప్‌మెంటు ఏమేమి కొన్నారు? 3.5 క్రోర్స్ మేము ఎక్స్‌పోర్టు చేశామని మంత్రి గారు చెప్పారు. డెమో ప్రాజెక్టులో ఎంత చేశారు? దానిలో గవర్నమెంటుకి డబ్బు ఇచ్చారా? మనం ఇన్‌వెస్టు చేసిన దానికి? క్లియర్‌గా అడిగేను. రైతు ఇచ్చిన దానికి మీరు చెబుతున్న ప్రికాషన్సుకి దగ్గర దగ్గర 8 సీజన్సుకి రూ. 2 కోట్లు లేక 2.5 కోట్లు వ్యత్యాసం ఉంది. ఆ డబ్బు ఎక్కడకు పోయింది?

మూడవది, 11 నవంబరు 2001లో కాల్ అటెన్షన్ మోషన్‌కు మంత్రిగారు ఇదే సమాధానం ఇచ్చారు. ఇప్పుడు ఈ 4 నెలలకు రూ.ఒక కోటీ 20 లక్షలు ఎక్కువ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌కి చూపిస్తున్నారు. వ్యత్యాసం ఎందుకు వచ్చింది ఈ 4 నెలల్లో? ఐపోయిన ప్రాజెక్టుకి రూ.ఒక కోటీ 20 లక్షలు ఎందుకు వస్తుంది?

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మా సభ్యులు అడిగిన దానికి ఒక చిన్న ఫాలో అప్. చిన్న క్లారిఫికేషను. అసలు రూ.12కోట్ల, 28 లక్షల, 39 వేల, 457 టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ లీజ్ రెంటల్స్ అని ఇచ్చారు. రూ.12 కోట్లకు పైగా ఉన్న ఈ వర్కు ఎలాట్ చేశారు. వీళ్లు చాలా గొప్ప వాళ్లని, ఇజ్రాయిల్ టెక్నాలజీ ఇక్కడకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని అన్నారు. మరి దీనికి టెండర్సు పిలిచారా? గ్లోబల్ టెండర్సు పిలిచారా? లేకపోతే ఇందాకా మంత్రి గారు చెప్పారు, మీ ఇష్టం వచ్చిన కంపెనీని చెప్పండి. వారికి ప్రాజెక్టు ఇస్తామని అన్నారు. What is this? Is the Government following some sort of norms and principles? వాళ్లకు ఇష్టం వచ్చిన పది మందికి ఇస్తారు. కాదంటే అపోజిషనుకు సంబంధించిన వాళ్లుంటే మీకు కూడా ఇస్తామంటారు. అంటే మీరు, మేము దోచుకుతిందామనా? ఒక పద్ధతంటూ ఉండాలి.

అధ్యక్షా, ప్రభుత్వం డబ్బు, ప్రజల డబ్బు. నీటిన్నింటికీ సంబంధించి ప్రతి రూపాయి కొన్ని పద్ధతుల ప్రకారం ఖర్చు చేయాలి. అలా జరగడం లేదన్నదే సమస్య. దీనికి సంబంధించి కాస్ట్ ఎఫెక్టివ్‌నెస్ లేదు. ఒక్కొక్క ఎకరానికి డ్రిప్ ఇరిగేషను తీసుకుంటే, కూరగాయలు పండించుకుంటే ఎకరానికి రూ.20 వేలు అవుతుంది. మామిడి చెట్లు వేసుకుంటే రూ.6 వేలవుతుంది. ఇది ఈ రోజునుంచి వచ్చింది కాదు. గత 20 సంవత్సరాల నుంచి డ్రిప్ టెక్నాలజీ ఉంది. కేంద్ర ప్రభుత్వం దీనికి 80 నుంచి 90 శాతం వరకూ సబ్సిడీలు ఇస్తోంది. డ్రిప్ సిస్టం మంచిదే. ఇది మా సభ్యుడు మొదటి మాటగానే చెప్పారు. దీనికి సంబంధించి వాటర్ కన్సర్వేషన్ ఉంటుంది, సేవింగ్సు ఉంటుంది, మంచిదే. కాని కేవలం టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ అని ఒక కంపెనీకి ఇజ్రాయిల్‌లో ఒక కోఆపరేటివ్ సంస్థకి, అది కూడా ఇండియన్సుకు సంబంధించి ముగ్గురు నలుగురిని ఇన్‌వాల్వు చేసి, వాళ్లకు మేము టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ఇస్తామని అంటున్నారు. ఫైన్. మాకు అభ్యంతరం లేదు. కాని ఇటువంటి కార్యక్రమం చేయడానికి రూ.12 కోట్లకు పైగా విలువ కలిగిన ట్రాన్స్‌ఫర్ అనే కార్యక్రమం అప్పజెప్పడానికి గ్లోబల్ టెండర్సు పిలిచారా లేదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఇజ్రాయిల్ టెక్నాలజీ గురించి అందరకూ తెలుసు. డ్రిప్ ఇరిగేషనుతో మనమూ చేస్తున్నాం, వాళ్లూ చేస్తున్నారు. అక్కడ కొన్ని ప్రాంతాలలో 700 మిల్లీమీటర్ల వర్షపాతం ఉంటే, కొన్ని ప్రాంతాలలో 50 మిల్లీమీటర్ల వర్షపాతమే ఉంది. దీనిని బేలన్సు చేసినపుడు ప్రతి ఒక్క వర్షపు బొట్టునూ సద్వినియోగం చేసుకుని, ఆ నీటిని కూడా రూట్స్ వద్ద వదలిపెట్టి, మేగ్జిమం యుటిలైజేషనుతో ఈ టెక్నాలజీ చేస్తున్నారు.

(డా.ఎం.వి. మైసూరారెడ్డి నుంచి అంతరాయం)

ఇండియాలో కూడానండీ. రన్నింగ్ కామెంటరీ వద్దు. నేర్చుకోవాలనే ఆలోచన వస్తే బాగుంటుంది. ఇజ్రాయిల్‌లో ఉంది. ఇండియాలో ఏ మేరకు చేస్తున్నారో ప్రపంచానికి తెలుసు. దాన్ని గురించి చర్చ అనవసరం.

ఈరోజు మన రాష్ట్రంలో కరువు కాటకాలతో దెబ్బ తింటున్నాం. ఇజ్రాయిల్‌లో 50 మిల్లీ మీటర్లు వర్షం పడే చోట కరువు లేకుండా సమర్థవంతంగా ప్రతి అంగుళం భూమిని ఉపయోగించుకుంటున్నారు. దీనికి కారణం వారు ఉపయోగించుకుంటున్న టెక్నాలజీ అని మీకు తెలియజేసుకుంటున్నాను. అక్కడి పరిస్థితిని బట్టి 'కీబుడ్స్' అని మొత్తం కమ్యూనిటీ ల్యాండును తీసుకుని, వంటతో సహా అందరూ కలిసి చేసుకుని వచ్చిన లాభాలను షేర్ చేసుకుంటారు. ఎన్నో సంవత్సరాలుగా సక్సెస్‌ఫుల్‌గా చేస్తున్నారు.

ఇంకొకటి, ' మెషావ్' అనే విధానం ఒకటి పెట్టుకున్నారు. ఎకనమిక్ బెనిఫిట్స్ షేరు చేసుకుని, కమ్యూనిటీ మొత్తం కలిసి చేసుకుంటారు. దీని ద్వారా చాలా ఫలితాలు సాధించారు. ఇది మన నోటీసుకు వస్తే, గ్లోబల్ టెండర్సు అంటున్నారు. 12 లక్షల రూపాయలకు ఎవరొస్తారో నాకు అర్థం కాదు. మన నోటీసుకు వచ్చినపుడు టీముని పంపించాం. 1996లో గోయల్ గారిని, రూరల్ డెవలప్‌మెంటు డైరెక్టరును, డిపిఎపి ప్రాజెక్టు డైరెక్టరును, డిఆర్‌డిఎ చిత్తూరును, అప్పటి ఎమ్మెల్యే కేశవ్‌ను పంపించాము. దీని ద్వారా ఎంతవరకూ చేయగలుగుతామని ఆలోచించాము. ఒక పైలట్ ప్రాజెక్టు చేయాలని ప్రారంభించాము.
మ.12.00

వారు ఒక రిపోర్టు ఇచ్చారు . ఆ రిపోర్టును బేస్ చేసుకుని ఈ బిహెచ్ ఎస్ కంపెనీతో ఒక అవగాహనకు రావాలని అనుకున్నాము . వాళ్లు ఇంటరెస్ట్ చూపించారు . ఆ విధంగా 1988 లో ఆ కంపెనీ స్టార్ట్ చేశారు . కోపరేటివ్ ఆర్గనైజేషన్ క్రింద ఇంతకుముందు చెప్పినట్లు ప్రపంచవ్యాప్తంగా కొన్ని బ్రాంచ్‌లు పెట్టుకున్నారు . చైనా, కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, దక్షిణ అమెరికా, ఆఫ్రికా ఆ విధంగా ప్రపంచవ్యాప్తంగా 60 దేశాలలో బ్రాంచ్‌లు పెట్టుకుని ఈ విధంగా ఆపరేట్ చేసే పరిస్థితికి వచ్చారు . వారితో మాట్లాడి ఈ అవగాహనకు రావడం జరిగింది . ఆగ్రో ఇండియా కంపెని ఫ్లోట్ చేసి

వరల్డ్‌వైడ్ బ్రాంచీలు పెట్టుకోవాలంటే, ట్యాక్స్ బెనిఫిట్స్, వారికి అనుకూలంగా ఉండేవిధంగా వారికి అనుకూలంగా ఉండేచోట ప్రారంభిస్తారు . ఆ విధంగానే బి హెచ్ సిని ప్రారంభించడం జరిగింది . టెక్నాలజీ వాళ్లే చేస్తారు . ఈ కంపెని పెట్టిన తరువాత ఓవరాల్‌గా మనం పీస్‌మీల్ క్రింద ఖర్చుచేసింది ఎంత అన్నప్పుడు, ప్రాజెక్టు పెట్టినప్పుడు డెమో ప్రాజెక్టు క్రింద మాట్లాడుతున్నాము . ఇక్రిశాట్ ఎంత ఖర్చు పెడుతున్నారు రీసెర్చ్‌మీద ? వారికి ఎంత బెనిఫిట్ వస్తుంది అన్నప్పుడు రీసెర్చ్ ప్రాజెక్టుకు చాలా ఎక్కువ ఖర్చవుతుంది . డెమో ప్రాజెక్టుకు కూడా ఎక్కువ అవుతుంది . దీనిని ఫేజ్డు మానర్‌లో తీసుకుని పోదామని అనుకున్నాము . మొదటి ఫేజులో 200 ఎకరాల స్థలం ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాకపోతే, నా నియోజకవర్గంలో 80 శాతం తెలుగుదేశం పార్టీకే వోటుచేశారు . మొదటి నుండీ అదేవిధంగా వస్తున్నది . ఇది రాజకీయాలకు మాట్లాడడం లేదు . నేను డెవలప్‌మెంటు తప్ప ఇంకొకటి మాట్లాడడంలేదు . 200 ఎకరాల గురించి ఏ రైతులను అడిగినా ముందుకు రాకపోతే ఫస్ట్‌ఫేజ్‌లో ఎందుకూ పనికిరాని ల్యాండ్ 200 ఎకరాల సెలైన్ ల్యాండ్ తీసుకుని అక్కడకు రమ్మని అన్నాము . కానీ ఇజ్రాయిల్ వారు బౌండరీస్ మార్చివేసి, కోపరేటివ్ సంస్థ కాబట్టి వాటర్ అంతా యూనిఫాంగా స్ప్రెడ్ కావాలనీ, స్ప్రింకిల్, డ్రిప్ ఇరిగేషన్‌కు కలిపి అన్ని బౌండరీస్ తీసివేశారు . ఆ విధంగా ఆ ప్రాజెక్టు ప్రారంభమయింది . రెండవ ప్రాజెక్టు వచ్చింది మనకు కొన్ని అనుభవాలు వచ్చాయి. బోర్స్ తీసుకుని బౌండరీస్ మార్చకుండా ఈ డ్రిప్ ఇరిగేషన్ ప్రారంభించాము . మూడవ ప్రాజెక్టును పూర్తిగా బ్యాంకబుల్ ప్రాజెక్టుగా చేశాము . బ్యాంకులను రిక్వెస్ట్ చేసి మీరు డబ్బులు ఇవ్వండి మేము సబ్సిడీ ఇస్తామని చెప్పి చేయడం జరిగింది . ఈ విధంగా చూస్తే మొదటి ఫేజుకు రు 8 కోట్ల 27 లక్షలు, రెండవఫేజుకు రు 18 కోట్ల 57 లక్షలు, మూడవ ఫేజుకు రు 46 కోట్ల 50 లక్షలు మొత్తం కలిసి రు 73 కోట్ల 63 లక్షలు మొత్తం మూడు ఫేజులకు అయింది . దీనికి మన గవర్నమెంట్ రు 24 కోట్ల 58 లక్షలు ఖర్చుచేయడానికి ముందుకువచ్చాము . జె . ఎ సి . ఎ . జపాన్ ఎయిడ్ పూర్తి గ్రాంటు క్రింద రు 6 కోట్లు ఇచ్చారు . భారతప్రభుత్వం రు 11 కోట్ల 25 లక్షలు, బ్యాంకులు, రైతుల అసోసియేషన్ వారి కంట్రిబ్యూషన్ చూస్తే రు 30 కోట్ల 25 లక్షలు వచ్చింది . మనం పెట్టిన డబ్బులు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మెషినరీ రు 12 కోట్ల 53 లక్షలు పెట్టాము . కన్సల్టెన్సీ క్రింద ట్రాన్స్‌ఫర్ ఆఫ్ టెక్నాలజీకి రు. 12 కోట్లు ఖర్చుచేశాము . మొత్తం ప్రాజెక్టు జె ఎ సి ఎ క్రింద రు 6 కోట్లు ఉచితంగా వచ్చింది . ఫుడ్ ఫాం క్రింద భారతప్రభుత్వం ఇండస్ట్రియల్ ఎస్టేటు క్రింద తీసుకుని రు 9 కోట్ల 67 లక్షలు ఇచ్చారు . హెచ్ జె ఎఫ్ ఐ రు 11 కోట్ల 75 లక్షలు , ప్రాసెసింగ్ యూనిట్ కుప్పం రు 5 కోట్లు ఇన్వెస్టిమెంట్ వచ్చింది . కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మూడు నాలుగు ప్రాజెక్టులు ప్రారంభించాము . మొదటి ప్రాజెక్టు కుప్పం ప్రాజెక్టు, చిత్తూరు మ్యాంగో, సెకండ్ సీ ఫుడ్ క్రింద ప్రాన్స్‌కు ఇచ్చాము . విజయవాడ వద్ద ఫ్రూట్స్‌కు ఇచ్చాము . వారు ఇవన్నీ తయారుచేసిన తరువాత నేను ప్రాజెక్టు తయారుచేయమంటే, ఈ ప్రాజెక్టు తీసుకుని దేశంలో ఇంతవరకు బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్‌లో, ఫార్వర్డ్ ఇంటిగ్రేషన్ చేయడానికి రు 25 కోట్లు ఇమీడియట్‌గా శాంక్షన్ చేస్తామని తరువాత బోర్డు మీటింగులో శాంక్షన్ చేశారు . They are searching for this type of projects all over the country. అది చేసిన తరువాత ఇమీడియట్‌గా ఇది ఇచ్చారు . ఈ విధంగా ఇప్పటివరకు మొత్తం రు 57 కోట్ల 43 లక్షలు ఇప్పటివరకు మనకు దీనివలన గవర్నమెంట ఆఫ్ ఇండియా, ఇతర ఆర్గనైజేషన్స్ నుండి వచ్చాయి . దీనివలన కుప్పం నియోజకవర్గంలో సైడ్ ఎఫెక్ట్స్ వచ్చాయి . ల్యాండ్ వాల్యూ బ్రహ్మాండంగా పెరిగింది . 10 వేల ఎకరాలు ముందు ఈ విధంగా జరిగిన తరువాత భూమి అమ్మడం తగ్గి, ల్యాండ్ వాల్యూ పెరిగింది . సెరి కల్చర్‌కు ఎక్కడ గానీ ఎంత డబ్బు ఖర్చు చేశారు, దానికి ఎంత వచ్చింది అనేది కాకుండా ఓవరాల్‌గా ఇన్‌ఫ్యాక్ట్స్ గుర్తుచేశారు . కుప్పం ఏరియా సెరికల్చర్ చూస్తే ఒకప్పుడు 45 కె.జిలు ఉండే కుప్పం యావరేజ్ ఇన్ బయో వోల్టిన్ ఈరోజు 81 . 20, జిల్లా యావరేజ్ 44 . 50, ఎ . పి యావరేజ్ 43, కర్ణాటక యావరేజ్ 42, నేషనల్ యావరేజ్ 40, ఇంటర్నేషనల్ యావరేజ్ 65, ఈ రోజు కుప్పం 81 ఉంది . ఇంటర్నేషనల్ యావరేజ్ కంటే ఎక్కువ కుప్పంలో తేగలిగాము అంటే డ్రిప్ ఇరిగేషన్‌లో అక్కడ ఉండే సెరికల్చర్‌లో ఏదయితే చైనాకంటే యావరేజ్ ఈల్డ్ కుప్పంలో ఎక్కువ ఉందని ప్రతి ఒక్కరూ అప్రిషియేట్ చేసే పరిస్థితికి వచ్చారు . దీనివలన సైడ్ ఎఫెక్ట్స్ ఒకసారి చూస్తే ఒకప్పుడు ఎస్యూర్డ్ ఇరిగేషన్ ల్యాండ్ 34 వేల ఎకరాలు ఉంటే,

ఈరోజు 83 వేల ఎకరాలకు కుప్పంలో పెరిగింది . స్టేట్ సెరికల్చర్ 5 వేల ఎకరాలుంటే, 14,952 ఎకరాలకు పెరిగింది.హార్టీ కల్చర్ 3,732 ఎకరాలుంటే 8,936 ఎకరాలకు పెరిగింది. ఫ్లోరి కల్చర్ 100 ఎకరాలుంటే 3,186 ఎకరాలకు పెరిగింది. ఈవిధంగా, విపరీతంగా ఏ క్రాప్స్ ఉన్నాయో అవన్నీకూడా ముందుకు ప్రకారంగా ఇంట్రస్ట్ చూపే పరిస్థితికి వచ్చారు. ఈనాడు బయటి వారందరూ అప్రిషియేట్ చేశారు. ఈనాడు రైతులు ఎంతో ఆనందంగా అన్నీ వేశాము, బ్రహ్మాండంగా క్రాప్స్ వేస్తున్నాము, వేము ఎక్స్‌పోర్ట్ చేస్తున్నాము. మా పిల్లలను బాగా చదివిస్తున్నామని వారు చెప్పారు.ఈనాడు కేంద్రం నుండి ఇస్రాయిల్ వ్యవసాయం దేశ వ్యాప్తంగా అమలుచేయాలని కేంద్ర మంత్రి దేవేంద్ర ప్రధాన్ చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రయోగాత్మకంగా అమలవుతున్న ఆధునికి ఇస్రాయిల్ తరహా వ్యవసాయ విధానాలను దేశంలో ఇతర ప్రాంతాలకు విస్తరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. వారు స్వయంగా యాక్సెప్ట్ చేశారు. అదేవిధంగా ఈనాడు పిఎసి విషయం చాలా స్పష్టంగా వారు మాట్లాడుతూ, అప్రిషియేట్ చేసి ఇది చాలా బాగుంటుందిఅని వారన్నారు. వారు చూపించింది కొన్ని కాన్‌స్టెన్‌టివ్ అందులో పాజిటివ్ పాయింట్స్ 8. కాన్‌స్టెంట్‌గా నాలుగు చెప్పడం జరిగింది. వారు కాన్‌స్టెంట్ చదివారు. పాజిటివ్ పాయింట్స్ చదవలేదు. దానిలో చాలా స్పష్టంగా ఒకటి, రెండే కాదు. With the limited water, more area could be irrigated. This helped in conserving water and optimum utilisation of available water. Due to fertilisation, principle is observed that fertilisers are not wasted. The traditional way of application of fertilisers wastes quite a lot of fertiliser and encourages weed growth. The productivity of various crops is very high compared to the productivity recorded in any farmer field in the area. In some crops, national high yeields also recorded. Due to development of intensive cultiavation, crops harvest throughout the year, which has fecilitated the continuous income generation. There is also large scale employment generation in the area. The Project has helped in testing new crops and also created avenues for export market.

మ.12.10

SRI N. CHANDRABABU NAIDU: On-farming cultivation like processing, storage etc., were also developed. The gross revenue generated in the project is quite high. However, the net revenue after deduction of labour charges etc., is average. The follow-up action ఇవన్నీ చెప్పి, పాజిటివ్ పాయింట్స్ చెప్పారు. దాని తరువాత మేము కొన్ని నిర్ణయాలను తీసుకుని, ఇవన్నీ అప్రూవ్ చేసాము. పైలట్ ప్రాజెక్ట్ రు.24.00 కోట్లలో రు.12.00 కోట్లు ఇస్తే, ఈ విధంగా ప్రతి ఒక్కరూ చెప్పే పరిస్థితి వచ్చినపుడు, ఇటీవలి కాలంలో చూస్తే, ఎం.ఎస్. విశ్వనాధన్ గారు ఫౌండేషన్ నుంచి The Chairman, while appreciating the achievements of the Kuppam Farm by the Government of Andhra Pradesh with the Israeli experts requested them to extend their support to Tamil Nadu for setting up of Demo demonstration cum training centres in Changalpat district in Tamil Nadu. అంటే మీ కంటె కూడా స్వామినాధన్ గారు He is an expert and authority on green revolution. అటువంటి వ్యక్తి అప్రీషియేట్ చేసే పరిస్థితి వస్తే, ఏ విధంగా వుందో ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

(ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు)

ఈ రోజు ఈ విధంగా అన్నీ మాట్లాడుతున్నాము. The Karnataka Government by seeing this project. వారిని చూస్తే, ఇటీవల జూన్ 30,2001 నాడు ఒక లెటర్ వ్రాసారు. Sri Ashfran, M.D., BHC Agro (India) Ltd. వ్రాసింది కర్ణాటకలో విశ్వనాధన్, అడిషనల్ చీఫ్ సెక్రటరీ అండ్ డవలప్‌మెంట్ కమీషనర్. ఆయన వ్రాస్తూ This has reference to the presentation made by you and Mr. V. Praveen Rao at Bangalore to our Hon/ble Minister for Agriculture and others on the Integrated Development Project at Karnataka and also to my visit to Kuppam a few weeks ago. We are indeed, thankful for your visit to Bangalore on 29th June, 2001 when we discussed the possibility of BHC Agro (India) Ltd collaborating with the Government of Karnataka and its agencies and development of agriculture in the State, particularly, in the rain-fed areas. In pursuance of this, we would like BHC Agro (India) Ltd to collaborate with the State Government in the following areas. Development and management of commercial demonstration farms

involving agro and involving growth of high value crop with the help of aried crop production modeled on the lines of Israeli water users efficient agriculture practices and modern infrastructure. To carry out a detailed survey in collaboration with KAPUC for the provision of expensive agronomic and technical guidance in selected area crops to farmers, particularly, in Kolar and Bijapur districts for improving farm productivity and quality of the agriculture produce and also to identify the agriculture requirements to achieve effective onward integration of farm produce through marketing channels both domestic and international for long-term sustainable benefits to the farmers with the objective of developing of dynamic contracting farming modeled which would be applied to several crops and also other areas of the State in future. To define the elements of holistic approach to water shed development integrating the agriculture component to utilise harvesting rain water resource in the most productive manner on a water shed basis. In this, the first step would be to arrange a discussion among the representatives of BHC Agro (India) Ltd., Kuppam, Tehel Engineering Company, Israel and the Government of Karnataka at the earliest to work on the broad modalities of co-operation to achieve the above task. ఇక్కడ నుంచి మహారాష్ట్ర అయితే ఒక లెటర్ వ్రాసారు. మహారాష్ట్ర అయితే The attention of P.V. Praveen Rao. This has reference to the presentation by Dr. Rao to us on 23rd April, 2001 in Mumbai and thereafter our visit to Integrated Agriculture Development Project at Kuppam on 10th and 11th May, 2001. Further, with regard to your discussion on 22nd June, 2001 at Mantralaya, Mumbai on the feasibility he would like to take at the responsibility of implementation and management of the Integrated Agriculture Development Pilot Project at Julias and Latur on 300 acres in each farmer's fields Kuppam model technology and irrigation system. This is where Maharastra. అధ్యక్షా, ఈ రోజు ఆల్ ఓవర్ ది ఇండియా స్టేట్ గవర్నమెంట్స్ వస్తున్నాయి. ఒకప్పుడు అయితే ఈ ప్రాజక్ట్‌లను స్టడీ చేయడానికి దిగ్విజయ్ సింగ్ తిరుపతి దాకా వచ్చినపుడు కాంగ్రెస్ వారు గొడవ చేస్తే, వారు రాకుండా తిరిగి వెనక్కు పోయిన పరిస్థితి వుంది. ఆయన ఓపెన్‌గానే చెప్పారు. He wanted to study the project. అదే మాదిరిగా నిన్ననే కుప్పంలో ఒక మీటింగ్ వుంటే, బాలయోగి గారు చనిపోయిన సందర్భంలో క్యాన్సిల్ చేసుకున్నాము. 10వ తారీఖు నాడు ఒక మీటింగ్ వుంటే, ఆ మీటింగ్‌కు కర్ణాటక సి.ఎం. గారు వచ్చి పర్టిక్యులర్‌గా నేను ఇజ్రాయిల్ టెక్నాలజీ ప్రాజక్ట్ చూస్తానని అడిగారు. ఫీల్డ్ విజిట్ కావాలని కర్ణాటక సి.ఎం.గారు కోరుకునే పరిస్థితి వచ్చింది.

ఏ పైలట్ ప్రాజక్ట్ అయినా, ఏ డెమో ప్రాజక్ట్ అయినా ఒకదానికే కన్‌ఫైన్ కావడం కరెక్ట్ కాదు. దాని ఇంప్లికేషన్లు కాని, బెనిఫిట్లు కాని, లాంగ్ టెర్మ్‌లో ఎక్కువగా వుంటాయి. ఓవరాల్‌గా ఇంపాక్ట్ వుంటుందే తప్ప ఒక దానికే కాదు. రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ అడిగారు, మేము ఈ రోజు డ్రిప్ ఇరిగేషన్‌కు వ్యతిరేకం కాదని అన్నారు. చాలా జిల్లాలలో, నిన్న కూడా మనం ఇచ్చాము. డ్రిప్ ఇరిగేషన్‌కు మనం అనేక మోడల్స్‌ను వర్కవుట్ చేస్తున్నాము. ఇది ఏ విధంగా ఇచ్చారు, గ్లోబల్ టెండర్స్‌ను ఎందుకు పిలవ లేదని అన్నారు. రాజకీయాలు ఏ విధంగా వస్తాయనే ఉద్దేశ్యంతో ఆలోచించుకోవలసిన అవసరం వుంది. గ్లోబల్ టెండర్స్ పిలిస్తే వచ్చేవారు ఎవరూ వుండరు. ఇది ఒక కంపెనీ ఇజ్రాయిల్‌లో వుంది కాబట్టి మనం అక్కడకు ఒక టీమ్‌ను పంపించాము. ఆ టీమ్ అక్కడకు వెళ్లి, చూసిన తరువాత కన్‌విన్స్ అయ్యారు, జెన్యూయిన్‌గా వుందని ఒప్పుకున్నారు.

నిన్న కూడా సైమన్ పెరస్ట్ అని ఒకప్పుడు ప్రైమ్ మినిస్టర్, ఇప్పుడు డెప్యూటీ ప్రైమ్ మినిస్టర్ – ఆయనను నేను బెంగుళూరులో కలిసినపుడు రిక్వస్ట్ చేసాను. నేను రిక్వస్ట్ చేస్తే, ఆయన చెప్పింది 'మేము పూర్తిగా సహకరిస్తాము, ఈసారి పూర్తిగా చూడలేకపోతున్నాను, ఫారిన్ డైరక్ట్ ఇన్‌వెస్ట్‌మెంట్స్‌కు ఎక్స్‌పోర్ట్స్ పెట్టగలిగితే నేను అది కూడా పంపిస్తానని' ఆయన హామీ ఇచ్చారు. ఆ మేరకు ఒక టీమ్ నెక్స్ట్ మంత్‌లో వస్తుంది. ఆ విధంగా కుప్పంలో ఒకప్పుడు ఏ ఇండస్ట్రీ లేని పరిస్థితి నుంచి ఈనాడు అనేక ఇండస్ట్రీస్ – ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్ వస్తున్నాయి, ఇంకా అనేక ఇండస్ట్రీస్ వచ్చే అవకాశం వుంది. కర్ణాటక వారు తుమ్కూర్ పోలార్‌లో ఆల్‌రెడీ ఈ ప్రాజక్ట్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నారు.

ఆ విధంగా వారు ఇంప్లిమెంట్ చేసి ముందుకు పోతూంటే, ఈ రోజు మనమందరమూ ఆలోచించవలసింది, ఏమైనా చిన్న చిన్న అవకతవకలు వుంటే, డెఫినెట్‌గా యాక్షన్ తీసుకుంటాము. అయితే గోవర్ధన్ రెడ్డిగారు ఒక మాట చెప్పారు, కిరణ్ కుమార్

రెడ్డి గారు ఒక మాట చెప్పారు. గోవర్ధన్ రెడ్డి గారు డెమో-1 లో 100 % సబ్సిడీ ఇస్తేనే, ఎవరూ ముందుకు రారని అంటున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ అక్కడ కొంత మంది ముందుకు వచ్చినా వారికి ఇవ్వకుండా ఎవరికో ఇచ్చారని అంటున్నారు. ఈ రెండూ కూడా కాంట్రాడిక్టరీగా వున్నాయి. కాని మెరిట్ ప్రకారం ముందుకు పోవాలని మనం అనుకుంటున్నాము. 10,000 ఎకరాలలో ఫేజ్ 1, ఫేజ్ 2, ఫేజ్ 3 మొత్తం ఇంప్లిమెంట్ చేయాలని అనుకుంటున్నాము. మొన్న అయితే కేంద్రం నుంచి రూరల్ డవలప్‌మెంట్ మినిస్టర్ పాటిల్ గారు ఒక వ్యక్తిని తీసుకొచ్చారు.

మనం ఏదైతే మాట్లాడుకుంటున్నామో, పెట్రోలియం సబ్‌స్టిట్యూట్ క్రింద విత్తనాలు కాని వేరేవి కాని, పెద్ద ఎత్తున పెట్టడం కోసం, అమెరికా వారు చేసారు, బ్రెజిల్ వారు చేసారు, మేము కూడా చేస్తామని ముందుకు వచ్చారు. 1.5 మిలియన్ హెక్టార్లలో వారు ఇవన్నీ పెట్టడానికి ముందుకు వచ్చారు. నేను అప్పుడు కూడా చెప్పాను, బాగుంది, ఆ టెక్నాలజీ రిపోర్ట్ ఇవ్వండి, మేము క్యాబినెట్ సబ్ కమిటీ వేసాము, రేపో, ఎల్లుండో మీతో మాట్లాడతామని అన్నాము. 1.5 మిలియన్ హెక్టార్లు అంటే, సుమారు 40 లక్షల ఎకరాలలో ఇది పెట్టడానికి అవకాశం వుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు కూడా ఒప్పుకున్నారు. షుగర్ కేన్ కాని, మెయిజ్ కాని రా మెటీరియల్‌గా ఉపయోగించుకునే అవకాశం వున్నపుడు మేము చాలా హాపీగా ఫీల్ అయ్యాము.

కొన్ని కొన్ని డెమో ప్రాజక్ట్‌లను మీరు ఏ విధంగా ఇచ్చారు, ఎట్లా ఇచ్చారు, ఏ విధంగా చేస్తున్నారని అంటే, మనం కూడా కొన్ని ప్రొసీజర్స్‌ను ఫాలో అయ్యాము. కాని ఈ రోజు ప్రొసీజర్స్ కోసమే మొత్తం అడ్మినిస్ట్రేషన్ పనిచేయాలంటే, అది కరెక్ట్ కాదు. ఎందుకంటే, ఈ ప్రాజక్ట్‌కు ఎవరూ లేనపుడు, ఒక్క ఇజ్రాయిల్‌లో బాగా జరుగుతోందని అనుకున్నపుడు మన వారిని ఒక టీమ్‌గా పంపించి, అన్ని ప్రొసీజర్స్ ఫాలో అయి ఇది చేసాము. మీరు ఏమైనా హెల్ప్ చేయాలనుకుంటే మీరు చెప్పండి, మీరు చెప్పిన పాయింట్స్‌లో పాజిటివ్ వాటిని అన్నీ తీసుకుంటాము. కరెక్ట్ మెజర్స్ తీసుకుంటాము. వాటిలో తప్పులుంటే కరెక్ట్ చేస్తాము. ఇప్పటికే ప్రాజక్ట్‌లో చాలా ఇంప్రూవ్‌మెంట్స్ తీసుకొచ్చాము, ఇంకా ఇంప్రూవ్‌మెంట్స్ తీసుకొద్దాము.

ఈ రోజు రాష్ట్రంలో ఇంకా 3 ప్రాంతాలలో ఈ ప్రాజక్ట్‌లు కావాలని ముందుకు వస్తున్నారు. మహబూబ్ నగర్, రంగారెడ్డి, విజయనగరం జిల్లాలలో ఈ ప్రాజక్ట్ కావాలని ముందుకు వచ్చారు, అవి కూడా డెమోస్ స్టార్ట్ చేస్తున్నాము. ఈ రోజు అసెంబ్లీలో చూస్తే, ప్రతి ఒక్క ఎం.ఎల్.ఎ. మా నియోజక వర్గంలో పెట్టాలని అడిగే పరిస్థితికి వచ్చారు. That is the strength of the project. ఈ రోజు డెమో స్టార్ట్ అయింది, ఆ డెమోస్‌ను ప్రాక్టికల్‌గా చేస్తున్నాము. 6 సంవత్సరాలైంది. 5, 6 సంవత్సరాలలో మనం కూడా ఇండియాకు కావలసిన పరిస్థితులను అవగాహన చేసుకుని, లోకల్ కండిషన్స్‌ను స్ట్రీమ్‌లైన్ చేసుకుంటాము. ఒక్క డ్రిప్ ఇరిగేషన్ గురించే మాట్లాడుతున్నారు. ఒక్క డ్రిప్ ఇరిగేషన్ అయితే ఇంత ప్రొడక్టివిటీ వచ్చే పరిస్థితే లేదు.
మ.12.20

డ్రిప్ ఇరిగేషన్ ఉంది. ఎక్స్‌టెన్షన్ ఉంది. మాడ్రనైజేషన్ ఉంది. అన్నీ కలిపి ఇందులో చేశారుతప్ప ఒక్కటే కాదని తెలియచేస్తున్నాను. టెక్నాలజీని ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు ఇంటర్‌ప్రీట్ చేసుకోవచ్చు. ఈనాడు సాఫ్ట్‌వేర్ ఉంది. ఇంటర్‌నెట్ ఉంది. సాఫ్ట్‌వెర్ ఏముంది, కంప్యూటర్ ఏముందని అంటే దాని సమాధానం లేదు. దటీజ్ ది ప్రొడక్షన్ ఆఫ్‌ది టెక్నాలజి. అటువంటి టెక్నాలజీని ఉపయోగించుకొని ముందుకు పోవాలి. నేను ప్రగాఢంగా విశ్వసించేది అభివృద్ధిని. దానినే కాంక్షిస్తున్నాను. అందుకు నా నియోజకవర్గంలో కూడా ప్రజల భాగస్వామ్యంతో ఇవన్నీ చేశాముతప్ప ఇంకొకటి కాదు. ఆ విధంగా నేను అభివృద్ధిని కాంక్షిస్తున్నాను. ఆ విధంగా ప్రజలందరిని ఇన్‌వాల్వ్ చేసి ఎన్నో కార్యక్రమాలు అక్కడ చేశాము. ఈనాడు రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా వాటర్ స్కీమ్స్‌అన్నీ కూడా త్రాగు నీటి సంఘాలు పెట్టుకొని అక్కడుండే మహిళలు వారే అరేంజ్ చేసుకునే పరిస్థితికి వచ్చారు. ఆ విధంగా కుప్పంలోచేయగలిగాము. ఆ విధంగా ఎన్నో కార్యక్రమాలు చేశాము. అవన్నీ ఫలితాలు ఇస్తున్నాయి. అటువంటి కార్య క్రమాలకు ముందుకు రావాలి.

ఒకప్పుడు చాలా బ్యాక్‌వర్డ్‌గా ఉన్న నియోజకవర్గాలకుపర్‌క్యాపిటా ఇన్‌కమ్ పెరిగింది. రెవెన్యూ స్టాండర్డ్స్ పెరిగాయి. అదేవిధంగా, చాలా వరకూ ఆర్థికంగా ముందుకుపోయారు. ఉపాధి పెరిగింది. ఈ విధంగా చేయడంకోసం చేశాముతప్ప ఇంకోటి కాదు. దయచేసి వారిని తమ ద్వారా కోరేదేమంటే, ఇటువంటివి కాంట్రావర్సీచేసి లేనిపోని ఒక హౌజ్ కమిటినివేయించి ఆ ప్రాజెక్ట్‌లోనేదో జరిగిపోయిందనే అనుమానం క్రియేట్ చేసి అభివృద్ధిని అడ్డుకోవద్దని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: The discussion on the second item under Rule 74 is over. The matters under rule 304 are postponed.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ప్రొటెస్ట్ చేయాలి, ఇంకేమీ మాట్లాడడానికి అవకాశం లేదంటే ప్రొటెస్టే చేస్తాము...

Chairman: I have given you plenty of time.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ప్రొటెస్ట్ ఏమిటో చెప్పండి, దానికే అవకాశం ఇస్తామని అంటే ప్రొటెస్టే చెబుతాము. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, అభివృద్ధి చేసే కార్యక్రమాలు బాగా చేయడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. దానికి అడ్డు రావద్దు. వీలయినంతవరకూ ప్రోత్సహించె మాటలు నాలుగైదుమాట్లాడితే సంతోషమని అన్నారు. ఆయన మాట్లాడుతూ, ఇథైల్ ఆల్కాహాల్ ప్రొడక్షన్ గురించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నారన్నారు. పోయిన నెలలో గవర్నర్ అడ్రస్‌కి ధన్యవాదాలు చెప్పేవిషయంలో మాట్లాడుతూ, నేను ఈ ప్రభుత్వానికి సలహా ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించి తమిళనాడులో ఒక టీమ్ పోయిన సంవత్సరం బ్రెజిల్‌కి వెళ్లి చూసి వచ్చింది. అక్కడ ఇథైల్, ఆల్కాహాల్ ప్రొడక్షన్ విషయంలో 24 శాతం పెట్రోల్, డీజిల్‌లో కలుపుతున్నారు. మన రాష్ట్రం ఈ కార్యక్రమాన్ని బాగా ఎక్కువగా చేసుకోగలిగితే లక్షలఎకరాలలో ఈ ఈప్రొడక్షన్ కార్యక్రమాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది.

నెల రోజుల తరువాత ఆ మేరకు ఆ కార్యక్రమాలు చేస్తున్నామని ముందుకు వచ్చినందుకు మంచిదే. ఏదయినా, ఒక మంచి కార్యక్రమం చేయమని చెప్పినప్పుడు ఆ కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము, చేస్తామని చెబితే మంచిదే. ఇక్కడ సమస్య ఏమిటంటే, రు.12 కోట్లు కేవలం కన్‌సల్‌టెన్సీఅని ఉన్న టెక్నాలజీని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నామని మసిపూసి మారెడుకాయ చేసి రు.12 కోట్ల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారు. ఇది తేల్చడానికి ఒక హౌజ్ కమిటిని వేయమంటే వేయడానికి ఏ మాత్రమూ ముందుకు రావడం లేదు. పోయిన సంవత్సరం నవంబరు నెలలో ఇచ్చిన స్టేట్‌మెంట్‌కి, డిసెంబర్‌లో ఇచ్చిన స్టేట్‌మెంట్‌కి, ఈనాడు ఇచ్చిన స్టేట్‌మెంట్‌కి పొంతన లేకుండా అందులో కొన్ని లెక్కలు, ఇందులో కొన్ని లెక్కలు, మరీ అన్యాయంగా కాకి లెక్కలలాగా ఉన్నాయి. రు.1 కోటి 20 లక్షలు ఎక్కువగా చూపిస్తున్నారు. ఇంత అన్యాయమయిన కాకి లెక్కలు చూపించడం తప్పవుతుంది. హౌజ్‌ని మిస్‌లీడ్ చేస్తున్నారనీ, దీనికి సంబంధించిన పూర్వాపరాలను పూర్తిగా అన్ని విధాలా దీనికి సంబంధించిన విషయాలను తెలుసుకోవడానికి ఒక హౌజ్ కమిటిని వేయమంటే వేయడం లేదు.

టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌కి రు.13 కోట్లు డబ్బు దుర్వినియోగం చేయడానికి అవకాశం వచ్చింది. ఆ విధంగా కాకుండా ఉండడంకోసం గ్లోబల్ టెండర్స్‌ని పిలవాలంటే ఆ సమస్య రాదని అనుకుంటున్నాను. ప్రభుత్వ వైఖరికి నిరసనగా, ప్రభుత్వ కోట్లాది రూపాయల ధనం దుర్వినియెగం అవుతున్న విషయాన్ని తేల్చడానికి ఒక హౌజ్ కమిటిని వేయమని అడుగుతున్నాము. మేము వేయము, మా ఇష్టం వచ్చిన విధంగా చేస్తామంటున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా కాంగ్రెస్‌పార్టీ ప్రొటెస్ట్ చేస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: ముఖ్యమంత్రిచెప్పారు. ఒకటే విషయం ఏమంటే, ఎక్స్‌పోర్ట్ క్వాలిటి వ్యవసాయం పెట్టాలి. ఎంత పర్సంటేజ్ ఎక్స్‌పోర్ట్‌కి సంబంధించిన ఆదాయం వచ్చిందో చెప్పలేదు. రు.45 కోట్లు ఖర్చు పెట్టాము, ఇంతఆదాయం వచ్చిందోలేదు. ఇంకా రెండున్నర కోట్లు ఖర్చు పెడుతున్నాము. వేసినదానిని ఎవరూ కాదనడం లేదు. పెట్టేది సక్రమంగా లేదని చెబుతున్నాము. ఆదాయం రాలేదని చెబుతున్నాము. హౌజ్ కమిటి వేయడానికి ఇబ్బంది లేదు. పారదర్శకత రుజువు చేసుకోవాలి. అరుపులు, కేకలు కాదు. వాస్తవాలు మాట్లాడాలి. హౌజ్ కమిటి వేయమంటే ముఖ్యమంత్రిగారు వినిపించుకోనందుకు మేము నిరసన వ్యక్తపరుస్తున్నాము.

## 2002-2003వ సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

(ఐదవరోజు)

అభ్యర్థన నెం . LI (51) – శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానములు, పర్యావరణం
అభ్యర్థన నెం . XLVIII (48) – చిన్నతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం . XLVI (46 ) – పెద్దతరహా నీటిపారుదల, మురుగునీటి పారుదల వరద నియంత్రణ
అభ్యర్థన నెం . XLVII (47) – మద్యతరహా నీటిపారుదల
అభ్యర్థన నెం . XLIV (49) – విద్యుచ్ఛక్తి అభివృద్ధి

CHAIRMAN: Now, discussion on demands for grants. Nomula Narasimhaiah garu.

శ్రీ నోముల నర్సింహయ్య: ఈనాడు ప్రత్యేకించి ఇరిగేషన్ డిమాండ్స్‌కి సంబంధించింది. ముందు విడుదల చేసింది బడ్జట్ వ్యూహా పత్రానికి సంబంధించి ప్రజల నుండి ఎక్కువ విజ్ఞాపనలు, సూచనలు వచ్చాయి. ఇరిగేషన్‌కి డబ్బులు పెడతామన్నారు, తీరా పరిస్థితి చూస్తే గత సంవత్సరం కన్నా తక్కువ ఉంది. ప్రజలు ఇచ్చిన విజ్ఞప్తి ఏ మేరకు తీసుకున్నారనేది, ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి వదలవలసిన అవసరం ఉంది. ప్రాజెక్ట్ఏ విధంగా శంఖుస్థాపన చేస్తున్నారు, ఎంత వరకూ ప్రోగ్రెస్ ఉంటుందినేది చూస్తే, దయనీయమయిన పరిస్థితిలో ఉంది.

ప్రత్యేకించి ప్రజలకు సంబంధించిన ప్రణాళికా వ్యయాన్ని పరిశీలిస్తే 2001.02 సంవత్సరానికి 19.27 శాతం ఉంది. ఇప్పటికి వచ్చేసరికి 18.34 శాతానికి తగ్గిపోయింది. డబ్బు లేకుండా, ప్రణాళికా వ్యయం లేకుండా ప్రాజెక్టు పూర్తి చేసే పరిస్థితి ఉంది. అంతేకాకుండా, రాష్ట్రంలో 4,000 టియంసి నీటిని వాడుకోవడానికి లభ్యమవుతుంది. మన రాష్ట్రంలో ఉన్న 40 నదులు మన వాటా ప్రకారంగా 75 శాతం హక్కు మనకుంది. 2,746 టియంసి నీరు వాడుకోవడానికి వీలు లేదు. వాడుకొన్నది ఎంతంటే 18,000 టియంసి మాత్రమే వాడుకుంటున్నాము. మిగిలిన నీటికి మాత్రం అన్ని శంఖుస్థాపన, పునాదిరాళ్లు తప్ప దానిని ఏ రకంగా ప్రజలు వాడుకోలేని పరిస్థితి ఉంది. మొత్తం నీటిని వినియోగంలోకి తీసుకురావాలంటే రు.40,000 కోట్లు కావాలని బడ్జట్‌లో చెప్పారు. అందులో చెప్పిన దాని ప్రకారంగా చూస్తే, విజన్ 2020 లక్ష్యంగా పరిశీలిస్తే 2005 నాటికి 15 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. 5,000 ఎకరాలు సేకరిస్తున్నది చెబుతున్నారు. గోదావరి జలాలవినియోగం కోసం 18 మధ్యతరహా, 182 చిన్నతరహా ప్రాజెక్టుల నిర్వహణ కోసం మెట్ట ప్రాంతాలకు నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు.
మ. 12.30

ఇదంతా చూస్తే, లెక్కలో మాత్రం సేద్యం లక్షల ఎకరాల్లో పెరుగుతోంది. ప్రత్యేకించి, ఉన్న బోర్లన్నీ ఎండిపోయి రైతాంగం పరిస్థితి అధ్వన్నంగా తయారౌతోంది. లక్షలాది ఎకరాలు ఎక్కడ సేద్యమౌతున్నాయో నాకైతే అర్థం కావడం లేదు. ఇరిగేషన్ ద్వారా వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకువెళతామని అంటున్నారు. ఇది ఏ రకంగా ముందుకు తీసుకువెళుతున్నారో అర్థం కావడం లేదు. రైతాంగానికి సంబంధించి మీరు ఇస్తున్న వరాలు ఎట్లా ఉన్నాయంటే, ఆంజనేయుడి పెళ్లి ఎప్పుడంటే రేపు అని గోడ మీద వ్రాసిన చందంగా ఉంది. సాగునీటికి సంబంధించిన వివరాలన్ని అస్థవ్యస్తంగా ఉన్నాయి. వీటిని పరిశీలించాలి. ఎకనమిక్ సర్వే ప్రకారం 2001-02లో ఒక విధంగానూ, బడ్జెటు వ్యూహ పత్రములో మరో విధంగానూ ఉన్నాయి. భూ సేద్యం విషయంలో ఇంత వ్యత్యాసంగా అంకెలు ఉన్నాయి. వ్యూహ పత్రంలో భారీ తరహా ఇరిగేషన్ క్రింద 7,17,374 లక్షల ఎకరాలని, మధ్యతరహా ఇరిగేషన్ ద్వారా 66,717 ఎకరాలు, మొత్తం కలిపి 7,84,091 ఎకరాలని చూపించారు. ఎకనామిక్ సర్వే చూస్తే, ఏ పరిస్థితులున్నాయంటే, 2లక్షల75వేల ఎకరాలు క్వాల్వల ద్వారా అని చెప్పారు. చెరువుల ద్వారా మైనస్ 50 వేల ఎకరాలుగా తగ్గించబడింది. వ్యూహ పత్రములో అంత పెద్దగా ఉండి, ఎకనామిక్ సర్వేలో ఈ విధంగా వచ్చిందంటే ఇది అంకెల గారడినా, అచ్చు తప్పొ ఏమిటో తెలియడం లేదు. ప్రభుత్వం ప్రకటించిన ఎకనామిక్ సర్వే లోనే ఈ పరిస్థితి ఉంటే , చెప్పిన లెక్కలు, మాట్లాడుతున్న మాటలు ఏ విధంగా ఉంటాయన్నది అర్థం చేసుకోవచ్చు.

కె.సి. కెనాల్‌కి సంబంధించి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, సుంకేసుల బ్యారేజీ ఆధునికీకరణ పేరుతో విదేశీ ఋణం తీసుకు వచ్చారు. మనం రూ.1033.70 కోట్లు అంచనా వేశాం. జపాన్ దేశం రూ.550 కోట్లు ఇచ్చింది. జనవరి, 2001 నాటికి రూ.236.02 కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగాము. ప్రపంచ బ్యాంకు నిధుల నుండి శ్రీరామ్ సాగర్ మొదటి దశకి సంబంధించిన, శ్రీశైలం కుడికాల్వకి గాను ప్రపంచ బ్యాంకు 325 మిలియన్ డాలర్లు ఋణంగా ఇచ్చింది. 1994 జూన్ నాటికి గడవు అయిపోయింది. మళ్లీ రెన్యువల్ చేసుకొన్నారు. 2003 నాటికి గడువు అయిపోతోంది. మీరు ఖర్చు చేసిన తీరుని చూస్తే ఆందోళనగా ఉంది. ఖర్చయ్యే పరిస్థితి లేదు. మీరు ఖర్చు చేసింది కేవలం రూ. 662.65కోట్లకి వచ్చింది. ఈ విధంగా ప్రపంచ బ్యాంకు నుండి వచ్చిన ఋణం కానీయండి, బయట దేశాల నుండి వచ్చిన ఋణం కానీయండి వ్యవసాయం పైన ఖర్చు చేయడానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదు. అధికార్లు ఖర్చు చేస్తే రైతులు ఎక్కడ బాగుపడిపోతారోనని, స్వర్ణాంధ్ర ఎట్లా తయారైపోతుందోనని, డబ్బు ఖర్చు పెట్టకుండానే స్వర్ణాంధ్ర చేయాలని ఆలోచిస్తున్నారు.

శ్రీరామ్ సాగర్ ముఖ్యంగా వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికి వరంలాగా ఉంటుందని, 1984 నుండి అనేక రకాలుగా రెండవ దశ కోసం శంకుస్థాపనలు జరుగుతూనే ఉన్నాయి. 1996వ సంవత్సరంలో మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు నల్గొండలోని తిరుమలగిరి వద్ద, ప్రగతినగర్‌లో శంకుస్థాపన చేశారు. అది 1998-99 వరకు పూర్తౌతుందని చెప్పారు. దాని అదృష్టం ఏమంటే ప్రతి సంవత్సరం బడ్జెటులో రూ.25 కోట్లు కేటాయిస్తూనే ఉంటారు. కానీ, ఒక్క పైసా ఖర్చు చేయరు. గరిటెడు మట్టిని కూడా తీయరు. ఈ విషయం నేను రెండు పర్యాయాలుగా చెపుతున్నాను. మా పెద్దలు కూడా చెప్పారు. అక్కడ ఉన్న ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అక్కడ పని మాత్రం జరగడం లేదు. రైతాంగానికి మేలు చేస్తామంటూ ఈ విధంగా చేస్తే ఎట్లా అని ప్రశ్నిస్తున్నాను. మీరు కేవలం శంకుస్థాపనలు మాత్రమే చేస్తున్నారు. అది ఏ అవసరం కోసం చేస్తున్నారో, ఆ అవసరం నిమిత్తం మీరు ఖర్చు ఎందుకు చేయలేకపోతున్నారో ఒక పర్యాయం ఆలోచించండి.

ఇచ్చంపల్లి ప్రాజక్టు పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. రూ. 50 కోట్లను 2003లో కేటాయించారు. దీనికి అనుమతి వచ్చిందా ? ఇచ్చంపల్లి ప్రాజక్టు ద్వారా బహుళార్థక ప్రయోజనాలు కాపాడతామని చెప్పారు. ఈ ప్రాజక్టుకి సంబంధించి ఇంతవరకు వచ్చింది మాత్రం ఏ మేరకు చేసిన , ఆ రోజుఅనుకొన్నది ఎత్తు తగ్గిందిని. దీనికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి పర్మిషన్ కావాలని అంటున్నారు. ప్రతి విషయంలో గవరమెంట్ ఆఫ్ ఇండియాకి నచ్చ చెప్పే స్తోమత ఉన్నా మన ప్రభుత్వం, ముందుకు వచ్చి ఎందుకు నచ్చ చెప్పడం లేదని, ఎందుకుని వెనుకబడుతోందో అర్థం కావడం లేదు. గోదావరి జలాల కోసం

బి.జె.పి. వారు పాద యాత్రలను నిర్వహించారు. మరిప్పుడు బి.జె.పి. ప్రభుత్వమే కేంద్రం లో ఉంది కదా. మేము ఎన్.డి.ఏ గురించి చెపితే వారికి కోపం వస్తుంది. వారు ( తెలుగుదేశం) వీరు( బి.జె.పి.) కలసి కేంద్రానికి నచ్చ చెప్పి ఈ ప్రాజక్టు తేవాలి. గౌరవ మంత్రి గార్ని కోరేదేమంటే, మీరిస్తున్న నిధులన్ని వృధా అవుతున్నాయి. ఒక బిట్ పనిలో10 శాతం ఎక్సెస్ టెండరింగ్, అదే పని మరో బిట్‌లో 30 శాతం లెస్‌గా చూపిస్తున్నారు. వీరి ఇష్టానుసారంగా, ఖర్చు టెండర్ల వల్ల కావడంతో మీరు కేటాయించిన డబ్బు ఖర్చు కావడం లేదు. ఒకవేళ ఖర్చు అయినా ఆ డబ్బుకి సంబంధించి మిగులు ఉందని, ఆపనులు పూర్తి కాకుండా ఉన్నాయి. ఉదాహరణకు మా ఎస్.ఎల్.బి.సి. ఎలిమినేటి మాధవరెడ్డి గారి జ్ఞాపకార్థం ఉన్న ప్రాజక్టు. దీనికి సబంధించి ప్రతిసారి పెండింగ్ బిల్స్ ఉంటున్నాయి. ఈ ఎక్సర్‌సైజ్‌కి సంబంధించి చివరి రెండు బిట్లు రెండు కి.మీ. వరకు పని చేస్తే మూసి నదిలో కలుస్తుంది. మంత్రిగారు పర్యటన సందర్భంగా మమ్మల్ని కూడా ఆహ్వానిస్తే మేము వెళ్లి చూసి వచ్చాము. ఆరోజు వారు పనులను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. కానీ, ఎక్కడ ఉన్న పరిస్థితి అక్కడే ఉంది. జరగాల్సిన పని జరగడం లేదు. దీనిపైన వరద కాలువ ఉంది. గౌరవ మంత్రిగారు 63 కి.మీ. వరకు పది కి.మీ. ల నుండి పనిచేపట్టాలని చెప్పారు. తీరా చూస్తే అది లిఫ్ట్. మోటార్స్ విషయంలో కానీ, దీని విషయంలో కానీ కాలేదు. అఖరుకి ఎన్.ఎస్.పి. నుండి ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజక్టుకి మెర్జ్ చేయాలంటే అది జరగడం లేదు. ఇప్పటికి 20 రోజులు కావచ్చింది. ఈ ప్రభుత్వం ఎటువైపు వెళుతోంది. అధికార్లు అమలుచేస్తారా ? లేదా? ఎందుకు అమలు కావడం లేదన్న విషయాన్ని ఆలోచించాలి. సాగు విస్తీర్ణం క్రింద ఒక విషయం చెప్పాలి. ఈ ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజక్టు 25వేల ఎకరాలైనా రేపు వచ్చే జూన్ నాటికి చేస్తారా అంటే చేస్తామని, అనేక రకాలైన ఇబ్బందులు ఉన్నాయని మంత్రి గారు రెవ్యూ నిమిత్తం వచ్చినప్పుడు అన్నారు. అఖరుకి లక్షా,50వేలఎకరాలని వ్యూహ పత్రములో ప్రభుత్వం చెపుతోంది. అది పూర్తి కాలేదు. పూర్తి చేయడానికి అనేక రకాలైన, అస్తవ్యస్థమైన పనులు జరుగుతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వాధికార్లు ఆలోచించాలి. రైతులు అనేక రకాలైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వానికి మాత్రం ఆలోచనలు రావడం లేదు. వెనుకబడిన ప్రాంతంలో ఉన్న దేవాదుల ప్రాజక్టుకోసం ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. 5 లక్షల ఎకరాల భూమి సేద్యమౌతుందని చెప్పారు. అన్ని రకాలుగా సస్యశ్యామలం చేస్తామని చెప్పారు. తీరా ఈ సభలో చర్చించిన విధం చూస్తే, టెక్నికల్ ఫీజిబిలిటి, టెక్నికల్ రిపోర్టు లేదు. బడ్జెటులో కూడా బుడ్డి పైసాకూడా ఇవ్వలేదు. పిండిలేకుండానే రొట్టెలౌతాయా ?

మ. 12.40

ఎవరిని మభ్య పెడుతున్నారు? అదే విధంగా ఆదిలాబాద్ జిల్లా ప్రాజెక్ట్ పరిస్థితి ఒకసారి గమనించినట్లయితే అది చాలా అధ్వాన్నంగా వుంది. ముఖ్య మంత్రి గారు దానికి శంకుస్థాపన చేశారు. రూ. 48.70 కోట్లను ఖర్చు పెడతామని చెప్పినప్పటికీ మార్చి, 2001 నాటికి రూ. 2.5 లక్షలు ఖర్చు పెట్టారు.

అలాగే గోదావరి జలాలు వాడుకొనే విషయానికి వస్తే, ప్రతి సంవత్సరం గోదావరి పొంగుతూనే వుంటుంది , నీరు సముద్రంలోకి కలుస్తూనే వుంటుంది. పంటలు కొట్టుకు పోతూనే వుంటాయి. నీటిని ఇచ్చే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంటే ఈ కేటాయింపులు ఈ విధంగా ఉంటాయి. మనం చేసే అమలు పనులు ఈ విధంగా వుంటాయి. ప్రభుత్వం దీనిని చిత్తశుద్ధితో ఆలోచించి చేయాలి.

రాయల సీమకు సంబంధించిన ప్రాజెక్టుల విషయాని కొస్తే, 1989 నుంచి 1994 వరకు గాలేరు– నగరి ఇంకా నానుతూనే వుంది . ఇప్పటికి మూడుసార్లు వరుసగా శంకుస్థాపన చేశారు. మూడు వరసల చొప్పున మూడు మాట్లు

శంకుస్థాపన చేశారు. కానీ ప్రాజెక్ట్ కాస్ట్ రూ. 3,635 కోట్లుగా బడ్జెటులో మాత్రం పెట్టారు. పెట్టిన డబ్బు గురించి ఒక సారి ఆలోచన చేస్తే 2002-03 సంవత్సరానికి రూ. 18.12 కోట్లు కేటాయించారు. ఈ డబ్బుతో ప్రాజెక్ట్ అవుతుందా? పెద్ద చీరెకు ఒక కండె మొదలయింది. కేటాయింపులో ఈ పరిస్థితి ఉంది. ఇకపోతే హంద్రీ నీవా ప్రాజెక్ట్ 1986 మార్చ్ , 11 వ తేదీన శంకుస్థాపన చేశారు. అంచనా వ్యయం రూ. 1,478 కోట్లు ద్వారా 40 టిఎంసిల నీరు వాడుకుంటాము అన్నారు. దీనికి సంబంధించి 5 టిఎంసిల నీటికి కుదించారు. దీనికి రూ. 2.91 కోట్లు ఖర్చు చేశారు. ఇప్పుడు ఈ బడ్జెటులో రూ. 14.59 కోట్లు కేటాయించారు. అది ఎవరయినా పైన ఉండే వాళ్లకు తెలియాలి. ఈ పరిస్థితి చూస్తూంటే కేటాయింపులు ఈ విధంగా వున్నాయి. పనులు ఆ రకంగా వున్నాయి. పైసలు యిచ్చిన తరువాత, పనులు చేసే పరిస్థితి చూస్తే మరీ అధ్వాన్నంగా ఉంది.

బుగ్గ వాగు, కడప జిల్లాను మొత్తం కన్నీరు పాలు చేసింది. దీనికి సంబంధించి రూ. 31.43 కోట్లు వ్యయం జరిగింది. కానీ వరదలు వచ్చి ఆ పని పాడైపోయింది.

యోగి వేమన రిజర్వాయరు ప్రాజెక్ట్ , మద్దిలేరు రిజర్వాయర్ దీనికి రూ. 50 కోట్లు వ్యయం చేస్తామని అన్నారు. 2001 వ సంవత్సరం , సెప్టెంబరులో పడ్డ వర్షాలతో జరిగిన పనిపాడై పోయింది. వెలిగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు మీద పెద్ద ఉపయోగం వుంది. దానిలో ఎవరెవరు ఎంతెంత తిన్నారు , ఏ రకమైన పరిస్థితులలో నిర్మాణం జరిగిందో చూసినట్లయితే తెలుస్తుంది. అధ్వాన్నమైన పరిస్థితి ఉంది. ఈ ప్రాజెక్ట్ 16 టిఎంసిల నీటిని నిలువ చేయడానికి ఉద్దేశించబడిన ప్రాజెక్ట్. కానీ 5.6 టిఎమ్‌సిల నీటికి కుదించారు. 2001లో వర్షాలు పడి గండి పడే ప్రమాదం ఏర్పడింది. వీటన్నిటికి డబ్బు ఖర్చు పెడుతున్నాం అంటున్నారు. ప్రాజెక్ట్‌లు నిర్మాణం చేస్తున్నామని చెబుతున్నారు. కానీ కంట్రాక్టర్లు ఇంత దగా మోసం చేస్తూ వుంటే ,నాసి రకమైన పనులు చేస్తూ వుంటే మనం వారిని ప్రాసిక్యూట్ చేయడం లేదు.

మనం ఎంతో ముందుకు పోయాము, ముందుకు పోయాం అంటున్నాము. మనం అంతా రైతు కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లం . ఎంతవరకు ముందుకు పోయామన్న విషయం తెలియనిది కాదు. అది ఎలా వుందంటే, వేరుశెనగ ను కొద్ది రోజులు అలాగే పెడితే అది మకిరనాకి పోతుంది గింజ ఉండదు. మన ప్రాజెక్ట్‌లు కూడా అలాగే వుంటున్నాయి. పైకి ప్రాజెక్ట్‌లు ఉంటున్నాయి. లోపల ఏమీ ఉండటం లేదు. మకిర నాకినట్లుగా నాకుతున్నారు. ఈ పెద్దలకు ఎవరెవరికి ఎంతెంత భాగం వుందో తెలియదు. అందుకు నిదర్శనం వెలుగోడు ప్రాజెక్ట్. దీనికి సంబంధించిన అవకతవకల గురించి ఎప్పుడూ వుంటున్న స్థితి ఇది . ఇది కొత్త కాదు మాకు షరా మామూలే అన్నట్లు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఊరుకుంటున్నారు.

మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి చూసినట్లయితే పాలమూరు నుండి జనాలు అన్ని చోట్లకూ పనులకు వెళుతూ వుంటారు. సంవత్సరానికి 365 రోజులుంటే అందులో 65 రోజులు కూడా వారు ఆ ప్రాంతంలో వుండరు. జూరాల ప్రాజెక్ట్ 1974 లో ప్రారంభమైంది. దాని వ్యయం మార్చి నాటికి రూ. 546 కోట్లు , కానీ రూ.412 మాత్రమే ఖర్చు అయింది. ఈ ప్రాజెక్టు పూర్తి అయి 28 టిఎమ్‌సిల నీరు నిల్వ చేయవలసి వుండగా నీరు 11 టిఎమ్‌సిలకు తగ్గింది . ఇది కరువు జిల్లా . కరువు జిల్లాలను ఆదుకోవాలని, బిసి ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ అని ముఖ్య మంత్రి గారు చెప్పారు. నాకు పదం పూర్తిగా అర్థం కాలేదు. తెలుగులో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధని నేననుకుంటున్నాను. మరి ఇది వెనుకబడిన ప్రాంతం కాదా? మహబూబ్ నగర్‌కు ఈ బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ అవసరం లేదా? ఈ ప్రాజెక్ట్‌లు ఎటు పోతున్నాయో? అవి గంగలో కలిసే పరిస్థితి ఉంది.

ఇక ఎత్తి పోతల పథకాలకు సంబంధించి చూసినట్లయితే మహబూబ్ నగర్‌లో నెట్టెంపాడు ప్రాజెక్ట్ ఎక్కడ వేసిన గొంగళి అంటే అక్కడే వుందన్నట్లుగా వుంది దాని పరిస్థితి అక్కడే వుంది. దీనికి 1991లో ప్రారంభోత్సవం చేశారు. రూ. 15 కోట్లు

కేటాయించామన్నారు. కానీ దానికి ఖర్చుచేసిన పరిస్థితి లేదు. ఎక్కడ వేసిన పరిస్థితి అక్కడే వుంది. 10 సంవత్సరాల నుంచి బడ్జెటు కాగితాలలో మాత్రమే ఉంది. అదీ సైకలోస్టైల్ పేపర్లలో.

బీమా ఎత్తిపోతల పథకానికి సంబంధించి చూసినా అలాగే వుంది. మహబూబ్ నగర్ జిల్లా ఆలంపూర్, మక్తల్, వనపర్తి, కొల్లాపూర్ ప్రాంతాలకు రెండు లక్షల ఎకరాలకు ఉపయోగపడే నీరు యివ్వాలి . మనం ఏ మేరకు చేశామంటే , ఈ బడ్జెటులో రూ. 496 కోట్లు కేటాయించాము. అది ఎంత బాధాకరం . ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి ఆలోచించుకోవాలి . ఈ విధంగా ప్రకటిస్తే ప్రజలు ఏమనుకుంటారు అన్నది ఆలోచించుకోవాలి. ఇది ఎంత నిర్లజ్జగా ఉందంటే, వెనుకబడిన ప్రాంతాల మీద మాకు ప్రేమ, ప్రేమ అంటారు, మీ ప్రేమ ఇదేనా? ఒకసారి ఆలోచించండి.

కృష్ణానదీ జలాల మీద లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి చెప్పడానికి వీలు లేదు. ఒక వైపు బిగ్ కేర్ అంటారు. 1995లో లిఫ్ట్ ఇరిగేషన్ అంటూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దానికి శంకుస్థాపన చేశారు. కానీ అది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంది . మరొకటి గూడెం లిఫ్ట్ . ఇది 1975 మార్చిలో పనులు చేపట్టే కార్యక్రమంలో వచ్చింది. కానీ యిప్పటి దాకా ఎక్కడ వేసినది అక్కడే వుంది. పనులు జరగడం లేదు.

అసలు పనులు ప్రారంభం కానివి కూడా ఉన్నాయి. _జరిపోతుల కు శంకుస్థాపన ఏమీ లేదు. పూర్తి కావలసిన వాటికి సంబంధించి ఈ ప్రభుత్వానికి ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో , ఏ మేరకు పనులు చేయడం అన్న ఆలోచన చేసినట్లయితే ఈ మేజర్ ఇరిగేషన్ కు సంబంధించి పనులు పూర్తి చేయగలుగుతాము. ఒకప్పుడు సిమెంట్ బ్యాగ్ రూ. 12 ఉండగా పనులు చేయాలని మొదలు పెట్టారు. ఇప్పుడు సిమెంట్ బ్యాగ్ రూ. 250 ఉంది. ప్రాజెక్ట్ విలువ పెరిగిపోతోంది. ఖర్చు రెట్టింపు అవుతోంది. రెట్టింపు కాదు మూడు లేక నాలుగు రెట్లు ఎక్కువ పెరుగుతోంది. కనుక చిత్త శుద్ధి వుంటే పనులు వెంటనే పూర్తి చేయాలి .

ఇరిగేషన్ విషయంలో మనం ఇప్పటికీ పరాయి వారైనా కాటన్ దొరను తలుచుకుంటూనే ఉన్నాము. కనుక ఇప్పుడు మనం ఇరిగేషన్ విషయంలో చిత్తశుద్ధిని పెంచుకోవాలి. ఉభయ గోదావరి, కృష్ణా అంతో ఇంతో గుంటూరు ప్రాంతాల వారు లాభపడుతున్నారు. సంవత్సరం లోపు దానికి సంబంధించిన ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసి 5 సంవత్సరాలలోయుద్ధ ప్రాతిపదిక మీద పూర్తి చేశారు. మనం హైటెక్ యుగంలో పోతున్నాము. ముందుకు పోతున్నాము తప్ప వెనుకకు పోవడం లేదు అంటున్నారు. కానీ మనం ఎక్కడికి పోతున్నాము? చట్టాలు చేస్తున్నాము. కానీ చెప్పినట్లుగా ఎందుకు పనులు పూర్తి చేయడం లేదు. దీనిని గురించి ప్రభుత్వం ఆలోచించవలసి ఉంది.

13 నెలల కాలం మాత్రమే పదవిలో ఉన్న గౌ. దేవగౌడ గారు కర్ణాటక ప్రాంతానికి దేవగౌడ గారు ఎన్నో ప్రాజెక్ట్‌లకు క్లియరెన్స్ యిచ్చారు. మన వాళ్లు కొంత మంది అక్కడకు వెళ్లి వచ్చిన వారు చెప్పారు. 6 నెలల క్రితం ఆల్‌మట్టి డ్యాం అక్కడ ఇప్పుడున్న విధంగా లేదనీ, ఇప్పుడు అది టోటల్‌గా పెరిగిందనీ తెలిపారు. మరి ఆ విధమైన చిత్తశుద్ధి తో వెనుకబడిన ప్రాంతాలకు ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ చేయవలసిన అవసరం మనకు లేదా? అన్ని విధాలుగా అభివృద్ధి కావాలంటే నీరే కావలసి వుంది . నీటికి ప్రాధాన్యత యిచ్చినప్పుడే అన్ని విధాలా అభివృద్ధిని సాధించగలుగుతాము. ఈ విషయం ప్రభుత్వానికి తెలియదా? దానిని ప్రక్కకు పెట్టి సమభావంతో యిచ్చాము, సమభాగం యిచ్చాము , సిఎమ్‌ఇపై ఇచ్చాము. మరొకటి యిచ్చాము అనడం ఎలా వుందంటే రోగం ఒకటయితే మందు ఒకటి వేస్తున్నట్లుగా వుంది . మనది వ్యవసాయక దేశం, 70 శాతం, 80 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకు తున్నారు. వారికి ప్రాజెక్ట్‌ల ద్వారా నీరు యివ్వాలి. ఒకసారి మా మిర్యాలగుడ ప్రాంతాన్ని చూడండి. అది రాక ముందు ఎలా వుంది? ఇప్పుడెలా వుంది? మీ స్వర్ణాంధ్ర ఎలా

అవుతుంది? మాటలతో స్వర్ణాంధ్ర కాదు. ప్రాజెక్ట్‌లు పెడితే స్వర్ణాంధ్ర అవుతుంది. డబ్బుల విషయంలో అనేక రకాలుగా అనుమానాలకు తావు యిస్తుంది. చిత్తశుద్ధి లేనట్లుగా కనపడుతున్నది .

ఇకపోతే మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి చూసినట్లయితే మంత్రి గారి చేతిలో మంత్ర దండం వుంది . ఆయన పిసి సర్కార్ లాంటి వారు. వారు కాసేపట్లో తిమ్మినిబమ్మిని, బమ్మిని తిమ్మి చేయగలరు. ఈ లెక్కలు చూస్తే అలా అనిపిస్తున్నది .

మ.12.50

అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్‌కు 20012002 సంవత్సరానికి సంబంధించి 224 కోట్లరూపాయలు అయితే 20022003 సంవత్సరంలో 236 కోట్లరూపాయలు కేటాయించారు. తేడా 12 కోట్ల రూపాయలు, సేద్యం అయిన భూమి వివరాలు 2001 2002లో 7,676 హెక్టారులు నుంచి 20022003లో 16,188 హెక్టార్లకు పెరిగింది. 8వేల 500 హెక్టార్ల పైలుకు పెరిగింది. ఇది ఎట్లా పెరిగింది. 12 కోట్ల రూపాయలతోనే పెరిగిందా? మన దగ్గర ఏమైనా మంత్ర దండం వుందా అని నేను అడుగుతున్నాను. ఇచ్చిన డబ్బులు 12 కోట్ల రూపాయలు, భూమి మాత్రం బాగా పెరిగింది. గత సంవత్సరం 18.90 కోట్లరూపాయలు ఖర్చు చేస్తే 315 పనులు పూర్తి అయినాయని చెప్పారు. ఈ సారి అదే మాట చెబుతున్నారు. పూర్తి పని అయ్యే దశలో 49 ఉన్నాయి. ఈ సంవత్సరం వీటికి 17.89 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇంతకుముందు పూర్తి అయ్యే దశలో ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు ఇంకా పూర్తి అవుతున్నాయి అంటున్నారు. ఈ రకంగా మాటల గారడీలాగా వుంది తప్పా మరొకటి కాదు. మొత్తం రాష్ట్రంలో చిన్న, పెద్దవి అన్నీ కలసి 74 వేల చెరువులు ఉన్నాయి. నాబార్డు ఇచ్చిన డబ్బులు, వాడు కట్టమీద తేటగా గండి చేస్తున్నాడు పైసలు జేబులో వేసుకుంటున్నాడు. ఏ ప్రజాప్రతినిధి డబ్బు ఎక్కడా డ్రా చేయలేడు, నీటి వినియోగాదారులు సంఘం చైర్మన్‌కి మాత్రం డబ్బు డ్రా చేసుకొనే శక్తి వుంది. డబ్బు ఎక్కడికక్కడ కాజేయబడుతుంది. అనేక ఉదంతాలు మీ దృష్టికి వచ్చాయి . వాటి మీద చర్య లేదు. మీడియం ఇరిగేషన్‌కు సంబంధించి మనం తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ఈ రకమైన అస్తవ్యస్థమైన విధానాలు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం వాటర్ షెడ్సు ఏర్పాటు చేసి నీరు భూమి క్రింద పెరిగేటట్లు చూస్తామని ఆ నీరు పైకి వస్తాయని చెబుతున్నారు. శాస్త్రీయంగా చేయదల్చుకుంటే నీరును నిల్వ చేయాలి కాని వేర్వేరు పద్దతుల్లో వాటర్ షెడ్సు ఏర్పాటు చేస్తే ఒక్క వర్షానికే కట్టలు అన్నీ తెగిపోతున్నాయి. దానికి రిపేరు లేదు కదా? అనేకసార్లు చర్చించినప్పుడు ఆర్‌సిసితో వాల్ లైన్సు తయారు చేయండని ముఖ్యమంత్రిగారికి,పంచాయితీరాజేశాఖ మంత్రిగారికి చెప్పాము. చెక్‌డ్యామ్ ఏర్పాటు చేస్తే నీరు ఎక్కువ నిలువ చేసుకోడానికి వీలువుంటుంది. అట్లా అయితే తినే వాడు వేరే విధంగాచేస్తే నూటికి 50 శాతానికి పైగా తింటాడు, ఇట్లా అయితే నూటికి 10, 20 శాతం తింటాడు. తినకుండా పుట్టి పెట్టలేడు, తిండే వాని ధ్యేయం . అందుకని ఈ రకంగాచేస్తే కట్టడం కూడా పర్మినెంటు కట్టడంగా వుంటుంది. ప్రభుత్వానికి ఇది ఆలోచనకే రావడం లేదు. ప్రభుత్వం చేసిన దానివల్ల ఎక్కడెక్కడ ఏరకమైన ప్రయోజనం వచ్చింది, దానికి సంబంధించిన ప్రభుత్వం తీసుకున్నటువంటి గుణపాఠం ఏమిటో ఒకసారి చర్చించుకోండి, ఆ చర్చ లేదు. కొంతమంది అవసరాల కోసం డబ్బు మంజూరు చేయకండి. కొంతమంది అవసరాల కోసం డబ్బు మంజూరు చేస్తే ఈ అప్పేమో ఆంధ్రదేశానికి పెరుగుతుంది. మన ఆర్థిక మంత్రిగారు లెక్కలు చూసుకుంటున్నారు. మన పైసలు ఏమో కొంతమంది పెద్దలు తింటున్నారు, ప్రయోజనం రైతులకు రావడం లేదు. ప్రభుత్వం మాట్లాడితే అన్నాహజారై గురించి చెబుతారు. ఒక్కొక నీటి చుక్క ఇనకడానికి చేశామని, చెట్టు పేరు చెప్పుకొని కాయలు ఎన్ని రోజులు అమ్ముకుంటారు? అక్కడ ఉన్న పరిస్థితి ఏమిటి? ఆంధ్రదేశంలో ఉన్న పరిస్థితి ఏమిటి? నా దగ్గర వాటర్ షెడ్ వుంది ఎన్ని నీళ్లు పెరిగాయో మనం కమిటిగా పోదాము రండి. ఈ రకంగా నిర్మాణం చేస్తే ఉపయోగం జరగదని నేను ఆ రోజునే చెప్పాను. ఏరులాంటివి, పెద్దపెద్ద వాగులు 100, 150 మీటర్లు వుంటే వాటికి ఆర్‌సిసి వాల్సుతో డిజైన్ చేయండి, వాటర్ స్టోరేజ్ చేసి చూడండి. 200 మీటర్లకు

ఒకటి, 300 మీటర్లకు ఒకటి కట్టండి అని చెబితే వారు మాత్రం కట్టరు. దానికి ప్యారా మీటర్లు పనిచేయవట, సాంకేతిక నిపుణులు ఒప్పుకోరట, ఏపూట కాపూట ఇది కాజేసి జేబులో వేసుకోడానికి మాత్రం వారు అందరు ఒప్పుకుంటారు. ఇది చేయకుండా అప్పు మిగులుతుంది అక్కడ మనకు ప్రయోజనం జరగడం లేదు. ఇది ఎట్లా వుంది అంటే, పెళ్లి చేసిన తరువాత అయ్యగారు పెళ్లికొడుకు తండ్రిని అరుంధతి నక్షత్రం చూడమని చెప్పాడట అరుంధతి నక్షత్రం ఏమో కాని నా మీద 6 వేల రూపాయలు అప్పు మాత్రం కనపడుతుందని చెప్పారు. ఇప్పుడు వారు తెచ్చిపెడుతున్న దానివల్ల వేల రూపాయలు అప్పుఅవుతుంది. ఇప్పుడు నీరు క్రిందకు ఇనకడం లేదు నష్టం జరుగుతుంది గుణపాఠం తీసుకోవడం వల్ల ప్రయోజనం జరుగుతుంది, గుణపాఠం తీసుకోకపోతే అనేక రకాలుగా వారు ప్రజలను మోసగింపబడిన వారు అవుతారు. ప్రజాధనం తినేందుకు వాళ్లను వదలివేసిన వాళ్లం అవుతామని చెప్పి మనవిచేస్తున్నాను. మీడియం ఇరిగేషన్‌కు సంబంధించి ప్రభుత్వం కొన్ని లెస్సన్సు తీసుకోండి తెచ్చి పెడుతున్న డబ్బువల్ల ప్రయోజనాలు చూడండి, ఎక్సెస్‌కు పోయే పనులు ఎందుకు, లెస్‌కు పోయే పనులు ఎందుకు ఆ రకంగా ఎందుకు జరుగుతుంది? దీని వెనుకాల ఎవరెవరు ఉన్నారు? డబ్బు ఖర్చు పెట్టే వారు ఎవరు ఇవి అన్నీ చూడండి , దానివల్ల కొంత ఉపయోగం జరుగుతుంది తప్ప , మనం ఎంతో ముందుకు పోతున్నాము, ముందుకు పోతున్నాము అంటే మాదగ్గర పెద్ద వేషం కట్టిన ఒక రాజు నేను బాగా ఎగురుతున్నా ముందుకు పోతున్నా, ముందుకు పోతున్నా అని ఉన్న డయాస్‌ను వదిలి పెట్టి అవతలకు పోయి కాళ్లు చేయి విరిగే పరిస్థితి, ప్రభుత్వం ముందుకు పోతున్నా, ముందుకుపోతున్నా చెప్పి నేల విడచి సాము చేస్తున్నారు. వారు క్రింద పడిపోతారు అప్పుడు రాజు వేషం వేసిన వారికి ఒక్కరికే చేయి, కాలు విరిగితే , ఇప్పుడు ఆంధ్రదేశ ప్రజలందరికి ఇరుగుతాయని చెబుతున్నాను. అది పరిశీలించమని చెబుతున్నాను మొరొకటి కాదు.

పవర్ డెవలప్‌మెంటుకు సంబంధించి మా సుబ్బారాయుడుగారికి అభినందనలు చెప్పాలి. ఎందుకంటే వారు ఆంధ్రప్రదేశ్‌లో సర్‌ప్లస్ పవర్ చేశారు. కాని సర్‌ప్లస్ పవర్ తెస్తే వారికి ధన్యవాదాలు చెప్పాలి. కాని ఏటా ఎందుకు భారం వేస్తున్నారో చెప్పడం లేదు. ప్రతి ఏటా ఎందుకు భారం పడుతుంది? సర్‌ప్లస్ పవర్ వచ్చిందని మాటల్లో చెప్పుకుంటూవుంటారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని వుంది అన్నట్లు సర్‌ప్లస్ పవర్ తెచ్చినా కాని వాడుకోడానికి రైతాంగానికి 9 గంటలు ఇచ్చామని , అడ్డగోలుగా రేట్లు పెంచివేసి మిగిలిన రంగాలకు విద్యుత్ ఇచ్చివస్తే ఎవరికి కావాలి అది. ఇది డెవలప్‌మెంటు కావాలంటే కొన్ని గుణపాఠాలు తీసుకోవలసిన అవసరం వుంది.

శ్రీ కె.విజయరామారావు: అధ్యక్షా, వారి గురించి మాట్లాడడానికి కాదు, వారు చెప్పిన సామెతలు గురించి . ఇంతకు ముందు ఒక సామెత చెప్పారు. అది ఏమంటే పెళ్లికొడుకుకి, పెళ్లి కూతురికి అరుంధతి నక్షత్రం చూపిస్తే అప్పుకనపడేది పెళ్లి కూతురు తల్లిదండ్రులకు కదా? పెళ్లికొడుకుకు ఎందుకు కనిపిస్తుందని అనుమానం. ఇప్పుడు అన్నారు అంగట్లో అన్నీ ఉన్నాయి అల్లుడు నోట్లో శని అని? ఆ అల్లుడు ఎవరు?ఆ శని ఎవరు?

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, విజయరామారావుగారు చాలా చక్కటి ప్రశ్నలు వేశారు, శని ఉంది ప్రజలకు, అల్లూడిలాగా మేస్తున్నారు మన కాంట్రాక్టర్లు . మన పెద్దలు, ఎక్సెస్, లెస్ తీసుకొని వారి వెనుకాల ఎవరెవరు చేతులు ఉంటాయో చూసుకొంటే వాళ్ల అల్లుళ్లు అవుతారు, ప్రజలు మాత్రం అనేక రకాలుగా ఇబ్బందులో ఉన్నారు. నేను విమర్శించాలని కాదు . గ్రౌండ్ రియాల్టి ఏమి ఉన్నదో ఆలోచించమని చెబుతున్నాను. సవినయంగా మనవిచేస్తున్నాను. ఇరిగేషన్‌కు పెట్టిన డబ్బులు ఇరిగేషన్‌కు వాడబడడం లేదు నష్టం జరుగుతుందని చెప్పాను.
మ.1.00

అధ్యక్షా, పవర్‌కు సంబంధించి, డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ఒక విషయం మంత్రిగారిని సూటిగా అడగదలచుకున్నాను. పవర్ డెవలప్‌మెంట్ అనేముందు ధబోల్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అనుభవాలు పరికించవలసిన అవసరం లేదా? వారు ఒక్కదానితోనే మొత్తం కాళ్లు, చేతులు పెరాలసిస్ వచ్చినట్లు అడ్డంపడ్డారు. కాదని రిజక్ట్ చేస్తే ఇంటర్నేషనల్ కోర్టుకు వెళ్లారు. లోకల్ స్టాండ్ లేదని వచ్చింది. కోర్టుకూడా వారి జవసత్వాలన్నీ నాశనమవుతున్నాయని తీర్పు ఇచ్చింది. మనం చూస్తే ఒకటి కాదు, 5,702 మెగావాట్ల సామర్థ్యం కలిగిన బి.పి.ఎల్. మొదలైనవి ఎన్నో ఇచ్చాము. ఈవిధంగా చేయటంవల్ల మీకు ఒనగూరుతున్న ప్రయోజనం ఏమిటి? ఇందులో ఒక క్రొత్త లాజిక్ ఉన్నది. మా మంత్రిగారు ఒక మాట చెప్పారు. ఇదెట్లా ఉందంటే, ''చేస్తే ఆరు రూపాయల అప్పు, చేయకపోతే మూడు రూపాయల అప్పు'' అన్నట్లు ఉంది. ఐ.పి.పి.కి సంబంధించి ఖరీదుచేస్తే వారు ఇచ్చిన రేటుకు కొనాలి, ఖరీదు చేయకపోతే అంతకంటే ఎక్కువ వడ్డీ కట్టి మరీ ఇవ్వాలి. సర్‌ప్లస్ పవర్ ఎక్కడ ఉంది? సర్‌ప్లస్ పవర్ ఉంటే జెన్‌కోకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వ జలవనరులకు సంబంధించి వెయ్యి మిలియన్ యూనిట్లు కొనలేని నిస్సహాయత ఉన్నది. రూ.4.31 పైసలకు కొన్నప్పటికీ వంద కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేస్తున్నారు. ఆవిధంగా భారం వేస్తే ఏమనుకోవాలి? ఇప్పటికైనా విజ్ఞత ఉన్న పాలకులైతే ఎన్రాన్‌ను చూసి గుణపాఠం నేర్చుకోవాలి, ఒరిస్సాను చూసి గుణపాఠం నేర్చుకోవాలి. మీరు రోజూ చెప్పే అమెరికాలోని కాలిఫోర్నియాను చూసి గుణపాఠం నేర్చుకోవాలి. ఇవేవీ గమనించకుండా మేము మా పద్ధతిలో ముందుకు పోతామంటే దానిని ఏరకమైన డెవలప్‌మెంట్ అనుకోవాలో మీరే చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ ఎటువైపు పోతుందో, ప్రైవేట్ సెక్టార్ ఎటువైపు పోతుందో గమనించాలి. టెలిఫోన్ రంగంలో ప్రైవేట్ సెక్టార్ వచ్చింది. దానితో రేట్లన్నీ తగ్గిపోయాయి. ప్రైవేట్‌వారు ఈ రంగంలోకి వచ్చిన తరువాత గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు రేట్లు తగ్గించారు. దీనివల్ల వినియోగదారుడుకి లాభం కలిగింది. ప్రైవేటైజేషన్‌కు వెళ్లినప్పుడు ఈ విధమైన ఎంకరేజ్‌మెంట్ అవసరం. ప్రైవేటైజేషన్‌వల్ల ఈవిధంగా ఉండాలా, లేక మీరు చేస్తున్నట్లు పి.పి.ఎ.లద్వారా పెద్దలను ప్రోత్సహించేవిధంగా ఉండాలా అనేది ఆలోచించండి. ప్రజలకు లాభం కలగాలి, పేదప్రజలకు లాభం కలగాలి. వ్యవసాయాభివృద్ధికి సంబంధించి పెట్టుబడులు, పెట్టుబడి వ్యయం ఖచ్చితంగా తగ్గాలని పెద్దలు చెబుతుంటారు. విద్యుత్ మీద ఇచ్చే సబ్సిడీ కూడా ఇందులో ఒక భాగమే. తెలంగాణా ప్రాంతంలో, మిగిలిన అనేక ప్రాంతాలలో అనేకమంది రైతులు విద్యుత్‌పైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. దానికి సబ్సిడి ఇచ్చినట్లయితే ఉత్పత్తి వ్యయం తగ్గించినవారవుతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకుని ఆలోచించాలి. ఈ విషయాన్ని వదిలి పవర్ డెవలప్‌మెంట్‌గురించి మాట్లాడితే ఇదెలా ఉంటుందంటే, ''అరువు సొమ్ము పెట్టుకుని మగని కాళ్లు మ్రొక్కినట్లు'' ఉంటుంది. ఇది అరువు సొమ్ము. మీరు వేసే భారంవల్ల వినియోగదారుడు కరెంట్ వాడుకునే పరిస్థితిలో లేరు. సైన్స్ అండ్ టెక్నాలజీ రోజురోజుకు పెరిగిపోతోంది. మనం పైకి పోతున్నాము, ఎంతో అభివృద్ధి చెందుతున్నామని అంటున్నారు. శాస్త్రీయ విజ్ఞానం ఎంతమందికి అందుతుంది? ఇంకా చేతబడుల పేరుతో ఒళ్లు, పళ్లు రాలగొట్టటం చూస్తున్నాము. మూఢనమ్మకాలు పెరుగుతున్నాయా, శాస్త్రీయ విజ్ఞానం పెరుగుతుందా? ఈ విషయాలు ప్రభుత్వానికి పట్టదు. నేను ముందుకుపోతున్నాననే విషయం తప్ప ప్రభుత్వానికి మరొకటి పట్టటంలేదు. ఎన్విరాన్‌మెంటల్ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. కాలుష్యం రోజురోజుకు పెరుగుతూ ఉంది. మన రాష్ట్రం మొత్తంలో ఎంత కాలుష్యం ఉన్నదో హైదరాబాదులో ఒక్కచోట అంత కాలుష్యం ఉన్నది. హైదరాబాదుతోపాటు హైదరాబాదు చుట్టుప్రక్కల అంత కాలుష్యం ఉన్నది. తెల్లబట్టలు వేసుకుని ఒక గంటసేపు హైదరాబాదులో నడచి వస్తే ఇంటికి వచ్చేసరికి ఆ బట్టలన్నీ నల్లగా అయిపోతాయి. ఇంట్లోవారు డ్రెస్ మార్చాడని మరొకరకంగా అనుకోవటానికి అవకాశం ఉన్నది. ఇంత గొప్ప పనులు మీరు చేస్తున్నారు.

శ్రీ పై. రామకృష్ణుడు: అందుకనే నరసింహయ్యగారు ముందుచూపు ఉండి ఎర్ర బట్టలు వేసుకుంటున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారికి నేను పొల్యూషన్‌గురించి చెబుతున్నాను. పొల్యూషన్‌వల్ల తెల్లబట్టలు అంతగా కలుషితమౌతున్నాయి. ఈనాడు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అంతా పొల్యూషన్‌లో మునిగిపోయింది, అంతా కలుషితమైపోయింది. ఎవరెంత ఇస్తారు, ఎంత తినాలనేదే ఆలోచిస్తున్నారు. ఆ రకమైన అవినీతితో బోర్డు కలుషితమైపోయింది.

వెహికిల్స్ మనం చూస్తూనే ఉన్నాము. పొగ బాగా బయటకు వెళ్లే వాటికి క్లీన్‌చిట్, పొగ వెళ్లనివాటిని ఇబ్బందులుపెట్టటం మనం చూస్తూనే ఉన్నాము. పొల్యూషన్ అనగానే వీరందరికీ ఎక్కడికక్కడ అన్ని రకాలుగా గేట్స్ తీసి ఉంచుతారు. ఇంతకుముందు ఆర్.టి.ఎ., కమర్షియల్ టాక్సెస్ ఆఫీసర్స్, కొంతమంది ఎక్సైజ్ ఆఫీసర్స్ రోడ్డు మీదకు వెళ్లి నిలబడేవారు. వీరెవరికి కోపం వస్తే వారు వెహికిల్‌ను పట్టుకుని ఇది పొల్యూషన్‌కు వ్యతిరేకంగా ఉందని నోట్‌సు ఇస్తారు. బీబీనగర్ మా జిల్లాకు, మీ (మిష్టర్ డెప్యూటి స్పీకర్) జిల్లాకు బోర్డర్‌లో ఉన్నది. అక్కడ ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ తోలు పరిశ్రమ ఉన్నది. అడిగింది ఇవ్వలేదని వారికి నోటీసు ఇచ్చారు. పొల్యూషన్ వచ్చేవాటిని చూడటంలేదు, పొల్యూషన్ రానివాటిని విక్టిమైజ్ చేస్తున్నారు. మీరు చేపడుతున్న చర్యలవల్ల పొల్యూషన్ కంట్రోల్ అవ్వటంలేదు. ఇవన్నీ ఆలోచించండి. డిమాండ్స్ పెట్టండి, సభనుండి అనుమతి తీసుకోండి. డబ్బు మీ ఇష్టం వచ్చినట్లు ఖర్చుపెడుతున్నారు, మీ పద్ధతుల్లో ఖర్చుపెడుతున్నారు. ఎవరో ఒకరిద్దరికి భోజనం పెట్టటం కాదు, ప్రజలందరినీ దృష్టిలో ఉంచుకోవాలి. ఈ పరిస్థితినుండి అధిగమించాలి. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే అంతకంటే క్షమించరాని నేరం మరొకటిలేదు. దీనికి అధికార యంత్రాగం, ప్రభుత్వం, మంత్రులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ పరిస్థితులను గమనించాలి. చివరగా వెలుగోడుకు సంబంధించిన పట్టికను ఒకదానిని మంత్రిగారికి పంపిస్తున్నాను. ఈ విషయాలు మంత్రిగారి నోటీస్‌కు వచ్చే ఉంటాయి. దీనిపైన ఖచ్చితమైన రిపోర్ట్ తీసుకుని ఎవరెవరు పెద్దలు ఉన్నారో, ఎవరెవరిపై ఏమేమి చర్యలు తీసుకుంటారో చెప్పాలి. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు(సిద్దిపేట): అధ్యక్షా, నీటిపారుదలశాఖకు సంబంధించి మరొకసారి ప్రభుత్వం తన నైజాన్ని బయటపెట్టింది. నీటిపారుదలపైననే ప్రజలయొక్క ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉందని ఒక ప్రక్క ప్రభుత్వం చెబుతూనే మరొక ప్రక్క ప్రభుత్వం ఖరారుచేసిన వ్యూహం ఏదైతే ఉన్నదో, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు పూర్తిగా గొడ్డలిపెట్టుగా ఉన్నది. ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ లేదు. సరైన అవగాహనతో కూడిన వ్యూహం రూపొందించలేదని మనవిచేస్తున్నాను. ప్రత్యేకించి నీటిపారుదల రంగానికి సంబంధించి తెలంగాణా ప్రాంతానికి బాగా అన్యాయం జరిగిందనే విషయం అందరికీ తెలుసు. ఇది చరిత్ర పుటల్లో నమోదైన సత్యం, ఎవరూ కాదనలేని సత్యం.

మ.1.10

అధ్యక్షా సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా విలీనం కాకముందు కాంటెంప్లేట్ చేసిన ఏ ఒక్క ప్రాజక్టును ఈ కంబైన్డ్ స్టేట్‌లో టేకప్ చేయనందువల్ల అన్ని ప్రాజక్టులకు కూడా నష్టం వాటిల్లింది. 36 టిఎమ్.సి.ల నీటిని అందించాలన్న సంకల్పంతో దేవనూరు ప్రాజెక్టును ప్రతిపాదించినప్పటికీ దానిని టేకప్ చేయలేదు. మహబూబ్‌నగర్ జిల్లాకు వంద టిఎమ్.సి.ల నీటిని అందించాలన్న సంకల్పంతో భీమా ప్రాజెక్టును, అప్పర్ క్రిష్ణా ప్రాజక్టును ప్రతిపాదించినప్పటికీ టేకప్ చేయలేదు. అలాగే శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్....... అంటే... ఒరిజనల్‌గా పోచంపాడు ప్రాజెక్టును330 టిఎమ్.సి.ల నీటిని అందించాలన్న సంకల్పంతో కాంటెంప్లేట్ చేసి మొత్తం 35 లక్షల ఎకరాలకు నీరిందించాలన్న విధంగా రూపకల్పన చేసినప్పటికీ దానిని రకరకాలుగా మార్చేసి కేవలం 190 టిఎమ్.సి.ల నీటిని అందించేవిధంగా కుదించబడడం జరిగింది. ఈ రకంగా తెలంగాణాలో ప్రతిపాదించబడ్డ ఏ ఒక్క ప్రాజక్ట్ కూడా సంయుక్తఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత టేకప్ చేయలేదన్నది చరిత్రలో ఉన్న ఫ్యాక్ట్.... ఈ సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన ఏ ఒక్క ప్రాజక్టును కూడా ఇంతవరకు చేయలేదన్నది ప్రజలందరికీ తెలిసిన అక్షర సత్యం. వాస్తవాలు ఈవిధంగా ఉంటే ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం మేము వెనుకబడ్డ ప్రాంతాలను బ్రహ్మాండంగా డెవలప్ చేస్తామని ఇదే సభలో ఎన్నో పర్యాయాలు బల్లగుద్ది చెప్పడం జరిగింది. కాని వారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మాత్రం వారు అనుసరించబోయే వ్యూహం కాని, నీటి పారుదల రంగానికి వారు చేసిన కేటాయింపులు కాని, ఆ అంకెలు కాని

చూసినట్లయితే ఏమాత్రం సంతృప్తికరంగా లేవని చెప్పవచ్చు. దీనిని బట్టి ఈ ప్రభుత్వానికి తెలంగాణా ప్రాంతానికి సాగునీరు అందించే చిత్తశుద్ధి ఏమాత్రం లేదు గాక లేదని నిస్సందేహంగా స్పష్టమవుతున్నదన్న విషయం నిర్వివాదాంశమైన విషయం. ఈ విధంగా ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వాల అడుగుజాడలలో నడుస్తున్నదని చెప్పడంలో ఏ మాత్రం తప్పు లేదు.ఈ ప్రభుత్వం కూడా తెలంగాణా ప్రాంతం పట్ల వివక్షత చూపేవిధంగా వ్యవహరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ముఖ్యమంత్రి గారు కూడా ఇదే సభలో మాట్లాడుతూ తెలంగాణా ప్రాంతానికి లిఫ్టుల ద్వారా తప్ప గ్రావిటీ ద్వారా నీరు అందించే పరిస్థితి లేదని చెప్పడం అనేది కేవలం ఒక తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టమవుతున్నది. ఈ తెలంగాణా ప్రాంతానికి తెలంగాణా ప్రజా ప్రతినిధులను గాని, తెలంగాణా ప్రజలను కాని ఒక వ్యూహాత్మకంగా, స్ట్రాటెజిక్‌గా కన్‌ఫ్యూజన్‌కు గురి చేసేవిధంగా ముఖ్యమంత్రి గారు తెలంగాణా ప్రాంతానికి లిఫ్టుల ద్వారా తప్ప గ్రావిటీ ద్వారా నీరు అందించే పరిస్థితి లేదని వారిని అటువంటి భావనకు, ఆలోచనకు సిద్ధపడేలా చేసేందుకు చెప్పడం ఈ తెలంగాణా ప్రాంతానికి ద్రోహం చెయ్యడం తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి తెలంగాణ పట్ల తెలంగాణా అభివృద్ధి పట్ల ఏమాత్రమైనా చిత్తశుద్ధి అనేది ఉంటే ఈ ప్రాంతం పట్ల ఏమాత్రం వివక్షత అనేది లేదని నిరూపించుకోవాలంటే ఈ ప్రాంతానికి గ్రావిటీ ద్వారా నీటిని అందించే అవకాశం పుష్కలంగా ఉందని నిరూపించేవిధంగాచర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. కాని ఈ ప్రభుత్వానికి అటువంటి సిన్సియారిటీ ఏమాత్రం లేదని చెప్పడానికి ఈ ఉదాహరణ ఒక్కటే నిదర్శనమని చెప్పవచ్చు. శ్రీరాంసాగర్ వరద కాలువ అంటే ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు ఆరు సంవత్సరాల క్రితమే అన్ని రకాలైన అనుమతులు లభించాయి. దానిని చేపట్టడానికి ఎటువంటి అడ్డంకులూ లేవు. కాని ఎక్కడో రైతులు కాస్త అబ్జెక్షన్‌చేశారనేచిన్న కథ చెప్పి ఆ సాకుతో ఆ ప్రాజెక్టును ఈనాటివరకు కూడా టేకప్ చేయలేదు. అటువంటి ప్రాజక్టును ఈ రోజు వరకు కూడా టేకప్ చేయలేదంటే ఈ రోజున ఈ ప్రభుత్వం చెప్పేటటువంటి మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఈ ప్రభుత్వం గుర్తించవలసిన అవసరముంది. 1997లో వరంగల్, కరీంనగర్ జిల్లాలలో జలసాధన సమితి ఉద్యమం జరిగింది. అప్పుడు సోషల్ వెల్ఫేర్ మినిస్టర్‌గా ఉన్న కడియం శ్రీహరి గారు తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన నీటిపారుదల ప్రాజక్టుల గురించి ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓల గురించి మెమోల గురించి ఆ జలసాధన ఉద్యమ కారులకు పుంఖానుపుంఖాలుగా స్టేట్‌మెంట్లు ఇవ్వడంతో ఆ జలసాధన ఉద్యమ కారులు తారెత్తి పోయారు. అప్పుడు ఆ మంత్రి గారుప్రభుత్వం చేస్తున్న కృషిని తెలుపుతూ పేర్కొన్నజీ.ఓల గురించి మెమోల గురించిచెప్పి ఆ ఉద్యమకారుల నోరు మూయించారు. ఇప్పుడు ఈ మంత్రి గారువాటి గురించి ఇరిగేషన్ శాఖ పద్దులలో సిన్సియర్‌గా మెన్షన్ చేశారు. పేజి 36లో ఆ వాస్తవాలు చెప్పారు. " for implementation purpose, the Government during 1997 decided to execute the works in two phases. In Phase-I, the Government accorded administrative approval for Rs.859 crores to execute the following components to provide irrigation in 68000 acres. " 1897లో రు.859 కోట్లకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇస్తే ఈ రోజు వరకు కనీసం రు.85లు కూడా ఖర్చు పెట్టలేదంటే ఈ గవర్న మెంటు తెలంగాణా ప్రజలను ఏవిధంగా వంచిస్తున్నదో, ఏవిధంగా గోల్‌మాల్ చేస్తున్నదో చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం అవసరం లేదని మనవిచేస్తున్నాను. చేయదగిన ఆచరణ యోగ్యమైన ప్రాజక్టులను చేపట్టే అవకాశాలున్నప్పటికీ, తెలంగాణా ప్రాంతంలో కరువును నిర్మూలించడానికి సంపూర్ణమైన అవకాశాలున్నప్పటికీ వాటిని టేకప్ చేయకుండా నాన్చివేసే ధోరణిని అవలంబించడం ఈ ప్రభుత్వయొక్క నైజంగా మారిపోయింది.ఈ ప్రభుత్వం ఈ రోజున మాధవరెడ్డి ప్రాజక్ట్ పేరుతో ప్రారంభించిన ప్రాజక్ట్ ఎస్.ఎల్.బి.సి. లెఫ్ట్ కెనాల్‌పేరుతో ఎప్పుడో ప్రారంభమైనదే తప్ప కొత్తది కాదు. వాస్తవానికి ఆ ప్రాజక్టు నీరు సొరంగం ద్వారా రావాలి. కాని దాని చరిత్ర గతినే మార్చి వేసి పేరు మార్చారు తప్ప అదేమీ కొత్త ప్రాజక్ట్ కాదు. It is a part of Nagarjunasagar Project. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ క్రింద ఆంధ్ర ప్రాంతానికి 132 టి.ఎమ్.సి.లు, లెఫ్ట్ కెనాల్ క్రింద తెలంగాణాకు 132 టి.ఎమ్.సి.లు సాగు నీరు ఇవ్వడానికి ఉద్దేశించబడినప్పటికీ లెఫ్ట్ కెనాల్ ద్వారా తెలంగాణా ప్రాంతానికి సరియైన విధంగా సాగు నీరు అందివ్వలేకపోయామన్న ఉద్దేశాన్ని అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారు ఆ ఫైల్స్ మీద కూడా రాయడం జరిగింది. అయితే ఆ ప్రాజక్టును రకరకాల సాకులతో లిఫ్ట్ ద్వారా చేపట్టాలా, సొరంగ మార్గం ద్వారా చేపట్టాలా అన్న మీమాంసతోనూ, టెక్నికల్‌ప్రాబ్లమ్స్ వచ్చాయన్న సాకుతోనూ బ్రహ్మాండంగా గ్రావిటీ ద్వారా నీరు వచ్చే అవకాశమున్నప్పటికీ పదేళ్లుగా నానబెట్టారు. మళ్లీ లిఫ్టుల భారం ప్రజల నెత్తిన మోపారు. ఈవిధంగా తెలంగాణా లోని అన్ని ప్రాజక్టులు లిఫ్ట్‌ద్వారా చేపట్టే ప్రయత్నం చేస్తున్నారు.కల్వకుర్తి ప్రాజక్ట్ లిఫ్ట్... భీమా ప్రాజక్ట్ లిఫ్ట్....

సెట్టెంపాడు లిఫ్ట్.... ఎల్లంపల్లి బరాజ్ లిఫ్ట్... మళ్లీ ఇప్పుడు కొత్తగా చేపట్టబోతున్నామని చెబుతున్న దేవాదుల కూడా లిఫ్టే.... ఈవిధంగా మొత్తం తెలంగాణా బ్రతుకునే లిఫ్టుల మయం చేశారు.నాగార్జునసాగర్ రైట్ కెనాల్ క్రింద లిఫ్టుల ద్వారా చేపడుతున్నసాగునీటికి సంబంధించిన కరెంటు బిల్లులను మాత్రం గవర్నమెంటు ఇరిగేషన్ శాఖ భరిస్తూండగా అదే లెఫ్ట్ కెనాల్‌కు సంబంధించిన లిఫ్టులను ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ద్వారా కట్టించి కరెంట్ బిల్లుల భారాన్ని మాత్రం రైతుల నెత్తిన మోపుతామంటున్నారు. ఇది ఎంతవరకు న్యాయమో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఈవిధంగా తెలంగాణా ప్రాంతం మొత్తాన్ని లిఫ్టుల మయం చేసి కరెంటు బిల్లుల భారాన్ని మాత్రం రైతుల మీద మోపడం ఎంతవరకు సమంజసం? మధ్యతరహా, చిన్న తరహా ప్రాజక్టులకు తెలంగాణా ప్రాంతంలో అత్యధిక ప్రాధాన్యత నిచ్చి ఈ కరెంటుబిల్లుల భారం నుండి రైతులను కాపాడవలసిందిగా కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన సాగునీటి ప్రాజక్టు ఒకటి 1982 నుండి కర్నాటక గవర్నమెంటు దగ్గర పెండింగ్‌లో ఉంది. దానిని ఉమ్మడి ప్రాజక్ట్‌గా టేకప్ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని కర్నాటక ముఖ్యమంత్రి గారు కూడా తెలియజేశారు. మరి అటువంటి ప్రాజక్టును ఎందుకు టేకప్ చేయడం లేదని నేనుసూటిగా ప్రశ్నిస్తున్నాను.క్రిష్ణా నది నుండి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు నీరు అందించే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఏమాత్రం లేకపోయినా క్రిష్ణా డెల్టా క్రింద పులిచింతల ప్రాజక్టును పూర్తి చేయడానికి మీరు చూపించే ప్రేమను ఏటా పది లక్షల మంది పనుల కొరకు వలసపోతున్న మహబూబ్ నగర్ జిల్లా మీద చూపించండి. కల్వకుర్తి ప్రాజక్టును పూర్తిచేస్తామని రెండేళ్ల నుండి 14, 15 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ఒక్క నయాపైస కూడా ఖర్చు పెట్టకుండా రెండేళ్ల నుండి ప్రజలను ఊరిస్తున్నారు. చివరికి దానిని నబార్డ్ క్రింద పూర్తి చేస్తామని ప్రాజక్ట్ చేస్తే దీనికి ఎలొకేషన్ లేదని వాళ్లు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అటువంటి దీనికి ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు.24 కోట్లు చూపించారు. Today, there is no permission and toay there is no allocation of water for Kalwakurthy. అయినా ఖర్చు చేస్తారన్న నమ్మకం లేదు. మరి ఎవరిని మోసం చేయడానికి ఈ ఎత్తుగడలన్నీ?.... ఇటువంటి పరిస్థితుల్లో కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని ఏవిధంగా పూర్తి చేయబోతున్నారు? ఈ విషయంలో ప్రజలకున్న అనుమానాలను నివృత్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్న విషయాన్ని గుర్తుచేస్తున్నాను. ఎందుకంటే ఈ జిల్లాలో ఈ ప్రాజక్ట్ ఒక్కటే ఎలొకేషన్ ఉన్నటువంటిది. దీని గురించి కూడా రకరకాలుగా చెబుతున్నారు. మధ్యలో సంగంబండ రిజర్వాయర్‌గా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు. ఈ విషయంలో కూడా ప్రజల అనుమానాలను నివృత్తి చేయాలని కోరుతున్నాను. ఈ తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన సాగునీటి ప్రాజక్టుల విషయంలో గత 45 సంవత్సరాల్లో ఎవరూ కూడా ఏ ప్రభుత్వాలు కూడా శ్రద్ధ చూపించలేదు. కనీసం ఈ ప్రభుత్వమయినా శ్రద్ధ తీసుకుంటుందన్న ఆశతో ఉన్న ప్రజల ఆశలు కూడా నెరవేరే పరిస్థితి లేదని తెలంగాణా ప్రాంత అభివృద్ధి మీద ఈ ప్రభుత్వానికి కూడా చిత్తశుద్ధి లేదని నిరూపితమయ్యింది.

మ 1.20

ఈనాడు గ్రావిటీ ద్వారా నీళ్లు వచ్చే అవకాశం లేదా? నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాలును ఖమ్మం జిల్లాలోని గార్ల గ్రామం వరకు పొడిగించే అవకాశం వుంది, అది ఒర్జినల్ ప్లాన్‌లో కూడా వుంది. ఇంకా 1.5 లక్షల ఎకరాలకు ఖమ్మం జిల్లాలో అదనంగా నీరు ఇచ్చే అవకాశం గ్రావిటీ ద్వారా వుంది. ఎందుకు మీరు ఇవ్వలేకపోతున్నారు? ఏ అవరోధాలు వున్నాయి? ఎవరు ఆపుతున్నారు మిమ్ముల్ని? గార్ల వరకు మాకు కాలువ వద్దని ఖమ్మం జిల్లా ప్రజలు అంటున్నారా? ఎందుకు ఇవ్వడం లేదు? మీరు సిన్సియర్‌గా వుంటే గ్రావిటీ ద్వారా నీళ్లు ఇచ్చే అవకాశం వుందని మనవి చేస్తున్నాను. కర్ణాటకలో ఉమ్మడి ప్రాజెక్టు వస్తే, తంగడి గ్రామం వద్ద భీమా ప్రాజక్టును టేకప్ చేస్తే కరువుతో అల్లాడుతున్న మహబూబ్‌నగర్ జిల్లాకు నీళ్లు తెచ్చే అవకాశాం వున్నదా లేదా? అని అడుగుతున్నాను. మీరు ఆవిధంగా ఎక్కడ తెస్తారు? ఉన్న ప్రాజెక్టులను ఊడగొడుతున్నారు. కనీసం వేసుకున్న పంటలను కాపాడే దిక్కే లేదు.

అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలోని రాజోలిబండ డైవర్షన్ స్కీము గురించి మొన్న నేను బడ్జెటుపై జరిగిన చర్చలో కూడా చెప్పాను. మంత్రిగారు మొన్న అక్కడికి వెళ్లి జనాన్ని గోల్‌మాల్ చేసే విధంగా మాట్లాడి, సాగునీరు కావాలా, త్రాగు నీరు కావాలా? తేల్చుకోండన్నారు. ఇంతకంటే దురదృష్టం మరొకటి వుంటుందా? మంత్రిగారు 1200 ఎకరాలని చెబుతున్నారు , అసలు అక్కడ పంటే లేదంటున్నారు. సెకండ్ క్రాప్ అని తప్పుదోవ పట్టిస్తున్నారు. అసలు ఆర్‌డిఎస్ క్రింద సెకండ్ క్రాప్ వుందా? నిజానికి వాళ్లకు ఒకే ఒక క్రాప్ పండుతుంది. ఆ ఒక్క క్రాపుకు కూడా నీళ్లు వచ్చినా రాకున్నా, వాళ్ల ఖర్మకు బిల్లులు, శిస్తులు కడుతున్నారు, ఇది వాస్తవమా? కాదా? సెకండ్ క్రాప్ అని మంత్రిగారు అంటున్నారు, అసలు అది సెకండు క్రాప్ కానేకాదు. వాళ్లకు సంవత్సరంలో ఒకటే క్రాప్ గతి. దానికి మంత్రిగారు 1200 ఎకరాలని చెబుతున్నారు. నేను గ్రామాల పేరుతో సహా చెబుతాను. ఈనాడు అయిదు వేల ఎకరాలలో వరి వుంది, మూడు వేల ఎకరాలలో వేరుశనగ వుంది, రెండు వేల ఎకరాలలో సన్‌ఫ్లవర్ వుంది, పది వేల ఎకరాలలో మిర్చి వుంది. ఇదంతా 25వ డిస్ట్రిబ్యూటర్ నుంచి 32 వ డిస్ట్రిబ్యూటర్‌కు మధ్య వుంది. 12 నుంచి 25వ డిస్ట్రిబ్యూటర్ల మధ్య మేడికొండ, కొత్తపల్లి, బయిన్‌పల్లి, రాజాపురం, తాండ్రపాడు, కిసాన్ నగర్, ఉప్పల్ క్యాంపు, తనగల, నైరోజి క్యాంపు, ఇటిక్యాల గ్రామాలలో ఆర్‌డిఎస్ క్రింద స్టాండింగ్ క్రాప్ ఇప్పుడు అక్కడ వుంది. ఇది సెకండ్ క్రాప్ కాదు. మీరు అడిగితే నీళ్లు ఇవ్వడానికి కర్ణాటక ప్రభుత్వం సిద్ధంగా వుంది. కాని మీరు అడగడానికి సిద్ధంగా లేరు. అడగడానికి మీకు ఇష్టం లేదు. కాని సాగునీరు కావాలా, త్రాగునీరు కావాలా తేల్చుకోండని అంటారు. ఆర్‌డిఎస్ నుంచి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు మంచి నీరు ఇచ్చే అవకాశం వుందా? ఇవిధంగా ఇస్తున్నారా? గత 25 ఏళ్లలో ఎప్పుడైనా అక్కడి నుంచి నీళ్లు తీసుకొచ్చి ఇచ్చారా? దీని ద్వారా కొంత సీపేజీ వచ్చి బోర్లు, బావుల్లో నీళ్లు వస్తాయనే ఉద్దేశ్యం గతంలో వుండేది. ఈనాడు ట్యాంకులు లేవు, వాటిని క్లీన్ చేసే పరిస్థితి లేదు, ఒక సిస్టం లేదు. కాని ఇష్యూను గోల్‌మాల్ చేయడానికి, స్టాండింగ్ క్రాప్‌ను కాపాడే ఇష్టం లేక సాగునీరు కావాలా, త్రాగు నీరు కావాలా అని రకరకాలుగా మాటలు చెబుతున్నారు. తెలంగాణా ప్రజలు కాబట్టి పరిస్థితి అలాగే వుంటుంది. అడిగే వారు లేరు, ఏమి చెప్పినా నడుస్తుంది కాబట్టి ఈనాడు ఈవిధంగా జరుగుతున్నాయి. రోజోలిబండ డైవర్షన్ స్కీము క్రింద 87500 ఎకరాలకు నీళ్లు వచ్చే అవకాశం వుంది. ఉన్న ఆయకట్టును ఊడగొట్టారు. గత ఆరు సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రిగారి దత్తతలో ఆ జిల్లా వుండి 50వేల ఎకరాల ఆయకట్టు తగ్గి అది ఈనాడు 25వేల ఎకరాలకు వచ్చింది. ఉన్న ఆయకట్టు పోయింది. మాకు నీళ్లు ఎలా ఇస్తారని అక్కడి ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆందోళన చేస్తే జూరాలనుంచి లింక్ కెనాల్ ద్వారా ఇస్తామని అంటున్నారు. జూరాల యొక్క ఒర్జినల్ కెపాసిటీ 17 టిఎంసిలు వుంటే దాన్ని 11 టిఎంసిలకు కుదించారు. ఆవిధంగా 11 టిఎంసిలకు కుదించిన తర్వాత ఈరోజు మళ్లీ జూరాల లింక్ కెనాల్ ను ఆర్‌డిఎస్‌కు కలుపుతామంటున్నారు. అధ్యక్షా, నేను గవర్నమెంటును డిమాండు చేస్తున్నాను, గవర్నమెంటు తన సిన్సియారిటీ రుజువు చేసుకోవాలనుకుంటే కరువుతో అల్లాడుతున్న మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆర్‌డిఎస్ క్రింద ఉన్న 87500 ఎకరాల ఆయకట్టును రెస్టోర్ చేసి ఖచ్చితంగా ఆ ఆయకట్టుకు నీరు ఇచ్చి తీరాలి. అదేవిధంగా జూరాల క్రింద ఏ 11 టిఎంసి లతో 1.10 లక్షల ఎకరాలకు నీళ్లు అందిస్తామని చెప్పారో, ఖచ్చితంగా 87500 ఎకరాలకు అదనంగా జూరాల ద్వారా ఆ 1.10 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చి తీరాలి. భౌగోళికంగా మహబూబ్‌నగర్ జిల్లా పైన వుంది, కృష్ణా నది క్రింద వుందని చివరికి ఆ జిల్లా మంత్రిగారు కూడా చెప్పే పరిస్థితి వచ్చింది. నీళ్లు పై నుంచి రావా? ఆ అవకాశం లేదా? కృష్ణానది పైన లేదా? చేసే ఇష్టం లేక, ఒక రకమైన వ్యూహంతో తెలంగాణా ప్రాంత ప్రజలను గోల్‌మాల్ చేసే కార్యక్రమం వున్నదే తప్ప గవర్నమెంటుకు సిన్సియారిటీ లేదు . ఉన్న వాటినంతా లిఫ్ట్‌ల క్రింద మార్చడం, క్రిందికి మీదికి చేసే పరిస్థితి వుంది. ఈనాడు తెలంగాణాకు నీళ్లు సరిగా ఇవ్వాలంటే, ఇప్పుడు అవలంబించబడుతున్న వ్యూహం కాకుండా ప్రత్యేకమైన దృష్టితో కార్యక్రమాలను తీసుకోవలసిన అవసరం వుంది. ఈ ప్రాంతంలో కురిసే వర్షపాతం గురించి మొన్న కూడా చెప్పాను, మళ్లీ కూడా I want to go on record. మూడు వేల టిఎంసిల వర్షపాతం తెలంగాణాలో కురుస్తోంది. దీన్ని ఇక్కడే అరెస్ట్ చేసే అవకాశం వుంది. గోదావరి, కృష్ణా నదుల నుంచి గ్రావిటీ ద్వారా నీళ్లు తీసుకునే అవకాశం వుంది. దాన్ని ప్రక్కన బెట్టి లెవెల్ పేరుతో ఈరోజు తెలంగాణా ప్రాంత ప్రజలను మోసం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. గవర్నమెంటుకు సిన్సియారిటీ లేదు. అందువల్ల ప్రభుత్వం ఈ ప్రాంతానికి నీరు ఇవ్వడానికి సిద్ధంగా లేదని నేను ఆరోపణ చేస్తున్నాను.

అధ్యక్షా, ఇక ప్రాజెక్టుకు కేటాయించిన కేటాయింపులు చూస్తే, మేము ప్రత్యేకమైన శ్రద్ధ పెడుతున్నామని రకరకాలుగా చెబుతున్నారు. గత మూడు, నాలుగు సంవత్సరాలకు సంబంధించి చూస్తే, ఏ ప్రాజెక్టుకు కూడా బడ్జెటులో చూపించబడిన కేటాయింపుల్లో టోటల్‌గా రిలీజ్ కాలేదు. మరి మంత్రిగారేమో ఎస్ఆర్ఎస్‌పి సంబంధించి బ్రహ్మాండంగా చేస్తున్నామని చెబుతున్నారు. As on today, ఎస్ఆర్ఎస్‌పి లో బోలెడన్ని బిల్లులు పెండింగులో వున్నాయి. మాకు డబ్బులు ఇస్తే తప్ప పనులు చేయమని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి నిధులు లభ్యంగా వున్నాయా? రూ. 500 కోట్లు, 600 కోట్లు అని చెబుతున్నారు కాని అసలు నిధుల లభ్యత లేని విషయం వాస్తవమా? కాదా? మంత్రిగారు తన సమాధానంలో చెప్పాలి.

అదే విధంగా మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి ప్రభుత్వం ఈనాడు రకరకాల ప్రచారానికి, ఆర్భాటానికే ఎక్కువ ఆలోచిస్తుందే తప్ప అవసరమైన పనులు టేకప్ చేయడం లేదు. నీరు-మీరు అని, జల యజ్ఞం అని, గజం త్రవ్వితేనే మహబూబ్‌నగర్ జిల్లాలో స్ప్రింగ్స్ వచ్చాయని రకరకాలుగా ఫోటోలు వేసుకుని ప్రచారం చేసుకోవడానికే ప్రయత్నం చేస్తున్నారే తప్ప, నీరు-మీరు వల్లఎవ్వరికీ ఏమీ పెద్దగా ఒరిగిందేమీ లేదు. ఏదో ఊదరగొట్టే విధంగా చేస్తున్నారే తప్ప పర్‌ఫెక్ట్‌గా, సిస్టమేటిక్‌గా, కన్‌స్ట్రక్టివ్‌గా మైనర్ ఇరిగేషన్ రంగంలో చేయడం లేదు. తెలంగాణాలో గాని, రాయలసీమలో గాని ఎంత టిఎంసిల వర్షం కురుస్తోంది, దాన్ని ఏవిధంగా తీసుకరావాలన్న ఆలోచన చేయడం లేదు. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి ఒక వాస్తవాన్ని చెబుతున్నాను, దానికి మంత్రిగారు సమాధానంలో చెప్పాలి. తెలంగాణాలో మైనర్ ఇరిగేషన్ క్రింద ఆయకట్టు తగ్గిందా? పెరిగిందా? సూటిగా నాకు సమాధానం కావాలి. తెలంగాణా ప్రాంతంలో ఆయకట్టు ఎక్కువైందా? తక్కువైందా? నీరు-మీరు అని, ఇంకుడు గుంటలని, ఈస్ట్‌మన్ కలర్ పబ్లిసిటీ తప్ప వాస్తవం కాదని ఇక్కడే దొరికిపోతుంది, ఇక్కడే బయట పడుతుంది. మొన్ననే నేను డిమాండు చేశాను, గవర్నమెంటుకు సిన్సియారిటీ వుంటే , తెలంగాణా ప్రాంతంలో జిల్లాకు రూ. 50, 60కోట్లు ఖర్చు చేసి ఇక్కడ వున్న రివర్స్, రివర్ లెట్స్ మీద ఆనకట్టలు కట్టి చెరువులు నింపే కార్యక్రమాలు చేపడితే బ్రహ్మాండంగా నీళ్లు లభ్యం అయి అభివృద్ధి చోటు చేసుకోవడానికి అవకాశం వుంటుంది. కాని మీకు ఆ సిన్సియారిటీ లేదు. తెలంగాణాకు నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశ్యం మీకు లేదు. గోల్‌మాల్ చేయడమే గాని, ఒక కాంక్రీట్ మెథడ్‌తో తెలంగాణా ప్రాంతంలో గల శాసనసభ్యులను గాని, అధికారులను గాని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని కార్యక్రమాలు చేపట్టే విధానం లేదు. కార్యక్రమాల గురించి పబ్లిసిటీ చేసుకోవడమే గాని అందులో వాస్తవం లేదు. సిన్సియారిటీ లేదు. మైనర్ ఇరిగేషన్ క్రింద ఆయకట్టును పెంచాలనే సిన్సియారిటీ మీకు లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నాకు మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పాలి . జూరాల లింక్ ద్వారా కాకుండా ఆర్‌డిఎస్ క్రింద 87500 ఎకరాల ఆయకట్టును రిస్టోర్ చేస్తారా? లేదా? ఇంతకుముందు ప్రతిపాదించబడినట్లుగా జూరాల కాల్వ క్రింద 1.10 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చి, రెండింటినీ వేరు వేరు ప్రాజెక్టులుగా వుంచుతారా? లేదా? జూరాల లింక్ కెనాల్ పేరు మీద తెలంగాణా ప్రజల చేతులు తెలంగాణా ప్రజల మీదే పెట్టి ఇక అయిపోయింది, సరిపోయిందని చెబుతారా? దీనికి సంబంధించి ప్రభుత్వ వ్యూహం ఏమిటి? ఇరిగేషన్ మినిస్టర్‌గారు సభలో లేనపుడు మొన్న మండవ వెంకటేశ్వరరావుగారు చెప్పారు. తెలంగాణాలో వున్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు సంబంధించి, ఆంధ్రలో వున్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల మాదిరిగానే పవర్ బిల్స్‌ను గవర్నమెంటే భరిస్తుందా? లేదా? నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌ను గార్ల వరకు పొడిగించడానికి ప్రయత్నం చేస్తారా? బడ్జెట్‌లో ఎక్కడా చెప్పలేదు. గార్ల వరకు దాన్ని పొడిగిస్తారా? లేదా? కారణాలేమిటి? దాన్ని గురించి చెప్పవలసిన అవసరం వుంది.
మ. 1.30

అదే విధంగా మహబూబ్ నగర్‌కి గ్రావిటీ ద్వారా నీరు తేవడానికి కర్నాటకతో ఉమ్మడి ప్రాజెక్టుల కోసం ప్రయత్నం చేస్తారా, లేదా? ఆ ఫైల్ కర్నాటక గవర్నమెంట్ వద్ద పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవం కాదా? అయితే ఏ కారణాలతో పెండింగ్ ఉంది? ఎందుకు టేకప్

చెయ్యరు? ఎస్.ఎల్.బి.సికి లిఫ్ట్ పెట్టారు. దాని ద్వారా కాకుండా సొరంగం ద్వారా ఇవ్వాలి. సొరంగం ద్వారా ఇస్తేనే పర్మనెన్సీ ఉంటుంది. గ్రావిటీ ద్వారా నీరు వస్తుంది. కరెంటు మీద ఆధారపడే దుస్థితి ఉండదు. ప్రపంచంలో చాలా దేశాలలో ఈ విధానం ఉంది. ఎస్.ఆర్.బి.సి సొరంగం ద్వారానే ఉంది. ఎస్.ఎల్.బి.సికి కూడా చిన్నదో, పెద్దదో సొరంగం ద్వారా ఇవ్వండి. నేను డిమాండ్ చేస్తున్నాను. ఆ కార్యక్రమం ఆలోచిస్తారా, లేదా? ముఖ్యమంత్రిగారిని అడిగితే దాట వేస్తూ, బచావత్‌ని అడుక్కోండి అంటారు. బచావత్ రాష్ట్రాలకూ, రాష్ట్రాలకూ మధ్యన చూస్తుంది. రాష్ట్రంలోని ప్రాంతాల మధ్య కాదు. తెలంగాణా అభివృద్ధి కావాలంటే మేజర్ ఇర్రిగేషన్‌లో వాటా రావాలి. కృష్ణా, గోదావరి నదుల నుండి వాటా రావాలి. తెలంగాణా ప్రాంత ప్రజలకు ఆ నదుల ద్వారా వచ్చే వాటా ఎంత? వాటా ఇస్తే, ఎంత ఇస్తారు? దీని గురించి చెబితేనే ప్రభుత్వం యొక్క సిన్సియారిటీ ఏమిటో తెలుస్తుంది. అసలు ఇచ్చే ఉద్దేశం ఉందా, లేదా? ఎంత వాటా ఇస్తారు?

పవర్ గురించి చెప్పాలి. ఇంతకుముందు మిత్రులు నర్సింహయ్యగారు చెప్పారు. చర్వితచరణం చెయ్యను. కరెంటు విషయంలో అవలంభిస్తున్న రిఫార్మ్స్, రాష్ట్ర ప్రజల పాలిట శాపం అవుతుంది. ఈ రోజున ఈ ప్రభుత్వం చేస్తున్న పాపాలు రాష్ట్ర ప్రజలకు పెను భారంగా దాపరిస్తుంది. ప్రక్క రాష్ట్రాలలో, ఇతర దేశాలలో ఫెయిల్యూర్స్ వచ్చిన తరువాత కూడా ప్రభుత్వం మొండి వైఖరితో వ్యవహరిస్తోంది. ప్రతిపక్షాలు చెపినా, ఆర్థిక శాస్త్రవేత్తలు చెప్పినా, నిపుణులు చెప్పినా, విద్యుత్ రంగంలో వారు చెప్పినా వినడం లేదు. దున్నపోతు మీద వాన పడినట్లే ఉంది. చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లే ఉంది. ఆ పాపం అంటుకోక తప్పదు. మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎలక్ట్రిసిటీ విషయంలో 9 గంటల పాటు నిరంతరాయంగా కరెంటు ఇస్తామన్నారు. నేను ఈ మధ్యనే నాలుగైదు జిల్లాలలో పర్యటించాను. స్పెసిఫిక్‌గా చెబుతాను. అదిలాబాదులో నార్నూర్‌లో 5 గంటల కంటే ఎక్కువ కరెంటు రాదు. మహబూబ్‌నగర్ జిల్లాలో నిన్న సాయంత్రం వెళ్లాను. తిమ్మాజీపేటలో 5, 6 గంటల కంటే రాదు. వరంగల్ జిల్లాలోఅదే పరిస్థితి. మెదక్, నల్గొండ జిల్లాలలో కూడా అంతే. చాలా చోట్ల ఈ రకంగానే ఉంది. రైతుల ఆవేశం కట్టలు తెగుతోంది. 9 గంటలే చాలదు. అదయినా సరిగ్గా ఇవ్వాలి. అది కూడా సక్రమంగా రిలీజ్ చెయ్యడం లేదు. అన్ని జిల్లాలలో, ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతాలలో కరెంటు తప్ప మరొక గతి లేదు. కనుక 9 గంటల పాటు కరెంటు సప్లయ్‌ను ఎన్‌స్యూర్ చెయ్యాలి. ముఖ్యమంత్రిగారు ఇదే సభలో మొన్న చెప్పారు. కరెంటు కోసం అప్లయ్ చేసుకున్న రైతుల నుండి లైన్ ఛార్జెస్ వసూలు చెయ్యము అని అన్నారు. తెలంగాణాలోరైతులు వెనుకబడి ఉన్నారు. లైన్ ఛార్జిలను భరించలేరు అంటే లేదు, లేదు వసూలు చెయ్యము అని చెప్పారు. కానీ ఈ రోజు ఉదయం కూడా అధికారుల నుండి తెలుసుకున్నాను. గ్రౌండ్ రియాలిటీస్ వేరేగా ఉన్నాయి. రైతులకు నోటీసులు ఇస్తున్నారు. బలవంతంగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ అధినేతే స్వయంగా నిండు సభలో చెప్పిన తరువాత కూడా అధికారులు ఈ రకంగా చెయ్యడం ఏమిటి? లైన్ ఛార్జిలను వసూలు చేస్తారా, చెయ్యరా అనేది ఈ రోజే సభలో తేలాలి.

సింగరేణి భూములను లీజుకు తీసుకున్నారు. 99 సంవత్సరాల లీజు. కంపెనీ యాక్ట్ ప్రకారం లీజుకు తీసుకున్న వారు సబ్ లీజ్ ఇవ్వరాదు. ఆ రకమైన అధికారం లేదు. కానీ పత్రికలో చూశాను. ఆశ్చర్యపోయాను. వేలాది మంది నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ ప్రైవేట్ పాఠశాలలు పెట్టుకుని 80 వేల మందికి చదువు చెబుతున్నారు. తెలంగాణా ప్రాంతం. స్క్వేర్ ఫీటుకు రు. 2 చొప్పున వసూలు చేస్తారు. ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చే వారికి – కృష్ణా జిల్లా నుంచి వచ్చిన అవుకుల పల్లి సొసైటీకి 10 ఎకరాలను రు. 1 చొప్పున లీజుకు ఇచ్చారు. ఇది వివక్షత కాదా? ప్రాంతీయ అసమానతను రెచ్చగొడుతున్నారని అంటారు. ఇది ప్రాంతీయ అసమానత కాదా? సమాధానం చెప్పాలి. ఈ రోజున మళ్లీ చూశాను. సింగరేణి ఎం.డిగారు అంటారు రు. 2 కాదు, 0.50 పైసలేనని. వారిని సస్పెండ్ చెయ్యాలి. ఆయనకు ఏం అధికారం ఉంది సబ్ లీజుకు ఇవ్వడానికి? ఆయన కంపెనీనే లీజులో ఉంది. ఈ తెలంగాణాలోని నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ నడుపుకునే పాఠశాలలకు వివక్షత లేకుండా నామమాత్ర రేటుతో కరెంటు ఇవ్వండి. దానిని కట్టడానికి వారు సిద్ధంగా ఉన్నారు. వారు ఒక సామాజిక బాధ్యతను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఎన్నో చెబుతుండే. అక్షర సంక్రాంతి అనీ డి.పి.ఇ.పి అనీ అంటుండే. ప్రభుత్వం నిర్వహించవలసిన బాధ్యతను వారు తీసుకున్నారు. సామజిక బాధ్యత నిర్వహిస్తున్నారు. వారిని వివక్షతకు గురి చెయ్యడం కరెక్ట్ కాదు. ఫ్రీగా ఇవ్వండి. నామమాత్రంగా పెట్టండి.

కొనుక్కోడానికి వారు సిద్ధంగా ఉన్నారు. ఈ వివక్షతను ఇదే విధంగా కొనసాగిస్తారా? ప్రభుత్వ పాలసీ ఏమిటో స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది. విద్యుత్ శాఖ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

ఛైర్మన్ః సభను రేపటి ఉదయం గం. 8.30 లకు వాయిదా వేస్తున్నాను.

( సభ తిరిగి మరునాడు అనగా 14.3.2002 ఉదయం గం.8.30లకు సమావేశమగుటకు గాను మధ్యాహ్నం గం. 1.35 నిమిషములకు వాయిదా పడినది.)